

epaper.prajakalam.in
www.prajakalam.in

ప్రజా కలం

PRGI No: APTEL/26/A6182

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
5 Lines Rs.250 only
&
Public Notice Advertising
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శుక్రవారం | 31-07- 2026 | సంపుటి: 01, సంచిక: 06, గుంటూరు. | పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

పరీక్షల బిల్లుకు రాజ్యసభ

ఆమోదం

మూజువాణి ఓటింగ్ ద్వారా క్లియర్

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదమే తరువాయి

తర్వాత చట్టంగా పబ్లిక్ పరీక్షల సవరణ బిల్లు 2026

న్యూఢిల్లీ, జూలై 30: ప్రశ్నపత్రాల లీకేజీని నిరోధిం చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'పబ్లిక్ పరీక్షల సవరణ బిల్లు 2026'ను గురువారం రాజ్యసభ ఆమోదించింది. సభ ప్రారంభం కాగానే కేంద్ర శాస్త్ర, సాంకేతికత శాఖ మంత్రి జితేంద్రసింగ్ బిల్లును పెద్దల సభలో ప్రవేశపెట్టారు. సభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ బిల్లుపై మూడు గంటల పాటు చర్చించేందుకు అవకాశమిచ్చారు. అనంతరం కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ప్రసంగిస్తూ.. ప్రశ్నాపత్రాల లీకులను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తున్నదని, లీకేజీకి పాల్పడేవారిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించమని హెచ్చరించారు. కేసుల తక్షణ పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తామని తెలిపా రు. పిల్లల భవిష్యత్తును కాలరాయాలని చూసే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని ఉద్ఘాటించారు. అనంతరం చైర్మన్ బిల్లుపై మూజువాణి (వాయిస్) ఓటింగ్ నిర్వహించగా, బిల్లు నెగ్గింది. ఈ బిల్లు బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందిన విషయం తెలిసిందే. తాజాగా రాజ్యసభ కూడా బిల్లుకు ఆమోదం తెలపడంతో ఇక రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేయడమే తరువాయి. బిల్లుకు ఆమోదం లభించిన వెంటనే ఇక అధికారిక చట్టంగా అమలులోకి రానుంది.

మోదీ కుర్చీని కాపాడారు: ఖర్గే

రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున ఖర్గే పేపర్ లీక్ అంశంపై సభలో అనేక ప్రశ్నలు లేవనెత్తారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయడం, పేపర్ లీక్ చేసిన దోషులకు

తరువాయి 2వ పేజీలో...

క్లీన్ ఎనర్జీ.. కేరాఫ్ ఏపీ..!

- అనంతపురం జిల్లా కనేకల్లు వద్ద 400 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టులు

- టాటా పవర్ రెన్యువబుల్ ఎనర్జీ లిమిటెడ్, సుజ్లాన్ గ్రూప్ ఏర్పాటు

కర్నూలు, జూలై 30 (ప్రజా కలం ప్రతినిధి)

స్వచ్ఛ ఇంధన రంగంలో ఆంధ్ర ప్రదేశ్‌ను మరో సౌదీ అరేబియాగా మార్చాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి లోకేశ్ అన్నారు. టాటా పవర్ రెన్యువబుల్ ఎనర్జీ లిమిటెడ్ (టీపీఆర్ఈఎల్) సుజ్లాన్ గ్రూప్‌తో కలిసి సుమారు రూ.5,750 కోట్ల వ్యయంతో కర్నూలు, అనంతపురం జిల్లాల్లో ఏర్పాటు చేయనున్న 800 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు పరిశ్రమల మంత్రి టీజీ భరత్‌తో కలసి ఆయన గురువారం కర్నూలు జిల్లా పత్తికొండ మండలం హోసూరులో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు బహిరంగ సభలో మంత్రి లోకేశ్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బ్రూక్‌ఫీల్డ్, బ్లాక్‌స్టోన్, బ్లాక్‌రాక్, ఈక్యూటీ, టీపీజీ.. వంటి అంతర్జాతీయ సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. టాటా పవర్, సుజ్లాన్, రెన్యూ, ప్రీమియర్ ఎనర్జీస్, ఏసీఎంఈ.. వంటి భారతీయ దిగ్గజ కంపెనీలు కూడా రాష్ట్రంలో విస్తరిస్తున్నాయని వివరించారు.

గతేడాదితో పోలిస్తే ఈ ఒక్క సంవత్సరంలోనే ఏపీలో పునరుత్పాదక ఇంధన సామర్థ్యం 400 శాతం పెరిగిందన్నారు. పారిశ్రామిక వర్గాల్లో విశ్వసనీయతను పునరుద్ధరించడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పునరుత్పాదక ఇంధన రంగం అస్తవ్యస్థంగా ఉండేదన్నారు. ఒకసారి దెబ్బతిన్న విశ్వాసాన్ని పునరుద్ధరించడం రాత్రికి రాత్రే సాధ్యం కాదన్నారు. పెట్టుబడిదారుల్లో మళ్లీ నమ్మకాన్ని పెంపొందిన్తూ రావడంతో రాష్ట్రానికి పరిశ్రమలు వరున కడుతున్నాయని పేర్కొన్నారు. అందుకు కరువు సీమలో టాటా సంస్థ స్థాపించే భారీ పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టే నిదర్శనమన్నారు.

4వేల మందికి ఉపాధి..

సీఎం చంద్రబాబు విజన్‌కు అనుగుణంగా 160 గిగావాట్ల (జీడబ్ల్యూ) క్లీన్ ఎనర్జీ సామర్థ్యాన్ని సాధించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని లోకేశ్ వివరించారు. క్లీన్ ఎనర్జీ టెక్నాలజీలకు రాష్ట్రాన్ని గ్లోబల్ ప్రొడ్యూసర్‌గా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. టాటా రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టు రూ.5,750 కోట్ల పెట్టుబడితో పత్తికొండ నియోజకవర్గం హోసూరు వద్ద 400 మెగావాట్ల సోలార్ పవర్, అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం కనేకల్లు వద్ద 400 మెగావాట్ల విండ్ పవర్ కలిపి మొత్తం 800 మెగావాట్ల హైబ్రిడ్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టుగా రూపుదిద్దుకుంటుందని లోకేశ్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల 4 వేల మంది యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. 1,100 మంది రైతు కుటుంబాలకు మూడు దశాబ్దాల పాటు కౌలు ఆదాయం వస్తుందన్నారు.

క్లీన్ ఎనర్జీని ఎగుమతి చేస్తాం

ప్రపంచ స్థాయి ఓడరేవులు కలిగిన ఏపీ... గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ఎగుమతుల్లో భారత్‌కు ముఖద్వారంగా మారే అవకాశాలున్నాయని లోకేశ్ వివరించారు. అతి త్వరలోనే రాష్ట్రంలో ఉత్పత్తయ్యే స్వచ్ఛ ఇంధనాన్ని తీసుకెళ్లే ఓడలు... యూరప్, జపాన్, కొరియా సహా ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకూ ప్రయాణిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీ ప్రభుత్వం.. ఐఐటీ తిరుపతి, న్యూసౌత్‌వేల్స్ యూనివర్సిటీ (ఆస్ట్రేలియా) సహకారంతో సోలార్ మాన్యుఫ్యాక్చరింగ్, రెన్యువబుల్ ఎనర్జీ టెక్నాలజీ కోసం ఏర్పాటుచేస్తున్న సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌తో కలసి పనిచేయాలని టాటా పవర్‌ను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. పవన విద్యుత్ రంగంలో సుజ్లాన్ దేశంలోనే అగ్రగామిగా నిలుస్తోందని కొనియాడారు.

తరువాయి 2వ పేజీలో...

దేశంలో విమాన ఛార్జీలపై

నియంత్రణేది?

ధరలు విపరీతంగా పెరగడానికి గల కారణాలేంటి..?

- జలజీవన్ మిషన్‌లో తెలంగాణలోని గ్రామీణ గృహాలకు నల్లా కనెక్షన్ల పరిస్థితి ఎలా ఉంది?

- లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ప్రశ్నలు

- సమాధానాలిచ్చిన కేంద్ర మంత్రులు మోహోల్, వి. సోమన్న

ఖమ్మం జులై 30(ప్రజా కలం న్యూస్)

దేశంలో విమాన సర్వీసుల ధరల పెరుగుదల, ప్రయాణికుల నుంచి వస్తున్న ఫిర్యాదులు అలాగే గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా తీరుతెన్నులపై... పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి గురువారం ప్రశ్నించారు. విమాన ఛార్జీలు విపరీతంగా పెరగడానికి గల కారణాలేంటి? అని ఆరా తీశారు. దీనికి కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా.. మార్కెట్ డిమాండ్, సీజనాలిటీ మరియు అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా ఎయిర్‌లైన్స్ స్వయంగా ఈ డైనమిక్ ధరలను నిర్ణయిస్తాయని మంత్రి స్పష్టం చేశారు. తక్కువ ఛార్జీల టికెట్లు అమ్ముడైపోయిన కొద్ది ధరలు పెరుగుతాయని,ప్రయాణికులకు

తరువాయి 2వ పేజీలో...

కలం కౌంటర్

ధరణి అక్రమాలపై

ఉక్కుపాదం

బాధ్యులపై కఠిన చర్యలు!

ధరణి మోసాల వెనుక ఉన్న నిజాలు త్వరలోనే బయటపెడతాం : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

పేదల భూములు కాజేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు అని ప్రకటన.

ఖమ్మం జులై 30(ప్రజా కలం న్యూస్)

కల్లూరు ధరణి పోర్టల్ ద్వారా జరిగిన భూ అక్రమాలను సమూలంగా వెలికితీసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. గురువారం కల్లూరులోని డీఎన్‌పీ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన సత్తుపల్లి క్లస్టర్ ప్రజాదర్బార్‌లో ఆయన పాల్గొని, ప్రజల నుంచి స్వయంగా అర్జీలు స్వీకరించారు.

తరువాయి 2వ పేజీలో...

భారీ వర్షాల పట్ల

అప్రమత్తంగా ఉండండి

జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులకు సి.ఎస్. ఆదేశం

హైదరాబాద్, జూలై 30 (ప్రజాకలం) :

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏవిధమైన ప్రాణ, ఆస్తినష్టం వాటిల్లకుండా తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. రాష్ట్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు, మరో రెండు రోజుల పాటు కురిసే అవకాశం ఉన్నందున చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, ఎస్. పి లతో సి.ఎస్ సంజయ్ జాజు గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీజీపీ సి.వీ ఆనంద్, అడిషనల్ డీజీ భగవత్, డిజాస్టర్ మేనేజ్ మెంట్ కార్యదర్శి హరిచందన, నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీధర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, గురువారం రాత్రి కూడా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలుపుతున్నందున జిల్లాల్లో పోలీసు వివిధ శాఖలతో సమన్వయంతో తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతి జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. ప్రధానంగా, ఆయా జిల్లాలో వాటర్ ఫాల్స్, ప్రమాదకర ప్రదేశాలు ఉన్న పర్యాటక ప్రాంతాలకు పర్యాటకులు

తరువాయి 2వ పేజీలో...

నీట మునిగిన బడి.. !!

వర్షం కురిసిందంటే చాలు... విద్యార్థుల అవస్థలు..

వానొస్తే.. సెలవే..!

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 30 (ప్రజా కలం) పాఠశాల ప్రాంగణం మొత్తం నీటితో నిండిపోతూ చెరువును తలపిస్తోంది. దీంతో విద్యార్థులు తరగతి గదులకు చేరుకోవడమే కష్టసాధ్యంగా మారుతోంది. ఎక్కడో మారుమూల గ్రామంలో అనుకుంటే పొరపాటు.. మెట్ పల్లి పట్టణంలోని 11వ వార్డులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దుస్థితి ఇది.. ఏదో పొరపాటు వల్ల పరిసర ప్రాంతాల వర్షపు నీరంతా పాఠశాల ఆవరణలోకి చేరుతుండటంతో బడి మొత్తం జలమయమవుతోంది. పాఠశాల ఆవరణలో నీరు నిల్వ ఉండటంతో విద్యార్థులు బురద, మురుగు నీటిలో నడుచుకుంటూ తరగతి గదులకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దోమల బెడద, దుర్వాసనతో పాటు అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పలుమార్లు పరిశీలించినప్పటికీ శాశ్వత పరిష్కారం మాత్రం కనిపించలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి పునరావృతం కావడంతో విద్యార్థుల చదువుపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోందని వారు పేర్కొంటున్నారు. తాత్కాలిక చర్యలతో సరిపెట్టకుండా, పాఠశాల ఆవరణలోకి వర్షపు నీరు చేరకుండా సరైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని తల్లిదండ్రులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యకు ప్రాధాన్యత ఇస్తూ సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

నీట మునిగిన మెట్‌పల్లి డిగ్రీ కళాశాల

భారీ వర్షాలతో కళాశాల ప్రాంగణంలోకి చేరిన వరద నీరు

3

సూపర్ ఎల్‌నినోపై అప్రమత్తం చేయాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

సిరిసిల్ల, జూలై 30 (ప్రజా కలం న్యూస్)

సూపర్ ఎల్‌నినో ప్రభావంపై రైతులు, ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, మార్కెటింగ్, వ్యవసాయ, చేనేత జౌళి, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం సూపర్ ఎల్‌నినోపై రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించగా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, ఎన్పీ మహేష్ బి గితేతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో రూపొందించిన పీపీటిని ప్రదర్శించారు.

తరువాయి 2వ పేజీలో...

క్లీన్ ఎనర్జీ.. కేరాఫ్ ఏపీ..!

మొదటి పేజీ తరువాయి...

టాటా సంస్థతో ఏపీ అనుబంధం బలంగా ఉందన్నారు. టాటా పవర్ సీఈవో, ఎండీ ప్రవీర్ సిన్హా మాట్లాడుతూ... దేశంలో క్లీన్ ఎనర్జీని వేగంగా పెంచాలనేది టాటా సంస్థ లక్ష్యమని చెప్పారు. సుజ్లాన్ గ్రూప్ వైస్ చైర్మన్ గిరీశ్ తాంతి మాట్లాడుతూ... 2030 నాటికి 72 గిగావాట్లకుపైగా పునరుత్పాదక ఇంధనం ఉత్పత్తి చేయడం తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో టాటా పవర్ రెన్యువబుల్ ఎనర్జీ సీఈవో, ఎండీ సంజయ్ బంగా, సుజ్లాన్ వైస్ చైర్మన్ గిరీశ్ తాంతి, మంత్రి టీజీ భరత్, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ లైన్ దాటితే వేటు తప్పదు: లోకేశ్

"కార్యకర్తలకు టీడీపీ ఎనలేని ప్రాధాన్యం ఇస్తుంది. పార్టీకి వారే అధినేతలు. బాధ్యతగా పనిచేసే వాళ్లను గౌరవిస్తాం.. పదవులు ఇస్తాం. పార్టీ లైన్ దాటితే ఎంతటివారినైనా సరే ఉపేక్షించేది లేదు.. వేటు తప్పదు" అని టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ హెచ్చరించారు. గురువారం ఉదయం ఆయన ఆదోని నియోజకవర్గం క్లస్టర్ ఇన్‌చార్జిలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, జోనల్ ఇన్‌చార్జి శ్రీనివాసరెడ్డి, నియోజవకవర్గం ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడుతో కలసి ఈ సమావేశంలో లోకేశ్ మాట్లాడుతూ... రాష్ట్ర నాయకత్వం కూటమి ధర్మాన్ని విధిగా పాటిస్తుందని, బూత్ స్థాయి నుంచి నియోజకవర్గం స్థాయి నాయకుల వరకు దాన్ని పాటించాల్సిందేనని అన్నారు.

థ్యాంక్యూ లోకేశ్ సార్!

మంత్రిని కలసిన పునర్విక తల్లిదండ్రులు

"లోకేశ్ సార్.. థ్యాంక్యూ..! మాకు అండగా నిలబడి మా పాపకు పునర్జన్మను ప్రసాదించారు. మీ రుణం తీర్చుకోలేనిది" అంటూ మంత్రి లోకేశ్‌కు చిన్నారి పునర్విక‌శ్రీ తల్లిదండ్రులు జంపాల సురేశ్, పుష్పావతి ధన్యవాదాలు తెలిపారు. పత్తికొండ మండలం హోసూరు గ్రామానికి వచ్చిన లోకేశ్‌ను వారు కలిశారు. పునర్విక‌శ్రీకి రూ.16 కోట్లు ఖరీదైన ఇంజెక్షన్ వేసిన తరువాత ఆరోగ్యం మెరుగుపడిందని, పాప శరీరంలో కదలికలు వచ్చాయని వివరించారు. చిన్నారి ఆరోగ్యం, యోగక్షేమాలను లోకేశ్ అడిగి తెలుసుకున్నారు.

చంద్రబాబు దార్శనికత వల్లే ఏలేరు ఆయకట్టుకు సాగునీరు

: మంత్రి నిమ్మల రామానాయుడు

కాకినాడ, జులై 31 (ప్రజా కలం ప్రతినిధి)

ఏలేరు ఆయకట్టుకు పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకమే వరమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. (శుక్రవారం) పెద్దాపురం, జగ్గంపేట నియోజకవర్గాల్లోని ఏలేరు పరివాహక ప్రాంతాల్లో మంత్రి పర్యటించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గోదావరి వరద జులైలోనే 6 వేల క్యూసెక్కులకు పడిపోయిందని.. ప్రతి నీటి బొట్టునూ పొదుపుగా వాడుకోవాలని సూచించారు. అనిశ్చిత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులంతా విధిగా పంటల బీమా చేయించుకోవాలని తెలిపారు. అనుమతుల కోసం వేచి చూడకుండా ఏలేరు, పిఠాపురం కాలువల్లో తక్షణమే పూడికతీత పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

కాలువల ప్రక్షాళనకు నిధుల కొరత లేదని.. అవసరమైతే కేబినెట్‌లో ర్యాటిఫికేషన్ చేస్తామని మంత్రి వివరించారు. ఏలేరు రిజర్వాయర్‌లో ఉన్నది 8 టీఎంసీలే అని.. అందులో 6 టీఎంసీలు డెడ్ స్టోరేజ్‌లో ఉందన్నారు. పోలవరం ఎడమ కాలువ ఆఫ్-టేక్ ద్వారా ఏలేరుకు ప్రత్యామ్నాయంగా నీటిని తరలిస్తున్నట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు దార్శనికత వల్లే ఎల్‌నినో పరిస్థితుల్లోనూ ఏలేరు ఆయకట్టుకు సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. గొడ్డలి పార్టీ నాయకుడికి, విజనరీ నేతకు తేడా గమనించాలని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

సూపర్ ఎల్‌నినోపై అప్రమత్తం చేయాలి

మొదటి పేజీ తరువాయి...

జిల్లా ఎల్‌నినో ప్రణాళిక, తెలంగాణ జలసిరి పేరిట రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు.జిల్లా పరిధిలోని ఎన్ని రిజర్వాయర్లు ఉన్నాయి, వాటిలో నీటిమట్టం, జిల్లాలో ఎన్ని ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు, మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై మంత్రి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సూపర్ ఎల్‌నినో ప్రభావం దక్షిణ భారత దేశంపై ఎక్కువగా ఉంటుందని తెలిపారు. వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని వివరించారు. ఇప్పుడు రిజర్వాయర్లలో ఉన్న నీరు తాగునీటికి మాత్రమే వచ్చే ఏడాది జూలై వరకు వినియోగించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.రెండు రోజుల్లో కురిసిన వర్షం పంటలకు కొంత మేలు చేస్తుందని, కానీ పంట పూర్తిగా చేతికి వచ్చే వరకు ఉపయోగపడదని తెలిపారు.గత రెండు నెలలు సరిగా వర్షాలు సరిగా కురవక పంటల సాగు గణనీయంగా తగ్గిందని, వచ్చే నెలలో ఏ పంటలు సాగు చేస్తే మేలో రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆరుతడి, స్వల్పకాలిక పంటలు, పప్పు ధాన్యాలు, ఆయిల్ పామ్ సాగు చేసేలా వివరించాలని పేర్కొన్నారు. వాటికి కావలసిన అన్ని విత్తనాలు అందుబాటులో పెట్టాలని సూచించారు. మంచి ప్రణాళిక ప్రకారం వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు ముందుకు వెళ్లాలని ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి రైతులకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.

ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా చూడాలి

గత ఏడాదితో పోలిస్తే భూగర్భ జలాలు రెండు మీటర్లకుపైగా లోతులోకి వెళ్ళాయని మంత్రి వెల్లడించారు. జిల్లాలోని అన్ని రిజర్వాయర్లలోని నీరు పంటలకు విడుదల చేసే అవకాశం లేదని, భూగర్భ జలాల సమాచారం అధికారులు ప్రజలు, రైతులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు. జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా చూడాలని ఆదేశించారు. తెలంగాణ జలసిరి కింద బోర్ వెల్స్ రీచార్జ్ పనులు, పామ్ పాండ్స్ నిర్మాణ పనులు ముమ్మరంగా చేయించాలని స్పష్టం చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం, పాఠశాలల ఆవరణలో ఇంకుడు గుంతలు నిర్మించాలని సూచించారు. జిల్లాలోని మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం పక్కా ప్రణాళిక సిద్ధం చేయాలని, రిజర్వాయర్ల నీటిని పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. పంపింగ్ కోసం కావాల్సిన మోటర్లు అదనంగా సిద్ధంగా ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు.నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైతులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎరువుల కొరత, ఇతర ఇబ్బందులపై వచ్చే అసత్య ప్రచారాలు చేయకుండా చూడాలని సూచించారు. పోలీస్ అధికారులు శాంతి భద్రతల పరిరక్షిస్తూనే ప్రతీ అంశంపై దృష్టి సారించాలని ఆదేశించారు. సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమించేందుకు జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ఆయా శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు.

రైతులకు అవగాహన కార్యక్రమాలు

ఎల్‌నినో, పంటల మార్పిడిపై జిల్లాలో రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, ఇంచార్జి మంత్రి సూచనలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. జిల్లాలో తాగునీటి సరఫరా కోసం శ్రీ రాజరాజేశ్వర మిడ్ మానేరు జలాశయం కీలకమని తెలిపారు. గత ఏడాది జిల్లాలో లక్ష 85 వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారని, ఈ ఏడాది ఇప్పటి వరకు 78 వేలు సాగు అయిందని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని రైతు భరోసా అందుతున్న రైతులందరికీ ఈ విషయమై ఫోన్లకు సమాచారం పంపుతున్నామని వెల్లడించారు. ఆగస్టులో సాగు చేసే పంటలపై ఇప్పటికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, రైతులకు మరిన్ని సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. జిల్లాకు ఆయిల్‌పామ్ 1500 ఎకరాలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు 400 ఎకరాలు పూర్తి చేయించామని, మిగతా పురోగతిలో ఉందని వెల్లడించారు. తెలంగాణ జలసిరి కింద జిల్లాలో నీటి సంరక్షణ పనులు పకడ్బందీగా చేస్తున్నామని తెలిపారు.సమావేశంలో అదనపు కలెక్టర్ గద్దం నగేష్, డీఆర్ఓ జయశ్రీ, వేములవాడ ఆర్డీఓ కేఎస్ బీ కుమారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

మొదటి పేజీ తరువాయి...

వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గోదావరి నదీ పరీవాహక ప్రాంతాల కలెక్టర్లు పరిస్థితులను ఎప్పటి కప్పుడు సమీక్షిస్తుండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. ఇప్పటికే, ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచామని, అవసరమైనప్పుడు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.

కాగా, ఎల్.నినో ప్రభావం వల్ల సెప్టెంబర్ లోనూ వర్షపాతం తక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ పేర్కొన్నందున వరి కాకుండా ప్రత్యామ్నాయ పంటలను వేసేలా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రధానంగా, కూరగాయలు పండిస్తే మార్కెట్ లో మంచి ధర ఉండడమే కాకుండా హరే కృష్ణ ఫౌండేషన్ ద్వారా కూడా కొనుగోలు చేయించడం జరుగుతుందని సి.ఎస్ అన్నారు. వచ్చే రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే జిల్లాలపై ప్రధానంగా దృష్టి సారించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తుగానే చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. రాష్ట్రంలోని పలు జిల్లాలో249 ప్రమాదకర జలాశయాలున్న పిక్-నిక్ స్పాట్స్ లను గుర్తించామని, మరో 167 పర్యాటక ప్రాంతాలను గుర్తించి భారీ వర్షాలు, వరదలున్న సమయంలో ఈ పర్యాటక ప్రాంతాలకు వెళ్లకుండా పోలీస్ శాఖ తగు చర్యలను చేపట్టిందని డీజీపీ సి.వీ ఆనంద్ వెల్లడించారు. 12 కంపెనీల SDRF బృందాలు కూడా సిద్ధంగా ఉన్నాయన్నారు.

ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

మొదటి పేజీ తరువాయి...

ధరణి అక్రమాలు బాహ్య ప్రపంచానికి వెల్లడిస్తాం

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ధరణి వ్యవస్థను ఆసరాగా చేసుకుని అనేక అక్రమాలు, భూముల మళ్లింపులు, ప్రభుత్వ భూముల అక్రమ బదిలీలు జరిగాయని తెలిపారు. పేదల భూములను ఎలా కాజేశారో సమగ్ర విచారణ ద్వారా ఆధారాలతో సహా త్వరలోనే ప్రజల ముందుకు తెస్తామన్నారు. ఎంతటి వారైనా సరే తప్పు చేసిన వారిని వదిలిపెట్టేది లేదని, కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు.

50 ఏళ్ల రెవెన్యూ సమస్యలకు పరిష్కారం

సత్తుపల్లి, కల్లూరు ప్రాంతాల్లో గత 50 ఏళ్లుగా నలుగుతున్న భూ సమస్యలను సమగ్ర భూ రీ-సర్వే ద్వారా పరిష్కరిస్తున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. మరో ఏడాదిన్నర వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా సర్వే పూర్తి చేసి రైతులకు, భూయజమానులకు శాశ్వత పరిష్కారం అందిస్తామన్నారు. ఈ ప్రజాదర్బార్‌లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్‌రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పరీక్షల బిల్లుకు రాజ్యసభ ఆమోదం

మొదటి పేజీ తరువాయి...

భారీ మొత్తంలో జరిమానా విధించడంతోనే లీకేజీలు ఆగవని అభిప్రాయపడ్డారు. లీకేల కారణంగా విద్యావ్యవస్థపై విద్యార్థుల కు నమ్మకం పోయిందని వాపోయారు. కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి ప్రధాని మోదీ కుర్చీ కాపాడారని కుండబద్దలు కొట్టారు. నీట్ లీక్ వల్ల దేశవ్యాప్తంగా ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీని ప్రశ్నిస్తూ పోరాడిన విద్యార్థులపై ఎందుకు లాఠీచార్జి చేశారో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లాఠీచార్జికి అమిత్‌షా బాధ్యత వహించాలని పట్టుబట్టారు. అలాగే, మనుస్మృతిపైనా ఖర్గే వ్యాఖ్యలు చేశారు. ఆయన వ్యాఖ్యలు సభలో గందరగోళానికి దారితీశాయి. అధికార పార్టీ సభ్యులు జేడీ నడ్డా, సుధాంశు త్రివేది అభ్యంతరం మేరకు చైర్మన్ ఆ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించారు.

లోక్‌సభలో 'వందేమాతరం' బిల్లుకు ఆమోదం

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన వందేమాతర గీతం బిల్లును లోక్‌సభ ఆమోదించింది. 'ది ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ ఆనర్ -1971'కు కేంద్రం సవరణలు చేయగా, ఈ బిల్లు ఇప్పటికే బుధవారం రాజ్యసభలో ఆమోదం పొందింది. బిల్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం పొందిన తర్వాత చట్టంగా మారనుంది. దీంతో జాతీయ గేయం 'జనగణమన'కు చట్టపరమైన రక్షణ వచ్చినట్టే, ఇక వందేమాతర గీతానికీ రానున్నది.

కొత్త చట్టం ప్రకారం ఇకపై ఎవరైనా గీతాన్ని ఉద్దేశపూర్వకంగా అవమానించినా, లేదా గీతాన్ని ఆలపిస్తుండగా ఆటంకం కలిగించినా శిక్షార్హం. నేరం. దోషులకు న్యాయస్థానం గరిష్ఠంగా మూడేళ్ల జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించవచ్చు. ఈ బిల్లు లోక్‌సభలో మూజువాణి (వాయిస్) ఓటింగ్ ద్వారా ఆమోదం పొందింది. స్పీకర్ ఉదయం బిల్లుపై మూజువాణి ఓటింగ్ నిర్వహించారు. అంత గందరగోళంలోనూ బిల్లు ఆమోదం పొందడం విశేషం. ప్రశ్నోత్తరాల సమయాన్ని కొనసాగించాలని స్పీకర్ విజ్ఞప్తి చేసినప్పటికీ, గందరగోళం సద్దుమణగకపోవడంతో సభను తొలుత మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా నిరసనలు శ్రుతిమించడంతో లోక్‌సభ రోజంతా వాయిదా పడింది. స్పీకర్ సభను చివరకు శుక్రవారానికి వాయిదా వేశారు. పెద్దలసభలోనూ వందేమాతరం బిల్లుపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ ప్రసంగిస్తూ దేశ గౌరవాన్ని, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడడమే ఈ బిల్లు ఉద్దేశమని ఉద్ఘాటించారు. వందేమాతర గేయం భారత స్వాతంత్ర్య పోరాటానికి, జాతీయ చైతన్యానికి ప్రతీక అని అభివర్ణించారు.

హక్కులను హరించడమే: అసదుద్దీన్ ఓవైసీ

వందేమాతరం బిల్లు ఆమోదంపై ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పందిస్తూ.. వందేమాతర గీతంలో దైవారాధనకు సంబంధించిన అంశాలు ఉన్నాయని, అలాంటి గీతంపై ఏకపక్షంగా బిల్లు తీసుకురావడం లౌకిక స్ఫూర్తికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 25, 26, 29 ద్వారా దేశ పౌరులకు సంక్రమించిన మత స్వాతంత్ర్య ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమేనని ఆరోపించారు.

కూరగాయల సాగును ప్రోత్సహించండి

సెంట్రలైజ్డ్ కిచెన్స్ పరిసర ప్రాంతాల్లో దృష్టి పెట్టండి

ఆర్గానిక్ సాగు దిశగా రైతులకు అవగాహన కల్పించండి

నిపుణుల కమిటీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఎల్ నినో పరిస్థితుల ప్రభావంపై నివేదికను అందజేసిన కమిటీ

హైదరాబాద్, జూలై 30 : రాష్ట్రంలో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు వ్యవసాయ శాఖతో కలిసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇందుకు అవసరమైన విత్తనాలను సబ్సిడీపై అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనాన్ని అందించేందుకు కొత్తగా నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ కిచెన్ పరిసర ప్రాంతాల్లో ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. ఆర్గానిక్ వ్యవసాయ పద్ధతిలో కూరగాయలు, ఇతర పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు పండించిన పంటలను నేరుగా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ నుంచి ఎక్స్‌టెన్షన్ అధికారులను నియమించి, సంబంధిత విభాగాల్లో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గురువారం ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఎల్ నినో పరిస్థితుల ప్రభావంపై నిపుణుల కమిటీ నివేదికను సమర్పించింది.

నివేదికలో కమిటీ ప్రభుత్వానికి పలు కీలక సూచనలు చేసింది. తెలంగాణలో ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల ప్రభావం, అత్యవసర కార్యాచరణ ప్రణాళికపై నివేదికలో ప్రస్తావించింది. రాష్ట్రంలో తగినంత వర్షపాతం నమోదు కాకపోవడంతో వ్యవసాయంపై తీవ్ర ప్రభావం పడిందని తెలిపింది. ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలని పేర్కొంది. గ్రామాలవారీగా అత్యవసర ప్రణాళికలు రూపొందించి పప్పు ధాన్యాలు, నూనె గింజలు, చిరు ధాన్యాలు, కూరగాయల పంటలను ప్రోత్సహించాలని తెలిపింది. 75శాతం నబ్సిడీతో ఈ పంటలకు సంబంధించిన విత్తనాలను అందించాలని, ప్రత్యామ్నాయ పంటలకు కొత్త రుణాలు మంజూరు చేయాలని కమిటీ సూచించింది.

గత ఏడాది ఈ సీజన్ లో 79.49 లక్షల ఎకరాలు సాగవగా, ఈ ఏడాది 74.56 లక్షల ఎకరాలు మాత్రమే సాగయ్యాయని పేర్కొంది. పత్తి పంట 45 లక్షల ఎకరాలు, సోయాబీన్ 3.62 లక్షల ఎకరాలు, వరి 14.92 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ప్రధాన పంటల సాగు ఉందని నివేదికలో తెలిపింది. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో 75 నుంచి 90శాతం సబ్సిడీ అందించి డ్రిప్, స్ప్రింక్లర్ సాగు పద్ధతులను ప్రోత్సహించాలని సూచించింది. పశుగ్రాస విత్తనాలు సబ్సిడీపై అందించి... పశుగ్రాస సాగును ప్రోత్సహించాలని, సాగునీటి కోసం నిరంతర విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని తెలిపింది. వ్యవసాయ విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తల ద్వారా రైతులకు సాంకేతిక సూచనలు అందించాలంది. హైదరాబాద్ పరిసర గ్రామాల్లో కూరగాయల సాగును ప్రోత్సహిస్తూ రైతు బజార్లకు రవాణా సౌకర్యం కల్పించాలని నివేదికలో పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో డైరీ యూనిట్లను స్థాపించేందుకు ఆర్థిక సహాయం అందించాలని, అత్యవసర చర్యల అమలును వర్యవేక్షించేందుకు గ్రామస్థాయి బృందాలను ఏర్పాటు చేయాలని తెలిపింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి, నిపుణుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దేశంలో విమాన ఛార్జీలపై నియంత్రణేది?

మొదటి పేజీ తరువాయి...

అందుబాటు ధరలు కల్పించేలా డైనమిక్ ప్రైసింగ్ ఫ్రేమ్‌వర్క్ పని చేస్తుందని తెలిపారు.చార్జీల పర్యవేక్షణకు డీజీసీఏ

ఎయిర్‌లైన్స్ సంస్థలు తాము ప్రకటించిన పరిమితిని మించి అధిక ఛార్జీలు వసూలు చేయకుండా పర్యవేక్షించేందుకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డి జి సీఏ) ఆధ్వర్యంలో ప్రత్యేకంగా 'టారిఫ్ మానిటరింగ్ యూనిట్' (టీఎంయూ) ఏర్పాటు చేసినట్లు కేంద్రం వెల్లడించింది. ఎంపిక చేసిన 78 రూట్లలో విమాన ఛార్జీలను పరిశీలిస్తుందని పేర్కొంది. అధిక చార్జీలపై ఫిర్యాదుకు.. ఎయిర్ ఫేర్ గ్రీవెన్స్ అధిక ఛార్జీలపై ప్రయాణికుల ఫిర్యాదుల పరిష్కారానికి జూలై 2025 నుంచి 'ఎయిర్‌సేవా' ప్లాట్‌ఫామ్‌లో ప్రత్యేకంగా 'ఎయిర్ ఫేర్' గ్రీవెన్స్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. దీని ద్వారా జూలై-డిసెంబర్ 2025లో 394 ఫిర్యాదులు, జనవరి నుంచి జూలై 2026 వరకు 315 ఫిర్యాదులు అందగా వాటిని పరిశీలించినట్లు ప్రభుత్వం పేర్కొంది.'జల్ జీవన్ మిషన్ (జేజేఎమ్)' అమలు తీరుపై మరో మంత్రి సమాధానమిస్తూ..జలశక్తి శాఖ సహాయ మంత్రి వి. సోమన్న వివరాలు అందజేశారు. ఆరంభంలో దేశవ్యాప్తంగా కేవలం 3.24 కోట్లు (16.72%) ఉన్న గ్రామీణ కుళాయి కనెక్షన్లు, జూలై 18, 2026 నాటికి 15.89 కోట్లకు (82.09%) చేరుకున్నాయని మంత్రి తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో జల్ జీవన్ మిషన్ కింద మొత్తం 53,98,219 గ్రామీణ కుటుంబాలకు వంద శాతం నల్లా కనెక్షన్లు అందించినట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. రాష్ట్రంలో ఒక్క కుటుంబం కూడా కుళాయి కనెక్షన్‌కు దూరంగా లేదని కేంద్రం స్పష్టం చేయగా, పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 95,53,387 కుటుంబాలకు గాను ఇప్పటివరకు 72,10,929 కనెక్షన్లు ఇచ్చామని, ఇంకా 23,42,458 కుటుంబాలకు కనెక్షన్లు అందాల్సి ఉందని వెల్లడించారు.

సత్యసాయి జిల్లా హైవే టెండర్లలో

రిగ్గింగ్ కలకలం

అనంతపురం : శ్రీ సత్యసాయి జిల్లాలో జాతీయ రహదారుల నిర్వహణ టెండర్ల చుట్టూ అలుముకున్న అవినీతి నీడలు ఇప్పుడు దేశ రాజధాని ఢిల్లీకి చేరాయి. రహదారులతో పాటు పలు ఆర్ఓబీ ల నిర్వహణ కోసం కేటాయించిన రూ. 10.69 కోట్ల షార్ట్ టర్మ్ మెయింటెనెన్స్ టెండర్లలో భారీ స్థాయిలో రిగ్గింగ్ జరిగిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల అండదండలతో కొన్ని నిర్మాణ సంస్థలు కుమ్మక్కై, అర్హత గల కాంట్రాక్టర్లను ఉద్దేశపూర్వకంగా తప్పించడమే కాకుండా, ప్రభుత్వ ఖజానాను లూటీ చేసేందుకు పక్కా స్కెచ్ వేశాయన్నది ఈ వివాదంలోని ప్రధానాంశం. శ్రీ సత్యసాయి జిల్లాలో జాతీయ రహదారుల నిర్వహణ ప్రక్రియ పారదర్శకతకు పాతర వేస్తూ సాగుతోందన్న విమర్శలు వస్తున్నాయి. కేంద్ర రోడ్డు రవాణా శాఖ ఈ పనుల కోసం టెండర్లు ఆహ్వానించిన తరుణంలో, క్షేత్రస్థాయిలో ఉన్న కొందరు ఉన్నతాధికారులు ఒక ప్రత్యేక 'రింగ్'గా ఏర్పడ్డారు. తాము అనుకున్న సంస్థలకే ఈ టెండర్లు దక్కేలా, నిబంధనలను తమకు అనుకూలంగా మార్చుకున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా ఈ ప్రక్రియలో పాల్గొన్న ఇతర సంస్థలను 'టెక్నికల్ గ్రౌండ్స్' పేరుతో అనర్హులుగా ప్రకటించి, పోటీ లేకుండా ఏకపక్షంగా టెండర్లను ముగించేందుకు యత్నించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ మొత్తం వ్యవహారంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ పాత్రపై తీవ్రమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాంట్రాక్ట్ సంస్థలతో లోపాయికారీ ఒప్పందాలు కుదుర్చుకుని, టెండర్ అంచనాలను కృత్రిమంగా పెంచి చూపడం ద్వారా ప్రభుత్వానికి కోట్లాది రూపాయల నష్టం వాటిల్లేలా చేశారని ఆరోపణలు ఉన్నాయి. వాస్తవానికి రోడ్డు నిర్వహణకు అయ్యే ఖర్చు కంటే అంచనాలను రెట్టింపు చేసి చూపించడం వెనుక పెద్ద ఎత్తున కమిషన్ల పంపిణీ జరిగిందనే సమాచారం వెలుగులోకి వచ్చింది. కొంతమంది నిజాయితీ గల కాంట్రాక్టర్లు బిడ్డింగ్‌లో పాల్గొనకుండా అడ్డుకోవడం ఈ రిగ్గింగ్‌లో కీలక ఘట్టమని తెలుస్తోంది. కేవలం కాగితాల మీద మాత్రమే పనులు చూపించి, క్షేత్రస్థాయిలో అరకొర పనులతో బిల్లులు డ్రా చేసేలా ఈ టెండర్ల రూపకల్పన జరిగిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో రోడ్ల నిర్వహణ పేరుతో అత్యవసరంగా నిధులు మంజూరు చేయించుకుని, ఆ తర్వాత నాణ్యత లేని పనులతో సరిపెట్టేందుకు ఈ నెట్‌వర్క్ సిద్ధమైంది. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ల నుంచి టెక్నికల్ టీమ్ వరకు అందరూ ఏకమై ఈ అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆందోళన నిరుద్యోగ కాంట్రాక్టర్లలో వ్యక్తమవుతోంది. ఇది ప్రజాధనాన్ని నిలువునా దోచుకోవడమేనని స్థానిక నేతలు మండిపడుతున్నారు. ఈ అక్రమాలపై ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ కి , ఆ శాఖ కార్యదర్శికి బీజేపీ సీనియర్ నేత విష్ణువర్ధ్ రెడ్డి ఫిర్యాదు చేశారు. అత్యంత విలువైన ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టకుండా ఉండాలంటే, కేంద్ర విజిలెన్స్ కమిషన్ రంగంలోకి దిగి లోతైన విచారణ జరపాలని డిమాండ్లు గట్టిగా వినిపిస్తున్నాయి. టెండర్ల బిడ్డింగ్ ఓపెన్ చేయడానికి ముందే ఈ ప్రక్రియను నిలిపివేసి, ప్రతి అంచనాను మళ్లీ వెరిఫై చేయించాలని బాధితులు కోరుతున్నారు. అవినీతి అధికారుల బండారం బయటపడాలంటే టెక్నికల్ ఆడిట్ ఒక్కటే మార్గమని నిపుణులు సూచిస్తున్నారు.ప్రస్తుతం ఈ ఫైల్ ఢిల్లీలోని ఉన్నతాధికారుల పరిశీలనలో ఉంది. ఒకవేళ విచారణలో అక్రమాలు జరిగినట్లు తేలితే, సంబంధిత అధికారులపై వేటు పడటంతో పాటు టెండర్లను రద్దు చేసే అవకాశం ఉంది. జాతీయ రహదారుల నాణ్యతతో రాజీపడి, ప్రజల ప్రాణాలను పణంగా పెడుతూ సాగుతున్న ఈ రిగ్గింగ్ మాఫియాపై కేంద్రం ఎలాంటి కఠిన చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి. ఈ వ్యవహారం శ్రీ సత్యసాయి జిల్లాలో రియల్ ఎస్టేట్, కాంట్రాక్టు రంగాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది.

అమరావతిపై కన్నెత్తి చూడని టాలీవుడ్

విజయవాడ : అమరావతి రాజధాని నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. మొన్నటి వరకు ఏపీ రాజధాని ఏది అంటే చెప్పుకునే పరిస్థితిలో ప్రజలు ఉండేవారు కాదు. కానీ ఇప్పుడు మాత్రం సగర్వంగా చెప్పుకుంటున్నారు అమరావతి అని. అందుకు తగ్గట్టుగానే అమరావతి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అయితే అమరావతిలో 70 ప్రభుత్వ రంగ సంస్థలు నిర్మితం అవుతున్నాయి. అందులో బ్యాంకులు సైతం ఉన్నాయి. మరో నాలుగు వరకు ప్రైవేటు యూనివర్సిటీలు, ఆస్పత్రుల నిర్మాణం జరుగుతోంది. అయితే అమరావతి ఔన్నత్యాన్ని గుర్తించిన బాలీవుడ్ సంస్థలు అమరావతిలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. భవిష్యత్తులో దక్షిణాది రాష్ట్రాల్లో అమరావతి అద్భుత నగరంగా మారుతుందని అంచనా వేస్తున్నారు బాలీవుడ్ ప్రముఖులు. అందుకే సంజయ్ దత్ లాంటివారు అమరావతికి వచ్చి.. ప్రభుత్వంతో చర్చలు జరిపి తన ఆసక్తిని బయటపెట్టారు. దీనిపై చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ సైతం సానుకూలత చూపారు. అయితే ఆయన ఒక్కరే కాదు బాలీవుడ్ ప్రముఖ సంస్థలు అమరావతిలో తమకు భూములు కేటాయించాలని కోరుతూ దరఖాస్తులు చేసుకుంటున్నాయి. అయితే వాటికి భూముల కేటాయింపుకు సంబంధించి సానుకూల నిర్ణయాలు దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.అమరావతి ఔన్నత్యాన్ని బాలీవుడ్ గుర్తించింది కానీ.. టాలీవుడ్ మాత్రం గుర్తించడం లేదు. అసలు ఏపీనే టాలీవుడ్ లెక్కచేయడం లేదు. ఏపీ పాలకుల విషయంలో కూడా అలానే ఉంది చిత్ర పరిశ్రమ పరిస్థితి. ఏపీ సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలవాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పలుమార్లు సూచించారు. కానీ ఇంతవరకు తెలుగు చిత్ర ప్రముఖులు వచ్చి సీఎం చంద్రబాబును కలిసిన పరిస్థితి లేదు. కనీసం అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు కూడా ముందుకు రావడం లేదు తెలుగు చిత్ర పరిశ్రమ ప్రముఖులు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మావిగన్ అంటూ పిచ్చి ప్రతిపాదన చేస్తోంది. దానిని పట్టించుకునే పరిస్థితి ఎవరికీ లేదు. పైగా ప్రజలు కూడా పెద్దగా ఆహ్వానించడం లేదు. అమరావతికి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కూడా కల్పించింది. దీనిని గుర్తించిన ఎక్కడో ఉన్న బాలీవుడ్ పరిశ్రమ అమరావతికి వచ్చేందుకు సిద్ధపడింది. కానీ ఇక్కడ వ్యాపారం చేసుకుని లాభాలు ఆర్జిస్తున్న టాలీవుడ్ మాత్రం అమరావతి ముఖం చూడడం లేదు. ఇది ఎంత మాత్రం సహేతుకం కాదు. అమరావతి విషయంలో ఇప్పటికైనా తెలుగు చిత్ర పరిశ్రమ ఒక నిర్ణయానికి రావాలి. తెలుగు చిత్ర పరిశ్రమ అంటే హైదరాబాద్ అనే మాట దాటి ఏపీ వైపు విస్తరించాల్సిన అవసరం మాత్రం ఉంది.

పరుగులు పెడుతున్న పోలవరం పనులు

ఏలూరు : పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అత్యంత ముఖ్యమైన, దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న బహుళార్థక ప్రాజెక్టుగా గుర్తించబడుతోంది. దాదాపు ఎనిమిది దశాబ్దాలుగా ఈ ప్రాజెక్ట్ వివిధ దశల్లో కొనసాగుతూ వస్తోంది. ప్రతిపాదన స్థాయి నుంచి పూర్తిస్థాయి నిర్మాణం వరకు ఇంత భారీ సమయం తీసుకున్న ప్రాజెక్ట్ దేశంలో చాలా అరుదు. అయినప్పటికీ ఇది రాష్ట్ర అభివృద్ధికి జీవనాడిగా భావించబడుతోంది.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం 2024 నుంచి ఈ ప్రాజెక్ట్ పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. 2027 జూలైలో జరిగే గోదావరి పుష్కరాల కంటే ముందే ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేయాలని లక్ష్యంగా పెట్టుకుని వేగంగా పనులు కొనసాగిస్తోంది. ఈ లక్ష్యంతో వివిధ విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి.ప్రాజెక్ట్‌లో కీలకమైన భాగమైన ఎడమ కాలువ పనులు ప్రస్తుతం వేగంగా సాగుతున్నాయి. గోదావరి నది (జలాలను ఉత్తరాంధ్ర ప్రాంతానికి తరలించడం ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశాలలో ఒకటి. ముఖ్యంగా అనకాపల్లి , విశాఖపట్నం (ప్రాంతాలకు నీటి సరఫరా అందించేందుకు ఈ కాలువ కీలక పాత్ర పోషించనుంది. ఎడమ కాలువలో నేషనల్ హైవేలు క్రాసింగ్ వద్ద బ్రిడ్జ్ నిర్మాణాలు, ఇతర ఇంజినీరింగ్ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఈ పనులు దాదాపు ముగింపు దశకు చేరుకుంటున్నాయి. పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి.ప్రణాళిక ప్రకారం మరో కొన్ని నెలల్లో ఎడమ కాలువ పనులు పూర్తయ్యే అవకాశం ఉంది. ఆ తర్వాత గోదావరి జలాలను అనకాపల్లి వరకు తరలించే ప్రక్రియను ప్రారంభించేందుకు సిద్ధం అవుతున్నారు. ఆగస్టు నెలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కాలువను ప్రారంభించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ పనుల్లో ఆలస్యం జరగకుండా ఉండేందుకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. పనుల్లో నిర్లక్ష్యం లేకుండా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని కూడా సూచించారు.ఇక మరో ముఖ్యమైన ప్రాజెక్ట్ వెలిగొండ ప్రాజెక్ట్ పనులు కూడా పురోగతిలో ఉన్నాయి. టన్నెల్-2లో 5.2 కిలోమీటర్ల లైనింగ్ పనులు పూర్తి చేయడం ఒక కీలక మైలురాయిగా భావించబడుతోంది.హెడ్ రెగ్యులేటర్లు, రిటైనింగ్ వాల్ వంటి నిర్మాణాలు కూడా పూర్తి అయినట్లు సమాచారం.అప్రోచ్ ఛానెల్‌లో ఉన్న మట్టిని తొలగించడం, టన్నెల్-1 పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. జూన్ చివరి నాటికి అవసరమైన ప్రధాన పనులు పూర్తయ్యేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ పనుల ద్వారా రాష్ట్రంలో నీటి వనరుల నిర్వహణ మరింత బలపడనుంది.

పంట విరామానికి రెడీ అవుతున్న అక్వా రంగం

భీమవరం : ఆంధ్రప్రదేశ్‌లో విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించి పెట్టే కీలకమైన ఆక్వా రంగం ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. సిండికేట్‌ల దెబ్బకు కుదేలవుతున్న ఆక్వా రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోకపోతే, రాష్ట్రవ్యాప్తంగా పంట విరామం ప్రకటిస్తామని ఆక్వా రైతుల రాష్ట్ర సమన్వయ కమిటీ అల్టిమేటం జారీ చేసింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో రాష్ట్ర స్థాయి అత్యవసర సమావేశంలో రైతులు తమ ఆవేదనను, డిమాండ్లను వెల్లడించారు. డాలర్ల పంటగా పేరుగాంచిన ఆక్వా పరిశ్రమను సిండికేట్ వ్యవస్థలు పట్టి పీడిస్తున్నాయి. అమలాపురంలో జరిగిన ఆక్వా రైతు సంఘాల సమావేశంలో రైతులు ముక్తకంఠంతో తమ నిరసనను వ్యక్తం చేశారు. ఎగుమతిదారులు, మేత తయారీదారులు, హేచరీల యజమానులు ఒక సిండికేట్‌గా ఏర్పడి ధరలను శాసిస్తున్నారని, దీనివల్ల సామాన్య రైతు నిలువునా మునిగిపోతున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన స్పందించకపోతే, ఆక్వా సాగును నిలిపివేయడం మినహా తమకు మరో మార్గం లేదని స్పష్టం చేశారు.ఆక్వా సాగులో విత్తనం దశ నుంచే మోసం మొదలవుతోందని రైతులు ఆరోపిస్తున్నారు. కొన్ని హేచరీలు నాణ్యత లేని సీడ్‌ను పంపిణీ చేయడం వల్ల పంట ఆరంభంలోనే దెబ్బతింటోందని వారు పేర్కొన్నారు. దీనికి తోడు, మేత ధరలు అమాంతం పెంచి రైతుల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల మేత ధరల పెరుగుదలపై రైతులు నిరసన తెలపడంతో, దానికి ప్రతీకారంగా ఎగుమతిదారులు రొయ్యల కొనుగోలు ధరలను కిలోకు రూ. 50 వరకు తగ్గించేశారని, దీనివల్ల టన్నుకు రూ. 50 వేల చొప్పున రైతులు భారీగా నష్టపోతున్నారని గణాంకాలతో వివరించారు.విద్యుత్ సబ్సిడీ విషయంలో కూడా ప్రభుత్వం ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని రైతులు ధ్వజమెత్తారు. ఆక్వా జోన్, నాన్-ఆక్వా జోన్ అనే తేడాలు లేకుండా సాగు చేసే ప్రతి రైతుకు సబ్సిడీ విద్యుత్తును అందించాలని వారు డిమాండ్ చేశారు. గతంలో నిలిపివేసిన నాన్-ఆక్వా జోన్ పరిధిలోని 12 వేల విద్యుత్ కనెక్షన్లకు సబ్సిడీని తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పరిమితులు ఆక్వా సాగును మరింత భారంగా మారుస్తున్నాయని, ఇది అంతర్జాతీయ మార్కెట్‌లో మన రొయ్యల పోటీతత్వాన్ని దెబ్బతీస్తుందని హెచ్చరించారు.రాష్ట్రవ్యాప్తంగా ఆక్వా రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు రాష్ట్ర ఆక్వా రైతు సమన్వయ కమిటీ ని ఈ సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి అధ్యక్షుడిగా గొట్టిముక్కల గాంధీ భగవాన్ రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వచ్చిన ఆక్వా ప్రతినిధులు ఈ కమిటీ ద్వారా ప్రభుత్వానికి ఒక సమగ్ర నివేదికను సమర్పించనున్నారు. ఇచ్చిన గడువులోగా సమస్యలు పరిష్కారం కాకపోతే, రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆక్వా సాగును నిలిపివేసి నిరసన తెలుపుతామని వారు తేల్చిచెప్పారు. భీమవరం, కోనసీమ, కైకలూరు, ప్రకాశం, ఏలూరు వంటి ప్రధాన ఆక్వా సాగు జిల్లాల నుంచి భారీగా రైతు నాయకులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వంపై తాము ఎన్నో ఆశలు పెట్టుకున్నామని, కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి ఏమాత్రం మారలేదని వారు విమర్శించారు. ఎగుమతిదారుల ఆగడాలను కట్టడి చేయకపోతే, రాబోయే రోజుల్లో ఏపీ ఆక్వా రంగం కుప్పకూలడం ఖాయమని హెచ్చరిస్తున్నారు.

స్థానిక ఎన్నికలు.. ఖర్చు భరించేదెలా...

విజయవాడ : స్థానిక సంస్థల ఎన్నికలపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసిన తాజా సూచనలు పార్టీ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. రానున్న ఎన్నికల్లో ఎక్కడా ఏకగ్రీవాలకు అవకాశం ఇవ్వకుండా ప్రతి చోటా అభ్యర్థులను నిలబెట్టాలని ఆయన స్పష్టంగా ఆదేశించినట్లు సమాచారం. రాష్ట్రంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డులో పోటీ ఉండేలా చూడాలని, అభ్యర్థుల కొరత అనే కారణం వినిపించకూడదని ఆయన సూచించారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అవసరమైతే బీసీ, ఎస్సీ వంటి వర్గాల నుంచి కొత్త కార్యకర్తలను ప్రోత్సహించి ఎన్నికల బరిలోకి దింపాలని కూడా ఆయన దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. దీని ద్వారా స్థానిక స్థాయిలో పార్టీ బలం ఏ మేరకు ఉందో పరీక్షించుకోవాలన్న ఉద్దేశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. ఇక రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్న వైఎస్ఆర్ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నప్పటికీ క్షేత్రస్థాయి పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉన్నాయని చెబుతున్నారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన పోరాటం కొనసాగిస్తున్నప్పటికీ, స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలా వద్దా అన్న సందిగ్ధంలో చాలా మంది కార్యకర్తలు ఉన్నట్లు సమాచారం. ముఖ్యంగా గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, సర్పంచ్ వంటి పదవులకు పోటీ చేయాలంటే భారీగా ఖర్చు చేయాల్సి వస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఒక సర్పంచ్ స్థానం కోసం కనీసం 20 లక్షల నుంచి 30 లక్షల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని, గెలిచినా ప్రతిపక్షంలో ఉండటంతో అభివృద్ధి పనులపై ప్రభావం ఉండదన్న భావన కూడా ఉందని చెబుతున్నారు.ఇదే సమయంలో ఆర్థిక పరిస్థితులు కూడా కేడర్‌ను వెనక్కి లాగుతున్నాయని సమా చారం. చాలా మంది చిన్నస్థాయి నాయకులు, కార్యకర్తలు ఇంత భారీ ఖర్చును భరించలేమని భావిస్తున్నారని పార్టీ అంతర్గత చర్చల్లో వెలుగులోకి వస్తోంది.

అయితే పార్టీ అధినాయకత్వం మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రతి స్థానంలో పోటీ చేయాల్సిందే అని గట్టిగా సూచిస్తుండటంతో ఇంచార్జిలు సర్దుబాటు మార్గాలను వెతుకుతున్నారని అంటున్నారు. నియోజకవర్గ స్థాయిలో ఉన్న నాయకులు కొంత ఆర్థిక సహాయం అందిస్తారా అనే ఆశతో కొందరు ఎదురుచూస్తున్నట్లు తెలుస్తోంది.రానున్న రెండు మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం సన్నాహాలు వేగవంతం చేస్తోంది.

అధికార కూటమి ప్రభుత్వం కూడా ఈ ఎన్నికలను తమ పరిపాలనపై ప్రజల్లో విశ్వాసాన్ని చూపించే అవకాశంగా చూస్తోంది. అదే సమయంలో టీడీపీ నేతృత్వంలోని కూటమి, ఎన్నికల్లో ఆధిక్యం సాధించేందుకు వ్యూహాలు రూపొందిస్తోంది. ఈ పరిస్థితుల్లో వైసీపీ కూడా పోటీకి పూర్తిగా సిద్ధమవుతూ ప్రతి గ్రామంలో పోరాటం కొనసాగించాలని భావిస్తోంది. అయితే క్షేత్రస్థాయిలో ఆర్థిక ఒత్తిళ్లు, అభ్యర్థుల ఎంపిక సమస్యలు పార్టీ వ్యూహానికి సవాల్‌గా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

బాలరాజుకు పవన్ మాస్ వార్నింగ్

ఏలూరు : పోలవరం రాజకీయాల్లో ఒక్కసారిగా ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఎమ్మెల్యే చిర్రి బాలరాజుతో.. ఈ మధ్య జనసేనాని పవన్ వన్ టు వన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మామూలుగా రివ్యూలు అంటే నియోజకవర్గాల అభివృద్ధిపై జరుగుతాయ్. ఐతే వివాదాలపై ఎమ్మెల్యేకు క్లాస్ తీసుకున్న పవన్.. వాటిని సెట్‌రైట్ చేసుకునేందుకు నాలుగు వారాల డెడ్‌లైన్ ఇచ్చారు. ఇదే ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారి తీస్తోంది. నాలుగు వారాల్లో బాలరాజు అంతా క్లియర్ చేసుకుంటారా.. ఒకవేళ చేసుకోకపోతే పరిస్థితి ఏంటి.. అసలు ఆయనకు ఎందుకు పవన్ డెడ్‌లైన్ విధించారు.. ఆయన చుట్టూ ఉన్న వివాదాలు ఏంటి అని ఏపీ రాజకీయాల్లో డిస్కషన్ కనిపిస్తోంది. పంచాయితీల్లో మౌలిక వసతులు, అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం 147 కోట్ల నిధులు కేటాయించగా.. క్షేత్రస్థాయిలో పనులు నత్తనడకన సాగుతున్నాయని తెలుస్తోంది. దీనిపై పవన్ నిలదీసినట్లు తెలుస్తోంది. నిధుల కేటాయింపు, టెండర్ల వెనక తప్పులు జరిగాయని విపక్షాలతో పాటు సొంత పార్టీలోనే ఆరోపణలు వినిపించడం పవన్‌కు కోపం తెప్పించింది. దీంతో నాలుగు వారాల్లో పనులు స్పీడప్ కావాలని.. ఆరోపణలకు చెక్ పెట్టాలని.. నాలుగు వారాల డెడ్‌లైన్ పెట్టి ఎమ్మెల్యేకు పవన్ అల్టిమేటం జారీ చేశారని టాక్.చిర్రి బాలరాజుకు కేవలం ఆర్థిక, రాజకీయ చిక్కులే కాదు.. కుటుంబం నుంచి అంతకు మించిన తలపోటు ఉందనే చర్చ నడుస్తోంది. ఆయనపై వస్తున్న వ్యక్తిగత ఆరోపణలు.. జనసేన ప్రతిష్టను మసకబారుస్తున్నాయని.. సొంత పార్టీలోనే గుసగుసలు వినిపిస్తున్నాయ్. పవన్ కల్యాణ్‌తో భేటీలో ఫ్యామిలీ మేటర్ చుట్టూ కూడా గట్టిగానే చర్చకు జరిగిందని తెలుస్తోంది. వ్యక్తిగత వ్యవహారాలు, కుటుంబ వివాదాలతో.. పార్టీ ఇమేజ్ దెబ్బతినకూడదని.. ఆ గొడవలను 4 వారాల్లోగా పూర్తిగా చక్కదిద్దుకోవాలని పవన్ వార్నింగ్ ఇచ్చారట.ఇక అటు ఎమ్మెల్యే బాలరాజును టార్గెట్ చేస్తూ అధిష్టానానికి రోజుకో ఫిర్యాదు వెళ్తోందని తెలుస్తోంది. గత ఎన్నికల్లో తన గెలుపులో కీలక పాత్ర పోషించిన సీనియర్లు, ద్వితీయ శ్రేణి నాయకులను.. బాలరాజు పక్కన పెట్టేశారట. దీంతో అసంతృప్తితో రగిలిపోతున్న నేతలు.. ఎమ్మెల్యే వైఫల్యాలను, ఆరోపణలను ఎప్పటికప్పుడు సాక్ష్యాలతో సహా పార్టీ హెడ్ ఆఫీస్‌కు చేరవేస్తున్నారట. దీంతో పవన్ ఘాటుగా రియాక్ట్ అయ్యారని తెలుస్తోంది. వైఫల్యాలు, వ్యక్తిగత వ్యవహారాలే కాదు..కేడర్‌ను కూడా కలుపుకుపోవాలని వార్నింగ్ ఇస్తూ.. పవన్ నాలుగు వారాల డెడ్‌లైన్ విధించారట.త్వరలో ఏపీలో స్థానిక ఎన్నికలు జరగబోతున్నాయ్. పోలవరం నియోజకవర్గం ఎస్టీ రిజర్వ్‌డ్ సీట్. స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్‌స్వీప్ చేయాలని కూటమి పార్టీలు టార్గెట్ పెట్టుకున్నాయ్. దీంతో పార్టీకి తన మార్క్ రిపేర్లు చేస్తున్నారు పవన్. కేడర్‌ను కూల్ చేయడంతో పాటు.. క్షేత్రస్థాయిలో ఏ చిన్న పొరపాటు కూడా కనిపించకూడదు అనుకునేలా.. బాలరాజుకు పవన్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చినట్లు వాదనలు వినిపిస్తున్నాయ్. సేనాని ఇచ్చిన 4వారాల డెడ్‌లైన్‌లోగా.. ఫ్యామిలీ సమస్యలను సెటిల్ చేసుకుని, అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పరుగులు పెట్టించి.. కేడర్‌ను యాక్టివేట్ చేయాల్సిన బాధ్యత బాలరాజుదే! ఇదే ఇప్పుడు ఆయనకు అతిపెద్ద సవాల్‌గా మారే చాన్స్ ఉంది. మరి బాలరాజు ఏం చేస్తారు.. ఆయన ఎలాంటి అడుగులు వేస్తారు.. ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారు.. 4 వారాల్లో అంతా సెటిల్‌రైట్ చేసుకొని తనను

పారదర్శకంగా పింఛన్లు పంపిణీ చేస్తున్నాం: ఎమ్మెల్యే వసంత

ఎన్టీఆర్ జిల్లా: పింఛన్ల పంపిణీలో అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా అమలు చేస్తున్నామని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వ్యాఖ్యానించారు. ఇచ్చిన మాట ప్రకారం ఇంటివద్దకే వచ్చి పింఛన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. జి.కొండూరు మండలం ఆత్కూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఎమ్మెల్యే వసంత పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడారు. 23 నెలల్లో మైలవరం నియోజకవర్గంలో రూ.417.36 కోట్ల పింఛన్ల సొమ్ము పంపిణీ చేశామని వెల్లడించారు. జూన్ మాసానికి 42,979 మందికి రూ.18.85 కోట్ల పింఛన్లు అందజేస్తున్నామని చెప్పుకొచ్చారు. మైలవరం మండలంలో 9,370 మందికి రూ.4.06 కోట్లు, జి.కొండూరులో 8,382 మందికి రూ.3.61 కోట్లు పంపిణీ చేశామని వివరించారు. ఇబ్రహీం పట్నంలో 4,663 మందికి రూ.2.01 కోట్లు, రెడ్డిగూడెంలో 7,045 మందికి రూ.3.04 కోట్లు పంపిణీ చేశామని అన్నారు. విజయవాడ రూరల్‌లో 8,351 మందికి రూ.3.60 కోట్లు, కొండపల్లిలో 5,168 మందికి రూ.2.29 కోట్లు పంపిణీ చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతినెలా నియోజకవర్గంలో 42 వేల మందికి పైగా రూ.18 కోట్లకు పైగా పింఛన్లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా రూ.4 వేల నుంచి రూ.15 వేలకు పింఛన్లను పెంచుతున్నట్లు తెలిపారు.

చిరంజీవితో చేయాలని ఉంది

హైదరాబాద్ : రాజకీయంగా మాజీమంత్రి రోజా దూకుడు స్వభావంతో ఉంటారు. రాజకీయ ప్రత్యర్థులను విపరీతంగా ద్వేషిస్తుంటారు. ముఖ్యంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై ఆమె వాడే భాష, పదప్రయోగం తీవ్రంగా ఉంటుంది. ఇటీవల మెగా ఫ్యామిలీ పై కూడా ఆమె తరచూ వ్యాఖ్యానాలు చేస్తుంటారు. వారికి మద్దతుగా నిలిచే బుల్లితెర నటులపై కూడా నోరు పారేసుకున్న సందర్భాలు ఉన్నాయి. అయితే రాజకీయంగా విభేదించే రోజా సినిమాల పరంగా మాత్రం మెగా ఫ్యామిలీ వైపు మొగ్గు చూపుతుండడం విశేషం. మెగా ఫ్యామిలీతోనే తన సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభిస్తే బాగుంటుందన్న అభిప్రాయం ఆమె నోటి నుంచి వస్తోంది. చిరంజీవి అవకాశం ఇస్తే సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభిస్తానని ఆమె చెప్పుకు రావడం విశేషం.ప్రముఖ జర్నలిస్ట జాఫర్ హోస్ట్ గా వ్యవహరిస్తున్న బుల్లితెర కార్యక్రమానికి వచ్చారు మాజీ మంత్రి రోజా. ఆయన పలు ప్రశ్నలు వేశారు. సినిమా రంగంలో ఉన్న ఆ నలుగురు అగ్ర కథానాయకులు ఎవరితో సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభిస్తారని ప్రశ్నించారు. మారు మాట చెప్పకుండా మెగాస్టార్ చిరంజీవి అంటూ తేల్చి చెప్పారు రోజా. ఆయనతో అయితే డాన్స్ పోటీపడి చేయవచ్చని చెప్పుకొచ్చారు.

బాలకృష్ణ అంటే వ్యక్తిగతంగా ఇష్టం కానీ.. చిరంజీవితో నటించడం అంటేనే తనకు ఆసక్తి అని నిర్మొహమాటంగా చెప్పేశారు. నాగార్జునకు తాను అభిమానిని.. ఆయనతో నటించిన అని చెప్పారు. వెంకటేష్ తో ఒకే ఒక్క సినిమా మాత్రమే చేశానని.. ఆయన విషయంలో సైతం ఆప్షన్ లేదని తేల్చి చెప్పారు రోజా.వాస్తవానికి మెగాస్టార్ చిరంజీవితో రోజాకు మంచి అనుబంధమే ఉండేది. ఆయనతో కలిసి పలు హిట్ చిత్రాల్లో నటించారు. మంత్రిగా ఎంపికైన తర్వాత చిరంజీవి ఆశీర్వాదం కూడా తీసుకున్నారు.. మరో మెగా బ్రదర్ నాగబాబుతో సుదీర్ఘకాలం ఈటీవీ జబర్దస్త్ కార్యక్రమంలో జడ్జిగా కొనసాగారు. అయితే పవన్ కళ్యాణ్ పార్టీ ఏర్పాటు చేసిన నాటి నుంచి ఆయనను వ్యక్తిగతంగా టార్గెట్ పెట్టుకుంటూ వస్తున్నారు.

ప్రజా కలం
శుక్రవారం, జూలై 31, 2026

జర్నలిజం అంటే ఏమిటి?

చరిత్ర ఎలా మొదలైందంటే.?

సమాజంలో జరుగుతున్న వాస్తవ సంఘటనలను ప్రజా మాధ్యమాల ద్వారా ప్రసారం చెయ్యడానికి రాత, దృశ్య, శ్రవణ రీతులలో తయారుచేసే కార్యకలాపం..అంటే సమాజం గురించి సమాజానికే తెలియజేయడం జర్నలిజం. అంటే అంతర్గతంగానే ఉండిపోయే విషయాలను బహిర్గతం చెయ్యడం పాత్రికేయం ఉద్దేశాలు. ఒక జరిగిన సంఘటనను రాసి లేదా చిత్రీకరించడాన్ని తెలుగులో వార్త అని అంటారు. ఈ ప్రక్రియలో పాత్రికేయులు, ఇతరులు భాగస్వాములు. పాత్రికేయం (జర్నలిజం) అనేది ప్రజలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, పరిశీలించి, నిజానిజాలను నిర్ధారించి, నిష్పాక్షికంగా ప్రజలకు అందించే వృత్తి, కళ, సామాజిక బాధ్యత, శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలతో పాటు ప్రజల తరఫున అధికారాన్ని ప్రశ్నించే, ప్రజా ప్రయోజనాలను కాపాడే బాధ్యతను పాత్రికేయం నిర్వర్తిస్తుంది కాబట్టి ప్రజాస్వామ్యంలో పాత్రికేయాన్ని "నాలుగో స్థంభం" గా అభివర్ణిస్తారు. నిజమైన సమాచారాన్ని ప్రజలకు చేరవేయడం, ప్రభుత్వం, సంస్థలు, అధికార వ్యవస్థలను జవాబుదారీగా ఉంచడం, ప్రజాభిప్రాయాన్ని నిర్మించడానికి వేదిక కల్పించడం, అవినీతి, అక్రమాలు, సామాజిక అన్యాయాలను వెలికితీయడం, ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించడం... పాత్రికేయం ప్రధాన లక్ష్యాలు. సత్యనిష్ఠ, నిష్పాక్షికత, కచ్చితత్వం, సమతుల్యత, బాధ్యత, నైతిక విలువలు పరిరక్షించడం మంచి పాత్రికేయం లక్షణాలు. వార్తలను వాస్తవాధారాలతో ధృవీకరించడం, పుకార్లు, అసత్య ప్రచారాలకు దూరంగా ఉండటం, అన్ని పక్షాల అభిప్రాయాలకు సముచిత ప్రాధాన్యం ఇవ్వడం., ప్రజా ప్రయోజనానికే ప్రాధాన్యం ఇవ్వడం, అధికారాన్ని ప్రశ్నించడంలో ధైర్యం, ప్రజల పట్ల బాధ్యత కలిగి – ఉండడం.. పాత్రికేయుని బాధ్యతలు. పాత్రికేయాన్ని...వార్తా పాత్రికేయం, పరిశోధనాత్మక పాత్రికేయం, రాజకీయ పాత్రికేయం, ఆర్థిక పాత్రికేయం,క్రీడా పాత్రికేయం, విజ్ఞాన, సాంకేతిక పాత్రికేయం, డిజిటల్/మల్టీమీడియా పాత్రికే యంగా విభజించవచ్చు. "వార్త చెప్పడం మాత్రమే పాత్రికేయం కాదు; నిజాన్ని వెలికితీసి, ప్రజలకు నమ్మకమైన సమాచారాన్ని అందించడం, ప్రజా ప్రయోజనాలను కాపాడటం పాత్రికేయం యొక్క అసలు సారాంశం." అమెరికన్ పాత్రికేయుడు జోసెఫ్ పులిట్జర్ చెప్పిన భావం పాత్రికేయ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది: "సమాజ పురోగతికి, సంస్కరణలకు, ప్రజా సేవకు అంకితమైన స్వతంత్ర పత్రికే ప్రజాస్వామ్యానికి నిజమైన బలం." సంక్షిప్తంగా చెప్పాలంటే, పాత్రికేయం ప్రధానంగా ప్రజలు వాస్తవం తెలుసుకునే హక్కును కాపాడే బాధ్యతాయుతమైన ప్రజాసేవ. వార్తను ఇంగ్లీషులో న్యూస్ అంటారు.17వ శతాబ్దానికి పూర్వం వార్తాపత్రికల ఆవిష్కరణకు ముందు కేంద్రీకృత సామ్రాజ్యాల కాలంలో కొన్ని ప్రభుత్వాలు అధికారిక బులెటెన్లను, ఆజ్ఞలను పంపిణీ చేసేవారు. 14వ శతాబ్దం నాటికే ఇటలీ, జర్మన్ దేశాల నగరాలలో వ్యాపారస్థులు ముఖ్యమైన వార్తా సంఘటనలను చేతిరాత పత్రాలలో కూర్చి వాటిని తమ వ్యాపార సంబంధీకులతో పంచుకునేవారు. ఈ పత్రాలకు ముద్రణ యంత్రాన్ని వాడుకోవాలన్న ఆలోచన 1600 కాలంలో మొదటగా జర్మనీలో వచ్చింది. కొన్ని దశాబ్దాల తర్వాత, పారిస్, లండన్ లలోని జాతీయ ప్రభుత్వాలు అధికారిక వార్తాలేఖలను ముద్రించడం మొదలుపెట్టాయి.వార్తలు ఒకరి నుంచి మరొకరికి ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి చేరడం వలన సమస్యలు పరిష్కరించుకోవడానికి మార్గం సుగమమవుతుంది. ఉదాహరణకు ఒక ప్రాంతంలోని పలు సమస్యలను వార్తా ప్రసార సాధనాలు ప్రసారం చేయడం ద్వారా వెంటనే సంబంధిత శాఖ ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తారు. ఒక సమస్యను ఫిర్యాదు చేయటం ద్వారా పరిష్కారమయ్యే సమయం కన్నా వార్త ప్రసార సాధనాల ద్వారా ప్రచురితమైన సమస్య వేగంగా పరిష్కారమవుతుంది. తాజా ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం, తెలుగు భాషలో నమోదైన పత్రికలు (దినపత్రికలు, వారపత్రికలు, మాసపత్రికలు తదితరాలు కలిపి) మొత్తం సుమారు 4,550 ఉన్నాయి. ఇది ఆంధ్రప్రదేశ్లో నమోదైన తెలుగు ప్రచురణల సంఖ్య మాత్రమే; ఇతర రాష్ట్రాల్లో నమోదైన తెలుగు పత్రికలను కలుపుకుంటే మొత్తం సంఖ్య మరింత పెరుగుతుంది. 2011 గణాంకాల ప్రకారం 2168 తెలుగు పత్రికలు (405 దినపత్రికలు, 372 వారపత్రికలు, 340 పక్ష పత్రికలు, 971 మాసపత్రికలు) ఐఆర్ఎస్ క్యూ-2, తెలుగు న్యూస్ ఏజెన్సీలో ఐఎన్బీ గుర్తింపు పొందిన బీఎన్ఏ, ఏఎన్ఐలు ఉన్నాయి. తెలుగు పత్రికలు టీవీ న్యూస్ చానల్స్ న్యూస్ ఏజెన్సీలు ఉన్నాయి. పత్రికల్లో దిన పత్రిక, వార, పక్ష, మాస పత్రికలు అనేకం ఉన్నాయి.అయితే, భారతదేశంలో మే 2026 నాటికి అన్ని భాషల కలిపి నమోదైన పత్రికలు : దినపత్రికలు – 20,264, సాయంత్రం దినపత్రికలు-769, వారపత్రికలు-46,485, పక్షపత్రికలు- 16,685, మాసపత్రికలు-48,303, త్రైమాసిక పత్రికలు-9,095, ఇతర కాలవ్యవధి ప్రచురణలు కలిపి మొత్తం-1,49,809.

భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

– కల్వకుంట్ల సుజిత్ రావు

మెట్పల్లి:(కోరుట్ల) ప్రతినిధి జులై 30 (ప్రజా కలం) ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితులు మినహా ఎవరూ బయటకు రావద్దని టీపీసీసీ డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్ రావు కోరారు.గురువారం విలేకరులతో మాట్లాడుతూ వాతావరణ శాఖ భారీ వర్షాల హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.వరద ప్రవాహం ఉన్న వంతెనలు, కల్వర్టులు, రహదారులను దాటే ప్రయత్నం చేయవద్దని, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించకుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని తెలిపారు. తడిగా ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు తాకవద్దని, శివారు ప్రాంతాల్లో చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. రైతులు విద్యుత్ బావుల వద్ద అప్రమత్తంగా ఉండాలని, వరద నీరు ప్రవహించే నాలాలు, మ్యాన్హోల్స్ సమీపానికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గతంలో చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడిన ఘటనలు చోటుచేసుకున్నాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. వర్షాలు, వరదల నేపథ్యంలో సహాయక చర్యలకు అధికారులు సిద్ధంగా ఉన్నప్పటికీ, ముందుగా ప్రజలు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితి లేదా ప్రమాదం సంభవిస్తే వెంటనే స్థానిక అధికారులకు సమాచారం అందించి సహాయం పొందాలని, ప్రభుత్వం సంబంధిత శాఖలను అప్రమత్తం చేసిందని తెలిపారు.

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను
భావితరాలకు అందించాలి

- గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ అల్లెంకి రజిని శ్రీనివాస్

పెద్దపల్లి,జూలై 30:((ప్రజాకలం జిల్లా ప్రతినిధి) తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని,ఆషాఢ మాసంలో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బోనాలు,గోరింట సంబరాలు మన ఐక్యతకు ప్రతీక అని గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ అల్లెంకి రజిని శ్రీనివాస్ పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో గురువారం బోనాలు మరియు గోరింట సంబరాలు అంబరాన్నంటాయి. గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ శ్రీమతి అల్లెంకి రజిని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి స్వయంగా బోనం ఎత్తుకుని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,తెలంగాణ ప్రాంత సాంస్కృతిక వైభవానికి ప్రతీక అయిన బోనాల పండుగలో భాగంగా మహిళలు సాంప్రదాయ దుస్తులతో తలపై బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా వెళ్లడం విశేషమన్నారు. అలాగే ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం మన సంస్కృతిలో భాగమని,ఇది శరీరానికి చల్లదనాన్ని ఇవ్వడంతో పాటు చేతులకు ఎంత బాగా పండితే జీవితం అంత కలర్ఫుల్గా ఉంటుందని తెలిపారు. ఈ వేడుకల్లో విద్యార్థినులు,ఉపాధ్యాయురాళ్ళు ఉత్సాహంగా స్వయంగా గోరింటాకు రుబ్బి పెట్టుకుని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.

ప్రాణ భయంతో బస్సు ప్రయాణం

పెద్దాపూర్ మోడల్ స్కూల్ దారికి సీసీ రోడ్డు నిర్మించండి -బీజేవైఎం రాష్ట్ర నాయకులు కంకణాల జ్యోతిబసు

పెద్దపల్లి,జూలై 30:((ప్రజాకలం జిల్లా ప్రతినిధి) జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని మోడల్ స్కూల్కు వెళ్లే రహదారి వర్షాకాలంలో పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారడంతో, విద్యార్థులను తరలించే ఆర్టీసీ బస్సులు ప్రమాదకర పరిస్థితుల్లో రాకపోకలు సాగిస్తున్నాయని,దీనివల్ల విద్యార్థుల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని బీజేవైఎం రాష్ట్ర నాయకులు కంకణాల జ్యోతిబసు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ మార్గం పూర్తిగా పాడవడంతో పాటు భారీ గుంతల్లో నీరు నిలిచి వాహనాలు అదుపుతప్పే ప్రమాదం నెలకొందని,పాఠశాలకు వెళ్లే చిన్నారులు నిత్యం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వెలిబుచ్చారు.ఇది వందలాది మంది విద్యార్థుల ప్రాణ రక్షణకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశమని పేర్కొంటూ,వారి క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పెద్దపల్లి శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ శ్రీ చింతకుంట విజయ రమణారావు ఈ సమస్యపై తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.తక్షణ తాత్కాలిక మరమ్మతులు కాకుండా,భవిష్యత్తులో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మోడల్ స్కూల్ రహదారిని వెంటనే సీసీ రోడ్డుగా నిర్మించేలా సంబంధిత అధికారులను ఆదేశించి ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

కుల అభివృద్ధికి జనగణన దిక్సూచి

ప్రతి కుటుంబం వివరాలు నమోదు చేసుకోవాలి –ఎల్లాపు సంఘం రాష్ట్ర నేతలు



పెద్దపల్లి,జూలై 30 (ప్రజాకలం జిల్లాప్రతినిధి) సమాజంలో ప్రతి వర్గం అభివృద్ధి చెందాలంటే ఆ వర్గానికి చెందిన వారి సామాజిక,ఆర్థిక స్థితిగతులపై స్పష్టమైన అవగాహన ఉండాలని,ఆ లక్ష్యంతోనే ఎల్లాపు కులస్తుల సమగ్ర జనగణన ప్రక్రియను చేపట్టినట్లు సంఘం రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు.రాష్ట్ర అధ్యక్షులు వీర్ల వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు, ఓదెల మండలం కనపర్తి గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కుల గణన పుస్తకాలను కనగర్తి యూనిట్ ప్రతినిధులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నర్సింగ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీర్ల రవీందర్ రావు,కరీంనగర్ రూరల్ జిల్లా యూనిట్ అధ్యక్షులు పెంచాల కిషన్ రావు,కరీంనగర్ అర్బన్ ప్రధాన కార్యదర్శి లక్కాకుల సురేందర్ రావు మాట్లాడుతూ కుల అభివృద్ధికి,ఐక్యతకు ఈ జనగణన ఒక దిక్సూచిగా పనిచేస్తుందని ఉద్ఘాటించారు.ప్రతి కుటుంబం తమ వివరాలను ఎటువంటి పొరపాట్లు లేకుండా సక్రమంగా నమోదు చేసుకోవాలని,ఈ గణాంకాలు భవిష్యత్తులో కుల సంఘం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకు,పాలనాపరమైన నిర్ణయాలకు ప్రాతిపదికగా నిలుస్తాయి అని వారు స్పష్టం చేశారు. అనంతరం కనగర్తి గ్రామ ఎల్లాపు సంఘం నాయకులు రాష్ట్ర మరియు జిల్లా నాయకులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అది బాపురావు,అది శంకర్ రావు,కందునూరి సురేందర్ రావు,గాండ్ల ఐలయ్య,కొట్టె దేవేందర్ రావు,వీర్ల రవీందర్ రావు,రాపోల్ తిరుపతి రావు తోపాటు పలువురు ఎల్లాపు కుల బాంధవులు పాల్గొన్నారు తదితరులు

హిప్పెల్లిలో భారీ వర్షాలకు కూలిన ఇళ్లు: పాఠశాలలో నిర్వాసితులకు ఆశ్రయం

తానూర్,జులై 30 (ప్రజా కలం): తానూర్ మండలంలోని హిప్పెల్లి గ్రామంలో ఏకధాటిగా కురుస్తున్న అతి భారీ వర్షాలకు పలువురి ఇళ్ల గోడలు కూలిపోయాయి. గ్రామానికి చెందిన కిష్టాబాయి, భోజవ్వ, లక్ష్మణ్‌లతో పాటు మరికొందరి ఇళ్లు దెబ్బతినడంతో బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, విషయం తెలిసిన వెంటనే స్థానిక సర్పంచ్ గంగాసాగర్ – శివరాం దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి, బాధితులను పరామర్శించారు, నిర్వాసితులకు తాత్కాలికంగా ఉండేందుకు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో వసతి ఏర్పాట్లు చేశారు, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.." వర్షాల వల్ల ఇళ్లు కూలిపోయే ప్రమాదం ఉన్నవారు వెంటనే స్థానిక ప్రభుత్వ పాఠశాలకు వచ్చి సురక్షితంగా ఉండాలి" అని కోరారు,ఏమైనా అత్యవసర సహాయం లేదా ఇబ్బందులు ఉంటే బాధితులు 9948926138 నంబరులో సంప్రదించాలని సర్పంచ్ వెల్లడించారు.

భారీ వర్షాల నేపథ్యంలో
ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రమాదకర ప్రాంతాల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి యామాపూర్-ఫకీర్ కొండాపూర్ గ్రామాల వాగును పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

ఇబ్రహీంపట్నం జూలై 30 (ప్రజా కలం ప్రతినిధి) భారీ వర్షాల కారణంగా ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్-ఫకీర్ కొండాపూర్ గ్రామాల మధ్య ప్రవహిస్తున్న వాగును జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అశోక్ కుమార్ తో కలిసి పరిశీలించారు.వాగులో ప్రవాహ పరిస్థితులను పరిశీలించి ప్రజల భద్రతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.వర్షాల కారణంగా వాగుల ప్రవాహం ఎక్కువ ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు వాటిని దాటేందుకు ప్రయత్నించవద్దని సూచించారు.లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి ,పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలు అధికారులు పాల్గొన్నారు.

ఎండపల్లి-కొండాపూర్ మధ్య రొడ్డాం వరద నీరు ఉధృతి రాకపోకలు బంద్

ఎండపల్లి, జూలై 30 : (ప్రజా కలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం లో భారీ వర్షాల తో ఎండపల్లి-కొండాపూర్ మధ్య ఉన్న రొడ్డాం వరద నీరు ఉధృతంగా ప్రవ హిస్తోంది. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు చేరడం తో రహదారిపై ప్రవాహం పెరిగి రెండు గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో స్థానికులు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరద ప్రవాహం తగ్గే వరకు ప్రజలు రొడ్డాం దాటకుండా రహదారిపై గ్రామ పంచా యతీ ట్రాక్టర్ ను రోడ్డుకు అడ్డంగా పెట్టారు స్థానికులు ప్రజలు గాని రొడ్డాం దాటేందుకు ప్రజలు ప్రయ త్నించకుండా ప్రత్యా మ్నాయ మార్గాలను ఎంచు కోవాలని గ్రామ సర్పంచ్, పోలీసులు సూచిస్తున్నారు.

ధర్మారం మండలంలో వరద ప్రాంతాలను పరిశీలించిన సీఐ

ధర్మారం, జులై 30 : (ప్రజా కలం ప్రతినిధి) పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని నంది మేడారం ఏడు పంపుల వద్ద వరద ఉధృతిని పరిశీలించిన పెద్దపల్లి సీఐ కె ప్రవీణ్ కుమార్ ధర్మారం మండలం లో వివిధ గ్రామాల లో వరద ప్రాంతాలను పర్యటించి అక్కడ గల వాగులు, కల్వర్టులు, మేడారం లోని ఏడూ పంపుల వద్దకు వెళ్లి వరద వృధృతిని పరిశీ లించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ధర్మారం ఎస్సై ఏం ప్రవీణ్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొ న్నారు. ధర్మారం పోలిసు వారి హెచ్చరిక ప్రజలకు తెలియజేయునది ఎమ నగా వర్షాలు విపరీతంగా పడుతుండడం వలన వాహన దారులు జాగ్రత్తగా వెళ్ళగలరు, వాగులు కల్వర్టులు, రొడ్డాం లు దాటే వారు జాగ్రత్తగా వరద ప్రవాహం చూసుకుని దాటగలరు చేపలు పట్టడానికి ఎవరు వెళ్ళకూడదు, కరెంట్ పోల్స్ కి దగ్గర ఉండడం వాటిని తాకడం చేయ రాదు, పురాతన మైన ఇల్లు ఉన్నవారు జాగ్రత్తగా ఉండగలరు. మీకు ఎలాంటి అత్యవసరం వచ్చిన కూడా డయల్ 100/112 కి కాల్ చేయగలరని ధర్మారం ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు.

సదర్ మాట్ బ్యారేజ్ పరిశీలించిన జగిత్యాల జిల్లా కలెక్టర్

ఇబ్రహీంపట్నం జూలై 30(ప్రజా కలం ప్రతినిధి)
ఇబ్రహీంపట్నం మండలంలోని సదర్ మాట్ బ్యారేజ్ ని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఎస్పి అశోక్ కుమార్ సందర్శించారు బ్యారేజ్ వరద నీటి ప్రవాహం పెరగడంతో అధికారుల సమక్షంలో మూడు గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు నీటి ప్రవాహం బ్యాచ్ భద్రత పరిసరాల ప్రాంతాలను పరిస్థితి కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు పరిస్థితులను వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబదిత అధికారులు పాల్గొన్నారు.

విజయాన్ని శాసించే సెటిలర్ల ఓటు

హైదరాబాద్ : హైదరాబాద్ రాజకీయాలు మళ్లీ ఒక ఆసక్తికర మారాయి. రోడ్లు, డ్రైనేజీలు, ట్రాఫిక్, మూసీ ప్రక్షాళన, చెరువుల ఆక్రమణలు వంటి పట్టణ సమస్యలపై జరగాల్సిన చర్చ నెమ్మదిగా ఐడెంటిటీ పాలిటిక్స్ వైపు మళ్లుతోందా? ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలు చూస్తే అలాంటి సంకేతాలే కనిపిస్తున్నాయి. అమీర్‌పేట చౌరస్తాలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు చుట్టూ సాగిన చర్చ, తెలంగాణ రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ నాగేశ్వర్ – ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మధ్య జరిగిన మాటల యుద్ధం, సోషల్ మీడియాలో మళ్లీ తెరపైకి వచ్చిన తెలంగాణ–ఆంధ్ర భావోద్వేగాలు... ఇవన్నీ చూడటానికి విడివిడిగా కనిపించినా, ఎన్నికల కోనంలో చూస్తే ఒక పెద్ద రాజకీయ వ్యూహంలో భాగమే అని అనిపిస్తోంది. ఎన్నికలు ఇంకా అధికారికంగా ప్రకటించకపోయినా, రాజకీయ పార్టీలు ఇప్పటికే హైదరాబాద్ ఓటరు మనస్తత్వాన్ని అంచనా వేసే పనిలో పడ్డాయనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల తర్వాత అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే పోరు ఉఊఓఅ ఎన్నికలే. రాష్ట్ర జనాభాలో కీలక భాగం హైదరాబాద్‌లో నివసిస్తోంది. రాష్ట్ర ఆదాయంలోనూ, రాజకీయ ప్రభావంలోనూ, మీడియా దృష్టిలోనూ హైదరాబాద్‌కు ప్రత్యేక స్థానం హైదరాబాద్‌ను గెలుచుకోవడం అంటే కేవలం కార్పొరేషన్‌ను గెలుచుకోవడం కాదు. అది ఓ పొలిటికల్ నరేటివ్ ను సృష్టించడం. అందుకే కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మూడు పార్టీలూ ఉఊఓఅని ప్రతిష్ఠాత్మక పోరుగా చూస్తున్నాయి.తంలో టీడీపీ బలంగా ఉన్న గ్రేటర్ హైదరాబాద్, తర్వాత బీఆర్ఎస్‌కు కోటగా మారింది. అదే జీహెచ్ఎంసీ ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వారికి అనుకూలంగా మారింది. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే అందుకు నిదర్శనం. మరోవైపు బీజేపీ నగరంలో తన బలాన్ని క్రమంగా పెంచుకోవాలని చూస్తోంది. ఈ నేపథ్యంలో ప్రతి అంశం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంటోందితెలంగాణ ఉద్యమ కాలంలో తరచుగా వినిపించిన ''తెలంగాణ సాంస్కృతిక అస్తిత్వం" వాదనకు ఎదురుగా "తెలుగు జాతిఉమ్మడి వారసత్వం" అనే వాదన మళ్లీ వినిపించింది. ఎన్టీఆర్ కేవలం ఆంధ్రప్రదేశ్ నాయకుడా? లేక మొత్తం తెలుగు జాతికి చెందిన నేతా? అనే చర్చలు కూడా జరిగాయి. తెలంగాణలో ఆంధ్ర పార్టీ నాయకుడి విగ్రహ మెందుకని పాశం యాదగిరి లాంటి ఉద్యమకారులు బహిరంగంగా చేసిన వ్యాఖ్యలు తీవ్రచర్చకు దారి తీసింది. వాస్తవానికి ఎన్టీఆర్ ను తెలంగాణ బీజేపీ, కాంగ్రెస్, బీఆరెస్ ఎవరూ బహిరంగంగా ఓన్చేసుకోలేని పరిస్థితి. రేవంత్ మాత్రం తన ఓపెన్ గా తీసుకున్న నిర్ణయం ఇక్కడి సెటిలర్ ఓటర్లకు నచ్చుతుంది. అదే సమయంలో వ్యతిరేకులనూ ఆకట్టుకునే ప్రయత్నాలు ఇతర పార్టీలు చేయొచ్చు. ఇటీవల ప్రొఫెసర్ నాగేశ్వర్ మరియు పవన్ కళ్యాణ్ మధ్య జరిగిన వివాదం కూడా తెలంగాణ–ఆంధ్ర చర్చను మరోసారి తెరమీదకు తెచ్చింది. తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మందుల సామేలు.. అనిరుధ్ రెడ్డిలు చేసిన వ్యాఖ్యలు, జనసేన అభిమానులు ప్రెస్ క్లబ్ లో చేసిన ప్రకటనలు పరిస్థితిని కాస్త ఉద్రిక్తంగానే మార్చాయి. కొందరు దీనిని తెలంగాణ మేధావి వర్గం వర్సెస్ ఆంధ్ర రాజకీయ ప్రభావం కోణంలో చూడగా, మరికొందరు పత్రికా స్వేచ్ఛ వర్సెస్ ఫ్యాన్ ఫేర్ అనే కోణంలో విశ్లేషించారు. ఈ వివాదం కొన్ని రోజులుగా సోషల్ మీడియా అజెండాను పూర్తిగా ఆక్రమించింది. ముఖ్యంగా యువతలో, రాజకీయంగా చురుకుగా ఉండే వర్గాల్లో ఈ చర్చ బలంగా సాగుతోంది. తెలంగాణ ఆవిర్భావం తొలుత ఊహించినంత వైరం ఏమీ ఏర్పడలేదు పైగా ఏపీ పెట్టుబడిదారులు మాకు ముఖ్యం అనికేసీఆర్ స్వయంగా ప్రకచించారు కూడా . తర్వాత క్రమంగా అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగాలు, పెట్టుబడులు వంటి అంశాలు ప్రధాన చర్చగా మారాయి. కానీ ఇటీవల కొన్ని పరిణామాలు చూస్తే మళ్లీ ప్రాంతీయ సెంటిమెంటు ప్రధానాంశం కాబోతోందా అనికూడా అనిపించకమానదు. సోషల్ మీడియాలో తెలంగాణ వాదులు, ఆంధ్ర వాదులు అంటూ ఓపెన్ కాలింగ్ మొదలైంది. దాంతో ఇది ఎన్నికల ముందు సహజ రాజకీయ ప్రక్రియేనా? లేక పార్టీల వ్యూహాత్మక ప్రచారంలో భాగమా? అనుమానం కలగక మానదు. హైదరాబాద్ రాజకీయాల్లో "సెట్లర్ ఓటు" అనే పదం కొత్తది కాదు. ముఖ్యంగా కోస్తా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల నుంచి వచ్చి హైదరాబాద్‌లో స్థిరపడిన లక్షలాది మంది ఓటర్లు నగర ఎన్నికల్లో ప్రభావం చూపే స్థాయిలో ఉన్నారు. ఈ వర్గం ఎటు మొగ్గుచూపితే అటే సీట్లు గెలుస్తారనేది గణాంకాలు చెప్తున్నాయి. ఐతే వీరు తెలంగాణలో అధికారంలో ఉన్న పార్టీవైపే మొగ్గుచూపుతారు అనే మరో విశ్లేషణ కూడా సాగుతోంది. 2009లో కాంగ్రెస్, 2018లో, 2023లో బీఆరెస్, ఇప్పుడు కాంగ్రెస్ వైపు హైదరాబాద్ ఓటరు మొగ్గుచూపడం ఆసక్తికర పరిణామం. అందుకే ఈ వర్గాన్ని ఆకర్షించగలిగితే నగరంలోని అనేక డివిజన్లలో రాజకీయ సమీకరణాలు మారిపోతాయి. అందుకే ప్రతి పార్టీ ఈ వర్గాన్ని దూరం చేసుకునే ధైర్యం చేయదు.మరోవైపు తెలంగాణ ఉద్యమం ద్వారా రాజకీయంగా చైతన్యం పొందిన వర్గాలు ఇప్పటికీ ఉన్నాయి. తెలంగాణ ఆత్మగౌరవం, తెలంగాణ సంస్కృతి, తెలంగాణ చరిత్ర వంటి అంశాలను ప్రాధాన్యంగా చూసే ఓటర్లు కూడా నగరంలో ఉన్నారు. సెట్లర్లు అంటే కేవలం ఏపీ నుంచి వచ్చి స్థిరపడిన వారు మాత్రమే కాదు.. తెలంగాణ జిల్లాలనుంచి వచ్చిన వాళ్ళకూ ఇక్కడ గణనీయ ఓట్లున్నాయి. అందువల్ల ఉఊఓఅ ఎన్నికల్లో కేవలం సెట్లర్ ఓటు మాత్రమే కాదు, తెలంగాణ గుర్తింపు ఓటు కూడా కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది.అధికార పార్టీగా కాంగ్రెస్ నగర అభివృద్ధిని ప్రధాన అజెండాగా తీసుకెళ్లే అవకాశం ఉంది. అదే సమయంలో సెట్లర్ వర్గాలకు దూరం కాదనే సంకేతాలను కూడా పంపే ప్రయత్నం చేయవచ్చు. అందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన బలం.. రేవంత్ కి ఉన్న తెలుగుదేశం నేపథ్యం, వ్యక్తిగత సంబంధాలు ఆ పార్టీకి బలం కానున్నాయి. బీజేపీ ఇప్పటికే నగరంలో బలమైన పట్టు సాధిస్తోంది.. హిందుత్వం, జాతీయతతో పాటు పవన్ కళ్యాణ్ చరిష్మా, తెలుగుదేశం పొత్తును అందుకు అనుకూలంగా వాడుకోబోతోంది. ప్రధాని ఇటీవలి హైదరాబాద్ పర్యటనలో చంద్రబాబు, పవన్ ల ఇంటికి వెళ్లడం, ప్రస్తుత తెలంగాణ – ఆంధ్ర సెంటిమెంటు ద్వారా బీఆరెస్ వ్యతిరేక వర్గాలను ఆకట్టుకునే వ్యూహంలో ఆపార్టీ వుండి. బీఆర్ఎస్‌కు తెలంగాణ గుర్తింపు రాజకీయాలే సహజ బలం. తెలంగాణ ఉద్యమ వారసత్వాన్ని మళ్లీ ప్రజలకు గుర్తు చేస్తూ స్థానిక భావోద్వేగాలను తిరిగి చైతన్యపరిచే ప్రయత్నం చేసే అవకాశం ఉంది. అదే సమయంలో సెటిలర్లకు తాము వ్యతిరేకం కాదు అని చెప్పుకునే విషయంలో మాత్రం వారికి కత్తిమీద సాముగానే కనిపిస్తోంది. సెట్లర్ల ఓటు రేవంత్ – ఔఅం కూటమి మధ్య చీలితే ఏదైనా లాభం వస్తుందేమో అనే ఆశల్లో కూడా ఆ పార్టీ ఉంది. రాబోయే ఉఊఓఅ ఎన్నికల్లో అసలు నరేటివ్ దేనిపై అన్న స్పష్టత మాత్రం ఇంకా రాలేదు.. మూసీ ప్రక్షాళన పై అభ్యంతరాలు, హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యలు, వరదల నిర్వహణపై జరుగుతుందా? లేక తెలంగాణ అస్తిత్వం, ప్రాంతీయ భావోద్వేగాలపై జరుగుతుందా? అనేది తేలే కీలక దశలో మనమున్నాం. ఇప్పటివరకు జరిగిన పరిణామాలు చూస్తే రెండు అంశాలూ సమాంతరంగా నడుస్తున్నట్లు కనిపిస్తున్నాయి.ఉఊఓఅ ఎన్నికలు అధికారికంగా ఇంకా ప్రకటించకపోయినా ఔఖీ విగ్రహం వివాదంపవన్కళ్యాణ్–నాగేశ్వర్ ఎపిసోడ్, సోషల్ మీడియాలో మళ్లీ వినిపిస్తున్న తెలంగాణ–ఆంధ్ర వాదనలు... ఇవన్నీ ఎన్నికల అజెండాను ప్రభావితం చేసే అంశాలుగా మారే అవకాశం ఉంది.

సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో పాటు

ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా కల్పించేలా చర్యలు

చామవరంలో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

కాకినాడ : తుని నియోజకవర్గం చామవరంలో పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ జూన్ 4వ తేదీ చరిత్రలో నిలిచిపోయే రోజు. రాష్ట్రంలో విధ్వంసక పాలకుల నుంచి విముక్తి కలిగిన రోజ అది. కూటమిగా మీ అందరి మద్దతుతో అధికారం చేపట్టిన రోజు. గత పాలన అంతా విధ్వంసకర పాలన, బహిరంగంగా నవ్వాలనుకున్నా ప్రజలంతా భయపడే పరిస్థితి. ప్రజలు సమావేశాల నుంచి వెళ్లి పోకుండా కందకాలు తవ్వి, ఫెన్సింగ్లు వేసి మరీ సమావేశాలు నిర్వహించే పరిస్థితి ఉండేది. మన ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజు నుంచి పేదల కోసం పనిచేస్తున్నాం. దానికి నిదర్శనమే పింఛన్ల పెంపు. పేదరికం లేని సమాజం చూడాలనేది నా కల. పేదల కనీస అవసరాలు తీర్చాలని నేను ఎప్పుడూ భావిస్తాను. రూ.10 లక్షల కోట్ల అప్పులు, బకాయిలు ఉన్నా... తొలి నెల నుంచే పింఛన్లు పెంచి ఇచ్చాను. పెన్షన్లు ఒకేసారి రూ.1,000 పెంచి రూ.4 వేలు చేశాం. దివ్యాంగులకు రూ.6,000 చేశాం. ఆరోగ్య పెన్షన్లు రూ.10 వేలకు, రూ.15 వేలకు పెంచాం. 2024 జూలై నుంచి ఇప్పటివరకు మొత్తం రూ.65,887 కోట్లు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల రూపంలో అందించామని అన్నారు.ఏడాదికి దాదాపు రూ.32 వేల కోట్లు ఈ ఒక్క పథకానికే ఖర్చు పెడుతున్నాం. దేశంలోని మరే రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో, ఇంత ఎక్కువ మందికి పింఛన్లు ఇవ్వడం లేదు. బటన్ నొక్కితే పైశాచిక ఆనందం ఉంటుంది తప్ప ప్రజలను కలిసి వారి కష్ట సుఖాలు తెలుసుకునే పరిస్థితి ఉండదు. అందుకే ప్రతీ నెలా 1 తేదీన ప్రజలను నేరుగా కలుసుకుని పెన్షన్లు అందిస్తున్నాం. ఈ నెలలో రాష్ట్రంలో 62.34 లక్షల మందికి, రూ.2,729 కోట్లు పెన్షన్ల రూపంలో పంపిణీ చేస్తున్నాం. ఒకటీ రెండు నెలల పాటు ఏ కారణం చేత అయినా పెన్షన్లు తీసుకోకపోయినా మూడో నెల అన్నీ కలిపి ఇస్తున్నాం. ఈనెల కొత్తగా మరో 5,606 మందికి రూ.2.24 కోట్లు స్పౌజ్ పెన్షన్ల కోసం మంజూరు చేశాం. రాష్ట్రంలో చాలా మంది పేద కుటుంబాలకు 2 నుంచి 4 సంక్షేమ పథకాలు అందుతోన్నాయి. తల్లికి వందనం, స్త్రీశక్తి, అన్నదాత సుఖీభవ, ఆటోడ్రైవర్ సేవలో, మత్స్యకారుల సేవలో ఇలా వేర్వేరు పథకాలు వస్తున్నాయని అన్నారు.దివ్యాంగశక్తి పేరిట దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు, పవర్ లూమ్కు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందిస్తున్నాం. ఈ పథకాలన్నీ పేదల జీవన ప్రమాణాలు పెంచాలన్నదే కూటమి ప్రజాప్రభుత్వ లక్ష్యం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా కల్పించేలా చర్యలు చేపట్టాం. 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. వాటిద్వారా 23 లక్షల ఉద్యోగాలు కూడా మన యువతకు వస్తాయి. మన రాష్ట్ర యువత ఎవరూ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రణాళికలు చేస్తున్నాం. కాకినాడ సమీపంలో గ్రీన్ అమ్మోనియో రూ.80 వేల కోట్లతో పరిశ్రమ ఏర్పాటు చేస్తోంది. తుని పక్కనే అనకాపల్లి వద్ద ఆర్సెలార్ మిట్టల్ ఓ స్టీల్ సిటీని ఏర్పాటు చేస్తోంది. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వస్తోంది. మన యువత ఈ అవకాశాలను వినియోగించుకోవాలని కోరుతున్నాం. పీఎం సేతు కింద యువతకు స్కిల్ డెవలప్మెంట్ చేస్తున్నాం. ఏడాదికి 25 వేల మంది యువతకు శిక్షణను పీఎం సేతు కింద ఇస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్ కేంద్ర సహకారంతో తిరిగి పునరుద్ధరించాం. అలాగే విశాఖ రైల్వే జోన్ కల కూడా సాకారమైందని అన్నారు.

విశాఖలో ఎయిర్ ట్రంక్ క్యాంపస్ ఏర్పాటు చేయండి

ఎయిర్ ట్రంక్ సీఈవో రాబిన్ ఖుదాతో మంత్రి నారా లోకేష్ భేటీ

ముంబయి: ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో డేటా సెంటర్లను నిర్వహిస్తున్న ప్రఖ్యాత హైపర్ స్కేల్ డేటా సంస్థ ఎయిర్ ట్రంక్ సీఈవో రాబిన్ ఖుదాతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముంబాయిలో సమావేశమయ్యారు. ఆసియా పసిఫిక్, మిడిల్ ఈస్ట్, ఆస్ట్రేలియా, జపాన్, మలేషియా, హాంకాంగ్, సింగపూర్ లలో ఎయిర్ ట్రంక్ భారీ డేటా సెంటర్లను నిర్మించి నిర్వహిస్తోంది. ఈ భేటీలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ...ఏఐ, డేటా హైపర్‌స్కేల్ హబ్‌గా వైజాగ్ ఆవిర్భవిస్తోంది. గూగుల్ ఏఐ హబ్, రిలయన్స్ ఏఐ డేటా సెంటర్, అదానీకనెక్స్ ఇతర ప్రధాన ప్రాజెక్టులు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయి. డేటా సెంటర్ల ఏర్పాటుకు అన్నివిధాలా అనుకూలతలు కలిగిన విశాఖపట్నం డేటా సెంటర్ హబ్ గా వేగంగా అభివృద్ధి చెందుతోంది. విశాఖ నగరంలో 6 గిగావాట్ల డేటా సెంటర్లను ఏర్పాటుచేయాలన్నది మా లక్ష్యం. మల్టీ–గిగావాట్ ఏఐ మౌలిక సదుపాయాలు, సంపూర్ణ ఎకోసిస్టమ్ అభివృద్ధిపై మేం దృష్టిసారించాం. ఎయిర్ ట్రంక్ ఫ్యూచర్ క్యాంపస్ ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. భారతదేశంలో మరే ఇతర ప్రాంతాల్లో లేని కనెక్టివిటీ, మౌలిక సదుపాయాలు మావద్ద అందుబాటులో ఉన్నాయి. డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్ కోసం రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు కూడా సిద్ధమవుతున్నాయి. ఏపీలో ఎయిర్ ట్రంక్ పెట్టుబడులు పెట్టాల్సిందిగా మంత్రి లోకేష్ కోరారు. ఎయిర్‌ట్రంక్‌తో సంబంధాలను పునరుద్ధరణ, భారతదేశంలో తదుపరి దశ విస్తరణ, హైపర్‌స్కేల్ మౌలిక సదుపాయాలు, ఆంధ్రప్రదేశ్‌ను ఒక ప్రాధాన్య గమ్యస్థానంగా నిలిపే అంశంపై మంత్రి లోకేష్ చర్చించారు. రాబిన్ ఖుదా స్పందిస్తూ... ఎయిర్‌ట్రంక్ ఇండియా ప్రణాళికలు, మినా క్లౌడ్‌ఇన్‌ఫ్రాను స్వాధీనం చేసుకున్న తర్వాత దాని ఏకీకరణ, భారతదేశంలో ప్రణాళికాబద్ధమైన పెట్టుబడులు, విస్తరణ రోడ్‌మ్యాప్, కీలక కస్టమర్ సేవలు, హైపర్‌స్కేలర్ అవసరాలపై చర్చించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలు పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.భారతదేశంలో అగ్రగామి ఏఐ, హైపర్ స్కేల్ డేటా సెంటర్ హబ్ గా అవతరించాలన్న ఆంధ్రప్రదేశ్ దార్శనికతపై గత ఏడాది అక్టోబర్ లో మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా తొలిసారి రాబిన్ ఖుదాతో అక్కడ సమావేశమయ్యారు. ఆ తర్వాత భారతదేశంలో విస్తరణ గురించి ఎయిర్ ట్రంక్ బృందం ఆంధ్రప్రదేశ్ ఉన్నతాధికారులతో పలుమార్లు చర్చలు జరిపింది. భారతదేశంలో ఒక ప్లాట్ ఫాం ఏర్పాటుచేశాక విస్తరణపై నిర్ణయం తీసుకుంటామని ఎయిర్ ట్రంక్ బృందం తెలిపింది. ఏప్రిల్ 2026లో ఎయిర్‌ట్రంక్ అధికారికంగా భారతదేశంలోకి ప్రవేశించింది. ముంబయి, చెన్నై, హైదరాబాద్‌లలో ప్రాజెక్టులు కలిగి, సుమారు 600 మెగావాట్ల సామర్థ్యంతో ప్రణాళికాబద్ధమైన పైప్‌లైన్‌తోపాటు, బ్లాక్‌స్టోన్ మద్దతు గల డేటా సెంటర్ ప్లాట్‌ఫామ్ లుమినా క్లౌడ్‌ఇన్‌ఫ్రాను ఎయిర్ ట్రంక్ టేకోవర్ చేసింది. ఈ స్వాధీనం ఎయిర్‌ట్రంక్‌కు తక్షణ కార్యకలాపాల స్థావరాన్ని అందిస్తుంది. ఎయిర్ ట్రంక్ ఆసియా పసిఫిక్ వ్యూహంలో భాగంగా భారతదేశాన్ని ఒక ప్రధాన వృద్ధి మార్కెట్‌గా ఆ సంస్థ గుర్తించింది. ఎయిర్‌ట్రంక్‌తో సంబంధాలను పునరుద్ధరణ, భారతదేశంలో తదుపరి దశ విస్తరణ, హైపర్‌స్కేల్ మౌలిక సదుపాయాలు, ఆంధ్రప్రదేశ్‌ను ఒక ప్రాధాన్య గమ్యస్థానంగా నిలిపే అంశంపై మంత్రి లోకేష్... రాబిన్ ఖుదాతో చర్చించారు. ఎయిర్ ట్రంక్ ఆసియా పసిఫిక్ వ్యూహంలో భాగంగా భారతదేశాన్ని ఒక ప్రధాన వృద్ధి మార్కెట్‌గా ఆ సంస్థ గుర్తించింది.

టిమ్స్ మార్చురీ తరలించాలి

పలు కాలనీల ప్రజల ఆందోళన

దుర్వాసనలు, అంబులెన్స్ శబ్దాలు, ప్రజారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది

ప్రజల మానసిక ప్రశాంతతకు భంగం కలుగుతుంది

ఆసుపత్రి సేవలకు వ్యతిరేకం కాదు,స్థానికుల ఇబ్బంది కలుగద్దు

మార్చురీ సమీపంలో ప్రభుత్వ స్కూల్స్, కాలేజీ ఆరోగ్య కేంద్రం,ప్రభుత్వ కార్యాలయాలు

దుర్వాసనలు, అంబులెన్స్ శబ్దాలు, ప్రజారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది

ప్రజల మానసిక ప్రశాంతతకు భంగం కలుగుతుంది

ఆసుపత్రి సేవలకు వ్యతిరేకం కాదు,స్థానికుల ఇబ్బంది కలుగద్దు

సీఎం రేవంత్ రెడ్డి, ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనర్సింహకు కాలనీ వాసుల విజ్ఞప్తి



హైదరాబాద్ : సనత్ నగర్ టిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో శవాలను భద్రపరిచే మార్చురీని తరలించాలని పలు కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.సనత్ నగర్ టీమ్స్ ఆస్పత్రి లో నిర్మించిన శవాలను భద్రపరిచే మార్చురీని వెంగళరావునగర్ కాలనీ ప్రధాన రోడ్డును ఆనుకొని నిర్మించారు,మార్చురీ చుట్టుపక్కల సిద్ధార్థ నగర్ మధుర నగర్,కళ్యాణ్ నగర్ కాలనీలతో పాటు జవహర్ నగర్,వికాస్ పూరి కాలనీలు ఉన్నాయి అంతేకాదు సమీపంలోనే రాష్ట్రస్థాయి మహిళ శిశు సంక్షేమ ఆరోగ్య కేంద్రాలు, డ్రగ్ కంట్రోల్ కార్యాలయం, ప్రభుత్వ,ప్రైవేటు స్కూల్స్ కాలేజీలు ఉన్నాయి.అంతే కాదు వెంగళ్ రావు నగర్ చౌరస్తా నుంచి రాజీవునగర్,మోతినగర్ మీదుగా బోరబండ వరకు ప్రధాన మార్గం,కృష్ణకాంత్ పార్క్ మీదుగా జూబ్లీహిల్స్ వైపు ప్రధాన మార్గం కావడంతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ ప్రాంతంలో ప్రజల జీవనం సాగిస్తారు అలాంటి ప్రదేశంలో శవాలను భద్రపరిచే గది మార్చురిని ఏర్పాటు చేయడం పట్ల కాలనీవాసులతోపాటు వైద్య శాఖలో పనిచేసే ఉద్యోగులు డ్రగ్స్ కంట్రోల్ అధికారులు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రాంతంలో మార్చురీ ఏర్పాటు చేయడం వల్ల చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు పలు సమస్యలు తలెత్తుతాయని ముఖ్యంగా దుర్గంధం,దుర్వాసనతో పాటు రాత్రి పగలు అంబులెన్స్ శబ్దాలు.... చనిపోయిన వారి కుటుంబాల ఆర్తనాధానాలతో ఈ ప్రాంతమంతా భయానకంగా మారుతుందని చుట్టుపక్కల కాలనీలవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వెంగళ్ రావు నగర్ ప్రధాన రహదారి పక్కన, నివాస ప్రాంతానికి సమీపంలో మార్చురీ ఏర్పాటు చేయడం వల్ల స్థానిక ప్రజలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలోనే ఇతర ఖాళీ స్థలాలు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రజలు అధికంగా నివసిస్తున్న ప్రాంతానికి ఆనుకుని మార్చురీ నిర్మాణాన్ని చేపట్టడం సరికాదని కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు అంటున్నారు.ఈ అంశంపై గత కొన్ని నెలలుగా ఆసుపత్రి అధికారులు, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు సమస్య పరిష్కారానికి స్పష్టమైన చర్యలు కనిపించలేదని కాలనీ ప్రతినిధులు తెలిపారు. మృతదేహాల రవాణా వాహనాల రాకపోకలు, ప్రజారోగ్య సమస్యలు, మానసిక ఇబ్బందులు తలెత్తే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని మార్చురీని ఆసుపత్రి ప్రాంగణంలోనే ప్రజలకు ఇబ్బంది కలగని అనువైన ప్రాంతానికి తరలించాలని కోరుతున్నారు. ఆసుపత్రి సేవలను లేదా వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధిని తాము వ్యతిరేకించడం లేదని, ప్రజల జీవన నాణ్యతకు భంగం కలగకుండా ప్రత్యామ్నాయ స్థలాన్ని ఎంపిక చేయాలని మాత్రమే కోరుతున్నామని స్థానికులు అంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనర్సింహ,వైద్య శాఖ ఉన్నతాధికారులు జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని పలు కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇక్కడి నుండి శవాలను భద్రపరిచే మార్చురిని చేస్తామని కాలనీలో సంక్షేమ సంఘాల ప్రతినిధులు హెచ్చరిస్తున్నారు.

వ్యసనాల బారిన పడితే జీవితం సర్వనాశనమే

విజయనగరం డీఎస్పీ రాఘవులు

విజయనగరం : వ్యసనాల బారిన పడి యువత తమ జీవితా లను నాశనం చేసుకోవద్దని విజయనగరం డీఎస్పీ ఎస్.రాఘవులు పిలుపునిచ్చారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విజయనగరంలోని కంటోన్మెంట్ ప్రాంతంలో ఉన్న ఈశ్వరీయ బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బైక్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు, డ్రగ్స్, గంజాయి వినియోగంతో కుటుంబాలు, వ్యక్తిగత జీవితాలు సర్వనాశనం అవుతున్నాయన్నారు. మత్తు పదార్థాల వినియోగంపై యువతకు అవగాహన కలిగించడానికి బ్రహ్మకుమారీస్ చేస్తున్న ఈ ర్యాలీ అభినందనీయమన్నారు.

కుట్రలు, అసత్య ప్రచారం..

గొడ్డలి పార్టీ డీఎన్ఏలోనే ఉంది



అమరావతి : నంద్యాలలో వైఎస్ విగ్రహం విధ్వంసం ఘటనపై మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందించారు. మీడియాతో మాట్లాడుతూ.. నంద్యాలలో వైఎస్ విగ్రహం తలకాయను గొడ్డలి పార్టీకార్యకర్త జంబులయ్యతో తీయించి.. దాన్ని టీడీపీ మీద నెట్టే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. జంబులయ్య భార్యకు మెప్మాలో గత ప్రభుత్వంలో ఉద్యోగం ఇచ్చారని... నాటి వైసీపీ ఎమ్మెల్యేనే ఆ ఉద్యోగం ఇప్పించారని తెలిపారు. మనుషుల తలకాయలే తీసిన గొడ్డలి పార్టీ నేతలకు.. విగ్రహాల తలలు తీయడం ఓ లెక్క కాదన్నారు. విగ్రహం తలకాయను గొడ్డలి పార్టీ నేతలే తీయించడం.. మళ్లీ ధర్నాలు చేయడం ఆ పార్టీకే చెల్లిందంటూ దుయ్యబట్టారు. శవం, సింపతీ, స్టాట్యూ అనేది గొడ్డలి పార్టీ విధానమంటూ వ్యాఖ్యానించారు. వైఎస్ మరణంతో రాష్ట్ర వ్యాప్తంగా విగ్రహాలు పెట్టి రాజకీయం చేశారని.. ఇప్పుడు అదే విగ్రహాలను విధ్వంసం చేసి రాజకీయం చేస్తున్నారని మంత్రి విమర్శించారు. గతంలోనూ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి తెలుగుదేశం పార్టీపై నెపం నెట్టే ప్రయత్నం చేశారన్నారు. నంద్యాలలో వైఎస్ విగ్రహం విషయంలో కుట్రలు బయటపడ్డాయి కాబట్టి... సాక్షిలో పెద్దగా కవరేజ్ ఇవ్వలేదని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందకూడదని గొడ్డలి పార్టీ లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపించారు. పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తుంటే.. డీఎస్సీలో తప్పిదాలు జరిగాయని ఆరోపణలు గుప్పించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతి వ్యవహారాలు బయటపడుతుండడంతో డైవర్షన్ రాజకీయాలకు పాల్పడే కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఏడాది క్రితం జరిగిన డీఎస్సీ నిర్వహణకు సంబంధించి ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కుట్రలు పన్నడం, అసత్య ప్రచారం చేయడం గొడ్డలి పార్టీ డీఎన్ఏలోనే ఉందంటూ వ్యాఖ్యానించారు. జెన్–జీ, జెన్–అల్ఫా భవితకు అవసరమైన అభివృద్ధి చర్యలు చేపడుతున్నామని అనగాని తెలిపారు. ఎన్నో పెట్టుబడులు వస్తున్నాయని... ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. రాష్ట్ర ముఖచిత్రం మారుతోందని.. దీన్ని చూసి గొడ్డలి పార్టీ ఓర్వలేకపోతోందని విమర్శించారు. రాష్ట్రం అగ్రస్థానంలోకి వెళ్తున్నప్పుడు... అనిశ్చితి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ల్యాండ్ స్కాం.. లిక్కర్ స్కాంలు బయటకొస్తుంటే గొడ్డలి పార్టీలో వణుకు పుడుతోందన్నారు. తానిచ్చే బిర్యానికి కార్యకర్తలు ఎదురు చూస్తూ ఉండాలనే ఆలోచన గొడ్డలి పార్టీ నాయకుడిదంటూ దుయ్యబట్టారు. ప్రజలు చక్కటి ఉపాధి, ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకుని మెరుగైన జీవితాన్ని పొందాలనేది తమ నాయకుడి ఆలోచన అని తెలిపారు. ఓ డీఎస్సీని అద్భుతంగా నిర్వహించి.. మళ్లీ ఇంకో డీఎస్సీని నిర్వహించుకునేందుకు సిద్ధమవుతుంటే..

డీఎస్సీ వార్ - వైసీపీ వర్సెస్ లోకేష్..

విజయవాడ : ఆంధ్రప్రదేశ్‌లో మెగా డీఎస్సీ-2025 నియామకాల చుట్టూ ఇప్పుడు రాజకీయ యుద్ధం ముదిరింది. వైఎస్సార్‌సీపీ ఈ ప్రక్రియలో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపిస్తుండగా, ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ ఆరోపణలను తోసిపుచ్చుతూ ఎదురుదాడికి దిగారు. అయితే ఎదురుదాడి కాదని వైసీపీ చేస్తున్న ఆరోపణలకు క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం కనిపిస్తోంది. ఏపీలో ఉపాధ్యాయ నియామకాల కోసం నిర్వహించిన మెగా డీఎస్సీ ఒక మెగా స్కామ్ అని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీ, మెరిట్ జాబితాలో అక్రమాలు, స్పోర్ట్స్ కోటా కింద పోస్టుల విక్రయం వంటివి జరిగాయని ఆయన వాదిస్తున్నారు. ముఖ్యంగా ఎస్సీఈఆర్టీ లో పనిచేసిన ఒక అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి స్టేట్ టాపర్‌గా రావడం వెనుక లోతైన కుట్ర ఉందని, దీనిపై సిట్టింగ్ జడ్జితో లేదా సీబీఐతో విచారణ జరిపించాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.వైసీపీ ఆరోపణలను ప్రభుత్వం మంత్రి నారా లోకేష్ తీవ్రంగా ఖండించారు. గత ఐదేళ్ల పాలనలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయని జగన్‌కు, తమను విమర్శించే నైతిక హక్కు లేదని లోకేష్ మండిపడ్డారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో ప్రశ్నపత్రం లీకేజీ అనేది సాంకేతికంగా అసాధ్యమని విద్యాశాఖ వివరణ ఇచ్చింది. సుమారు 16,347 పోస్టులను కేవలం 148 రోజుల్లోనే అత్యంత పారదర్శకంగా భర్తీ చేశామని, నియామక ప్రక్రియపై న్యాయస్థానాలు కూడా క్లీన్ చిట్ ఇచ్చాయని మంత్రి గుర్తు చేశారు. వైసీపీ కోరుతున్నట్లుగా సీబీఐ విచారణ జరిపే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేనట్లు తెలుస్తోంది. పైగా, ప్రభుత్వంపై బురద చల్లేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు పెడతామని విద్యాశాఖ హెచ్చరించింది. అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిపై ఇప్పటికే చర్యలు తీసుకున్నామని, మెరిట్ జాబితాలను ఆన్‌లైన్‌లో అందరికీ అందుబాటులో ఉంచామని అధికారులు స్పష్టం చేశారు. తప్పుడు వార్తలు వ్యాప్తి చేసే సోషల్ మీడియా హ్యాండిల్స్ , మీడియా సంస్థలకు డెఫమేషన్ నోటీసులు ఇస్తామని కూడా ప్రభుత్వం హెచ్చరించింది. ఈ వివాదం ఇప్పుడు నిరుద్యోగ యువతలో చర్చకు దారితీస్తోంది. వైసీపీ తన ఆరోపణల ద్వారా ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచాలని చూస్తుంటే, లోకేష్ మాత్రం జాబ్ క్యాలెండర్ అమలు ద్వారా యువతకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఒక్క అక్రమం జరిగిందని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం అని లోకేష్ సవాల్ విసరడం ద్వారా ప్రభుత్వం తన పారదర్శకతపై నమ్మకంగా ఉన్నట్లు కనిపిస్తోంది. చివరగా చెప్పాలంటే, వైసీపీ ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఉద్యమించాలని చూస్తుంటే.. ప్రభుత్వం మాత్రం రికార్డు స్థాయి సమయంలో నియామకాలు పూర్తి చేశామనే అంశాన్ని తన విజయంగా చెప్పుకుంటోంది. విచారణ సంగతి ఎలా ఉన్నా, ఈ డీఎస్సీ వార్ మాత్రం ఇరు పార్టీల మధ్య యుద్ధాన్ని మరింత వేడెక్కించింది. వైసీపీ బిగ్ ప్లాన్... వస్తే కొండ.. పోతే ఈక.. అన్నట్టు ఆలోచనతో ఉంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. మెగా డీఎస్సీ 2025 పై భారీగానే ప్లాన్ చేసింది ఆ పార్టీ. ఏడాది తరువాత అక్రమాలు జరిగాయి అంటూ ఆరోపణలు చేస్తోంది. కేవలం ఆరోపణలకు మాత్రమే పరిమితం అవుతోంది. ఎక్కడ న్యాయపోరాటం చేయడం లేదు. దీని వెనుక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పక్కా స్కెచ్ అర్థం అవుతోంది. కేవలం రాష్ట్రంలో లక్షలాది ఓట్లను టార్గెట్ చేసుకునే ఈ కొత్త ప్రచారానికి తెర తీసింది. పోతే వేల ఓట్లు.. వస్తే లక్షల కోట్లు అన్నట్టు ఆలోచన చేసింది. గట్టిగానే ప్రణాళిక వేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తోంది. సాక్షి మీడియాలో వ్యతిరేక కథనాలు వడ్డిస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ఒక్క ఉపాధ్యాయ పోస్ట్ కూడా భర్తీ చేయలేదు. కనీసం అటువంటి ఆలోచన చేయలేదు. అధికారంలోకి వస్తే ఏటా మెగా డీఎస్సీ ప్రకటిస్తామని 2019 ఎన్నికల్లో హామీ ఇచ్చారు జగన్. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ శిక్షణ పొందిన లక్షలాదిమంది ఆశగా ఎదురు చూశారు. కానీ వారికి అవకాశం ఇవ్వలేదు జగన్. 2024 ఎన్నికలకు నెల రోజుల ముందు 6100 ఉపాధ్యాయ పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. ఇంతలోనే ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో డీఎస్సీ రద్దయింది. దీంతో లక్షలాదిమందికి ఎదురుచూపులు మిగిలిపోయాయికూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ఫైల్ పై సంతకం చేశారు సీఎం చంద్రబాబు. నారా లోకేష్ నేతృత్వంలో డీఎస్సీ నియామక ప్రక్రియ గడువులోగా పూర్తి చేయగలిగారు. గత ఏడాది ఉపాధ్యాయులను నియమించారు. అయితే కూటమికి అదో ప్లస్ పాయింట్ గా మారింది. ఉపాధ్యాయ వర్గాల్లో కూడా సంతృప్తి కనిపిస్తోంది. అయితే ఇది అంత మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రుచించలేదు. అందుకే కొత్త ప్రణాళిక వేసింది. డీఎస్సీలో అక్రమాలు జరిగాయి అంటూ జగన్మోహన్ రెడ్డి ఆరోపణలు చేయడం ప్రారంభించారు. ఏదైనా నియామక ప్రక్రియ పై ఆరోపణలు వస్తే వెంటనే కోర్టుకు వెళ్లాలి. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అలా చేయలేదు. ఎందుకంటే డీఎస్సీలో ఎటువంటి అక్రమాలు జరగలేదు. ఆ విషయం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కూడా తెలుసు. బాధితుల పక్షాన న్యాయ పోరాటం చేయడం కంటే దీనిని రాజకీయం చేయడానికి ఎక్కువగా వాడుకుంటుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.దాదాపు ఆరు లక్షల మంది డిఎస్సీ పరీక్ష రాశారు. అందులో 16 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. కానీ అభ్యర్థుల్లో ఒక రకమైన గందరగోళం సృష్టించాలన్నది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆలోచన. పోతే 16,000 ఓట్లు.. వస్తే లక్షల ఓట్లు అన్నది ఆ పార్టీ ఆలోచన. ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగానికైనా రిజర్వేషన్లు అమలు చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కూడా తెలుసు. కుల రిజర్వేషన్లతో పాటు దివ్యాంగులకు కొన్ని పోస్టులు కేటాయించాలి. ప్రభుత్వం పూర్తి పారదర్శకంగా అలానే చేసింది. నిన్ననే విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ పూర్తి క్లారిటీ ఇచ్చారు. సుదీర్ఘ వివరణ ఇచ్చారు. సాక్షి మీడియాలో డీఎస్సీ అక్రమాలంటూ వచ్చిన కేస్ స్టడీ పై కూడా స్పష్టతనిచ్చారు. అయితే ఇదంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తెలియనిది కాదు. డీఎస్సీ పై బురద జల్లి ప్రభుత్వానికి క్రెడిట్ రాకుండా చేయాలి. డీఎస్సీలో ఉద్యోగం రాని వారికి అనుమానం పెంచి వారిని తమ వైపునకు తిప్పుకోవాలి. అంతకుమించి ఏమీ కనిపించడం లేదు కూడా ఇందులో.

వాస్తవాలకు దూరంగా నివేదికలు

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారులు ఇస్తున్న క్షేత్ర స్థాయి నివేదికలపై పార్టీ నేతలే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులపై వాస్తవాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు ఉంచడం లేదు. చంద్రబాబు జిల్లా పర్యటనల్లోనూ, ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిపే జిల్లా కలెక్టర్ సమావేశంలోనూ నిజాలను దాచిపెట్టి ఆల్ ఫీల్ గుడ్ అంటూ చెబుతుండటంతో దానిని ఆయన నమ్మేస్తున్నారంటున్నారు. గ్రౌండ్ లెవెల్లో ప్రజలు కూటమి సర్కార్ పట్ల తెలియజేస్తున్న అభిప్రాయాన్ని మాత్రం దాచి పెడుతున్నారు.చంద్రబాబు అయినా, జగన్ అయినా అధికారులపై ఆధారపడక తప్పదు. ఐఏఎస్, ఐపీఎస్ లు పాలనపరంగా కీలకం కావడంతో వారిపై ఆధారపడాల్సి ఉంటుంది. అయితే అదే సమయంలో వాస్తవ విషయాలను, క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందన్న విషయాలను ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించాలి. ఎమ్మెల్యేల పనితీరును కూడా పార్టీ కేంద్ర కార్యాలయం సిబ్బంది నుంచి అడిగి తెలుసుకోవడమేంటని ప్రశ్నిస్తున్నారు. కొందరు సీనియర్ ఎమ్మెల్యేలు టీడీపీలో ఇప్పటికీ ఉన్నారు. గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ధూళిపాళ్ల నరేంద్ర, కళా వెంకట్రావు వంటి వారితో ముఖాముఖి సమావేశమైతే వారు అసలు విషయాలను చెబుతారంటున్నారు.మరొకవైపు జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి తాము క్యాడర్ కు అండగా ఉంటామని చెబుతున్నారు. కానీ అదే సమయంలో వారి నుంచి ఎలాంటి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం లేదు. దీనివల్ల చంద్రబాబుకు తప్పుడు నివేదికలు అందుతున్నాయని సీనియర్ నేతలే వాపోతున్నారు. ముఖ్యమంత్రిగా పాలనలో తలమునకలై ఉండవచ్చు. కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి వేగంగా తీసుకెళుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం అంత బాగా లేదని, సంక్షేమ పథకాలు కొందరు అర్హులకు కూడా అందకపోవడాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదని అంటున్నారు. మొత్తం మీద చంద్రబాబు తన పాలనలో ఏం జరుగుతుందన్న విషయాన్ని నేతల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

రాపాక, ఆమంచి దారెటు...

రాజమండ్రి : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పార్టీలు మారడం కొత్త విషయం కాదు. పరిస్థితులకు అనుగుణంగా నాయకులు తమ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించుకుంటూ ఉంటారు. అయితే కొందరు నేతల విషయంలో ప్రస్తుతం వారు ఏ పార్టీలో ఉన్నారనే సందేహమే రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది. ముఖ్యంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, ఉమ్మడి ప్రకాశం జిల్లాలకు చెందిన ఇద్దరు ప్రముఖ నాయకుల రాజకీయ ప్రయాణం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.రాజోలు నియోజకవర్గానికి చెందిన రాపాక వరప్రసాద్ రాజకీయ ప్రస్థానం గత కొన్నేళ్లుగా అనేక మలుపులు తిరిగింది. 2019 ఎన్నికల్లో జనసేన తరఫున పోటీ చేసి విజయం సాధించిన ఏకైక అభ్యర్థిగా ఆయన గుర్తింపు పొందారు. ఆ ఎన్నికల్లో జనసేనకు పెద్దగా విజయాలు రాకపోయినా, రాపాక మాత్రం తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. అయితే ఎన్నికల తర్వాత రాజకీయ పరిస్థితులు మారడంతో ఆయన వైసీపీ కి దగ్గరయ్యారు.కాలక్రమేణా వైసీపీతో ఆయన అనుబంధం మరింత బలపడింది. గత ఎన్నికల్లో పార్టీ అధిష్ఠానం ఆయనకు పార్లమెంట్ టికెట్ కూడా ఇచ్చింది. కానీ రాష్ట్రవ్యాప్తంగా కూటమిప్రభావం ఎక్కువగా ఉండటంతో ఆయనకు ఆశించిన ఫలితం దక్కలేదు. ఎన్నికల తర్వాత వైసీపీ కూడా అధికారాన్ని కోల్పోవడంతో రాపాక రాజకీయ వైఖరిపై మళ్లీ చర్చ మొదలైంది.కొంతకాలంగా ఆయన తిరిగి జనసేనలో చేరే ప్రయత్నాలు చేస్తున్నారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో వినిపించింది. ఈ నేపథ్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా పార్టీని వదిలి వెళ్లిన నాయకుల పునరాగమనంపై పరోక్ష వ్యాఖ్యలు చేశారు. అయితే రాపాక పేరు నేరుగా ప్రస్తావించకపోయినా, ఒకసారి పార్టీని వీడిన వారిని తిరిగి చేర్చుకునే విషయంలో జాగ్రత్తగా వ్యవహరిస్తామని సంకేతాలు ఇచ్చారు. ప్రస్తుతం రాపాక వైసీపీకి దూరంగా ఉంటున్నప్పటికీ, భవిష్యత్తులో ఆయన ఎలాంటి రాజకీయ నిర్ణయం తీసుకుంటారనే ఆసక్తి కొనసాగుతోంది.ఇక చీరాల నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకుడు ఆమంచి కృష్ణమోహన్ పరిస్థితి కూడా దాదాపు ఇదే విధంగా ఉంది. ఒకప్పుడు వైసీపీలో కీలక నేతగా ఉన్న ఆయన, తరువాత కాంగ్రెస్ లో చేరి గత ఎన్నికల్లో పోటీ చేశారు.

అయితే ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆయన రాజకీయ కార్యకలాపాలు గణనీయంగా తగ్గాయి. కాంగ్రెస్ కార్యక్రమాల్లో కూడా పెద్దగా కనిపించకపోవడంతో ఆయన భవిష్యత్తుపై అనేక ఊహాగానాలు మొదలయ్యాయి. తిరిగి వైసీపీలో చేరే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతున్నప్పటికీ, దీనిపై ఆమంచి ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదు. దీంతో ఆయన తదుపరి అడుగు ఏమిటన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తికర అంశంగా మారింది. రాబోయే ఎన్నికలకు ఇంకా సమయం ఉన్న నేపథ్యంలో ఈ ఇద్దరు నాయకులు తమ రాజకీయ భవిష్యత్తును ఎలా మలుచుకుంటారన్నది చూడాల్సి ఉంది. ప్రస్తుతం మాత్రం వారు ఏ రాజకీయ శిబిరానికి పూర్తిగా దగ్గరగా ఉన్నారో స్పష్టత లేకపోవడం చర్చనీయాంశంగా మారింది.

నాగబాబా... లింగమనేని

విజయవాడ : ఏపీలో రాజ్యసభ స్థానాల భర్తీకి నోటిఫికేషన్ వచ్చేసింది. నాలుగు స్థానాలకు ఎన్నిక జరగబోతుంది. ఇవన్నీ కూటమి పార్టీలకు దక్కబోతున్నాయ్. ఐతే పొత్తులో భాగంగా వీటిలో ఒక స్థానాన్ని జనసేనకు కేటాయించారు. దీంతో ఇప్పుడు ఆసక్తికర చర్చ మొదలైంది. జనసేన తరఫున మొదటిసారిగా రాజ్యసభలో అడుగు పెట్టబోయేది ఎవరు.. అవకాశం ఎవరికి దక్కబోతోందనే చర్చ పార్టీలో జరుగుతోంది. జనసేనకు ఇది మొట్టమొదటి స్థానం కావడంతో.. పెద్దల సభకు పవన్ ఎవరిని పంపిస్తారు.. ఎలాంటి సమీకరణాలు లెక్కలోకి తీసుకుంటారనే ఆసక్తి పార్టీ వర్గాలతో పాటు పొలిటికల్ సర్కిల్స్‌లో ఆసక్తికర చర్చ కనిపిస్తోంది.రాజ్యసభ స్థానం విషయంలో పవన్ కల్యాణ్ భారీగా కసరత్తు చేస్తున్నారు. ఇక అటు ఈ ఒక్క స్థానం కోసం ఆశావహులు గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు. ఇక అటు రేసులో కొందరి పేర్లు కీలకంగా వినిపిస్తున్నాయ్. ఆ లిస్టులో మొదటిగా వినిపిస్తున్న పేరు.. లింగమనేని రమేష్. పవన్‌తో పాటు చంద్రబాబు, నాదెండ్ల మనోహర్‌కు ఆయన అత్యంత సన్నిహితులు. పైగా కష్టకాలంలో పార్టీకి అన్ని రకాలుగా అండగా నిలిచారు. ఇవి లింగమనేని రమేష్‌కు కలిసి వచ్చే అంశాలు. జనసేనకు రాజ్యసభ అవకాశం ఎప్పుడు వచ్చినా.. లింగమనేని రమేష్‌కి ఇస్తారనే పార్టీలో దాదాపు అందరూ ఫిక్స్ అయిపోయిన పరిస్థితి. ఇక ఆయన కూడా చాలాకాలంగా ఈ అవకాశం కోసమే ఎదురుచూస్తున్నారని తెలుస్తోంది. పవన్ కూడా లింగమనేనికే దాదాపు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.ఇక అటు లింగమనేనితో పాటు.. మరికొందరు కూడా రాజ్యసభ స్థానంపై ఆశలు పెట్టుకున్నారు. ఇందులో ప్రధానంగా నాగబాబు పేరు వినిపిస్తోంది. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న ఆయన.. ఎంపీగా వెళ్లాలని ఎప్పటినుంచో అనుకుంటున్నారు. గతంలో రాజ్యసభ స్థానాల ఎంపిక విషయంలో నాగబాబు పేరు వచ్చినా అది టీడీపీకి కేటాయించారు. దీంతో ఆయన ఎమ్మెల్సీగా సరిపెట్టుకున్నారు. పొత్తులో భాగంగా అనకాపల్లి ఎంపీ స్థానం త్యాగం చేయడం.. మంత్రి పదవి కూడా రాకపోవడంతో.. రాజ్యసభకు వెళ్లాలన్న కోరిక అయినా తీర్చుకోవాలని నాగబాబు అనుకుంటున్నారట. ఆయనకు కానీ రాజ్యసభ స్థానం దక్కితే.. నాగబాబు ఎమ్మెల్సీ స్థానాన్ని బాలినేనికి ఇచ్చే అవకాశాలు ఉన్నాయ్. నిజానికి బాలినేని కూడా చాలాకాలంగా ఎమ్మెల్సీ పదవి కోసం ఎదురుచూస్తున్నారు. నాగబాబును రాజ్యసభ పంపిస్తే ఇద్దరికీ అవకాశం ఇచ్చినట్లు అవుతుందనే చర్చ కూడా పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. ఈ ఇద్దరితో పాటు.. మరికొందరు పారిశ్రామికవేత్తలు, పార్టీలోనే ఉన్న సీనియర్ నిర్మాత ఒఎ రత్నం కూడా రాజ్యసభ స్థానం కోసం పవన్ దగ్గర ప్రయత్నాలు చేస్తున్నారట. ఐతే పవన్ మాత్రం.. పార్టీకి చాలా కాలంగా అండదండలు అందిస్తున్న లింగమనేని వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. మరి ఆయన పేరే ఫైనల్ అవుతుందా.. ట్విస్టులు కనిపిస్తాయా.. రాజకీయ సమీకరణాలు మారతాయా అనేది చూడాలి.

సేనా గళంతో ప్లాన్

ఒంగోలు : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ యువతను రాజకీయాల్లో మరింత చురుకుగా భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడంతో పాటు కొత్త తరం ఆలోచనలకు ప్రాధాన్యం కల్పించేందుకు “సేనా గళం” పేరుతో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. యువత ఆశయాలు, సామాజిక బాధ్యతలు, దేశాభివృద్ధి లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ వేదికను రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రస్తుతం దేశవ్యాప్తంగా జెన్-జీ తరం ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో, రాజకీయాల్లో కూడా యువత భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఉందని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడ్డారు. ఈ కొత్త కమిటీ ద్వారా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావాలని, రాజ్యాంగ విలువల పరిరక్షణతో పాటు బాధ్యతాయుత రాజకీయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన సూచించారు.నియోజకవర్గాల వారీగా సేనా గళం కమిటీలను ఏర్పాటు చేయాలని పార్టీ నాయకత్వానికి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా 40 ఏళ్ల లోపు యువతకు ఈ కమిటీల్లో ఎక్కువ అవకాశాలు కల్పించాలని స్పష్టం చేశారు. యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు ప్రజా సమస్యలపై అవగాహన కల్పించడం కూడా ఈ కమిటీల ప్రధాన బాధ్యతగా ఉండనుంది.ఈ వేదికలో సభ్యత్వం పొందే వారికి కులం, మతం, ప్రాంతం వంటి అంశాలతో సంబంధం ఉండదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. సమాజానికి సేవ చేయాలనే తపన, ప్రజల కోసం పనిచేయాలనే సంకల్పం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. విద్యావంతులు మాత్రమే కాకుండా, సామాజిక బాధ్యతతో ముందుకు రావాలనుకునే ప్రతి యువకుడికి అవకాశం కల్పిస్తామని వెల్లడించారు.రాజకీయాల్లో కులపరమైన విభజనలు పెరుగుతున్నాయని, అనేక సందర్భాల్లో వ్యక్తిగత తప్పులను కూడా కులాల పేరుతో సమర్థించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పవన్ కళ్యాణ్ విమర్శించారు. ఇలాంటి ధోరణులకు యువత వ్యతిరేకంగా నిలుస్తోందని, అదే భావజాలాన్ని సేనా గళం ప్రతిబింబిస్తుందని చెప్పారు. వ్యక్తుల చర్యలకు సమాజాన్ని బాధ్యులను చేయడం సరైన విధానం కాదని వ్యాఖ్యానించారు.పాత రాజకీయ సంస్కృతులకు భిన్నంగా కొత్త ఆలోచనలతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. సమాజంలో మార్పు తీసుకురావాలనే ఆలోచన కలిగిన వారికి జనసేనలో ప్రత్యేక స్థానం ఉంటుందని స్పష్టం చేశారు. అభ్యుదయ భావాలు, దేశభక్తి, సామాజిక చైతన్యం కలిగిన యువతనుఈ కార్యక్రమం ద్వారా ఒకే వేదికపైకి తీసుకురావాలనేది పార్టీ లక్ష్యమని వివరించారు.ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు పెంచుకోవడం, ప్రభుత్వ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడం,యువత సమస్యలను గుర్తించి వాటికి పరిష్కార మార్గాలు సూచించడం వంటి బాధ్యతలను సేనా గళం కమిటీలు నిర్వర్తించనున్నాయి. యువత ఆకాంక్షలు, ఆశయాలు, అభిప్రాయాలకు ప్రతినిధిగా ఈ వేదిక పనిచేస్తుందని పవన్ కళ్యాణ్ తెలిపారు. దీంతో జనసేన పార్టీ భవిష్యత్ రాజకీయ వ్యూహాల్లో యువతకు మరింత

కీలక స్థానం దక్కనున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

పవన్ తన మార్క్ ను చూపించేందుకు రెడీ

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రూటు మార్చినట్లు కనిపిస్తుంది. కొంత కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించినట్లు ఆయన నిర్ణయం తీసుకున్నారు. ఉప ముఖ్యమంత్రిగా రెండేళ్లు పదవీ కాలం పూర్తి కావడంతో ఆయనకు పాలనపై కొంత వరకూ పట్టు సంపాదించారు. భవిష్యత్ లో ఏదైనా సమస్య ఎదురైతే కూటమి ప్రభుత్వంలో మిత్రపక్షంగా ఉన్న జనసేన కూడా రాజకీయంగా ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆయన భావిస్తున్నట్లుంది. అందుకే నేరుగా రంగంలోకి దిగి ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు దుర్వినియోగం కాకుండా, పనుల్లో ఆలస్యం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిసింది.తాజాగా రాజమండ్రి పర్యటనతో పవన్ కల్యాణ్ కూటమి పార్టీ నేతలకు పవన్ కల్యాణ్ ఈ రకమైన సంకేతాలను బలంగానే పంపగలిగారు. గోదావరి పుష్కరాలు 2027లో జరగనున్నాయి. 2027 జూన్ నెలలో ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు కొన్ని మంజూరయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు మంజూరు చేసింది.

పుష్కర ఘాట్ల నిర్మాణంతో పాటు భక్తులు ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు, రహదారి మరమ్మతులు వంటివి చేయాల్సి ఉంది. కానీ అధికారులు మాత్రం లైట్ గా తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు మాత్రం పనులు వేగంగా జరుగుతున్నాయని నమ్మబలికే ప్రయత్నం చేస్తున్నారు. కానీ గ్రౌండ్ లెవెల్లో పనుల పురోగతి ఆశించినంతగా లేదని పవన్ కల్యాణ్ గుర్తించారు.ఏడు వేల కోట్ల రూపాయల విలువైన పనులను ఏడాదిలో ఎలా పూర్తి చేస్తారంటూ పవన్ కల్యాణ్ సూటిగానే అధికారులను ప్రశ్నించారు. హడావిడిగా చివరి నిమిషంలో చేపట్టిన నిర్మాణాలు కూలిపోతే ఎన్డీఏ ప్రభుత్వానికి చెడ్డపేరు రాదా? అని అధికారులను నిలదీశారు.

గోదావరి జిల్లాలో

ఇల్లీగల్ దందా

కాకినాడ : ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఇల్లీగల్ దందా ఊపందుకుంటోందని చెప్పుకుంటున్నారు. కొందరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలకు బాగా కావాల్సిన వాళ్ళే దగ్గరుండి మరీ వాటిని నడిపిస్తున్నారన్న ఆరోపణలు పెరుగుతున్నాయి. రాజకీయ అండతో కొన్ని ప్రాంతాల్లో బహిరంగంగానే పేకాట శిబిరాలు నాన్ స్టాప్‌గా నడుస్తున్నాయన్నది లోకల్ టాక్. జూదానికి బానిసలైన వాళ్ళు ఇందులో పడి ఇల్లు ఒళ్లు గుల్ల చేసుకుంటుంటే ఈ అక్రమాలకు అండగా ఉన్నవాళ్ళు మాత్రం కోట్లు గడిస్తున్నారన్న మాటలు గట్టిగానే వినిపిస్తున్నాయి జిల్లాలో. కొన్ని నియోజకవర్గాల్లో పేకాట శిబిరాలు విచ్చలవిడిగా నడుస్తున్నాయని, అధికార పార్టీకి చెందిన కొద్దిమంది కీలక నేతలు, ప్రజాప్రతినిధుల ముఖ్య అనుచరులే వాటిని నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాంటి నియోజకవర్గాలు ప్రస్తుతం పేకాట రాయుళ్లకు సేఫ్ జోన్‌గా మారిపోయాయని అంటున్నారు. స్థానికంగా ఉండే రాజకీయ అండ కారణంగా? పోలీసులు కూడా చూసీచూడనట్టు వదిలేస్తున్నారని, ఒకవేళ రైడ్ అయినా?. ముందస్తు సమాచారం లీకై తప్పించుకోవచ్చన్న నమ్మకంతో ఇతర జిల్లాల నుంచి కూడా పెద్ద ఎత్తున పేకాట ఆడేవారు ఇక్కడికి తరలివస్తున్నారట. కొన్ని శిబిరాల్లో రోజూ లక్షల రూపాయల లావాదేవీలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. శిబిరం స్థాయిని బట్టి నిర్వాహకులకు కూడా రోజుకు పది వేల రూపాయల దాకా ఆదాయం వస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. శిబిరం పెద్దదైతే.. ఈ మొత్తం మరింత పెరుగుతోందట. ఇక్కడే పోలీసుల పాత్ర మీద కూడా అనుమానాలు పెరుగుతున్నాయి. అనలేవీ పట్టించుకోవడం లేదని ఎవరైనా వేలెత్తి చూపకుండా పోలీసులు కర్ర విరక్కుండా, పాము చావకుండా అన్నట్టు వ్యవహరిస్తున్నారట. అప్పుడప్పుడు పేకాట శిబిరాలపై దాడులు నిర్వహిస్తూ నామ మాత్రపు కేసులు బుక్ చేస్తున్నారన్న మాటలు వినిపిస్తున్నాయి. ముందస్తు లీక్‌లతో పోలీసులు వెళ్ళే టైంకి ముఖ్యమైన వాళ్ళు ఎవ్వరూ ఉండరట. పని జరిగినట్టు కనిపిస్తుంది, అలాగని ఎవ్వరూ ఇరుక్కోరు. ఆ తూతూ మంత్రపు దాడులు కూడా చిన్న చిన్న శిబిరాల మీదేగానీ పెద్దవాళ్ళ జోలికి అస్సలు పోరన్న విమర్శలున్నాయి. శిబిరాల వెనుక ఉన్న కీలక వ్యక్తులపై చర్యల గురించి మాత్రం లోకల్ పోలీసులు అస్సలు ఆలోచించబోరని కూడా అంటున్నారు కొందరు. పైగా కొన్ని ప్రాంతాల్లో పోలీస్ స్టేషన్లకు నెలవారీ మామూళ్లు అందుతున్నాయన్న ఆరోపణలు సైతం ఉన్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో పెద్ద నాయకుల అనుచరులు నిర్వహించే శిబిరాల జోలికి

పోలీసులు వెళ్లరన్న వాదనలు వినిపిస్తున్నాయి. అయితే వీటికి సంబంధించి అధికారికంగా ఎక్కడా ఏ చిన్న ఆధారం దొరక్కుండా జాగ్రత్త పడుతుంటారు. ఇటీవల రావులపాలెం ఘటనతో మళ్లీ పేకాట క్లబ్బుల వ్యవహారంపై చర్చలు మొదలయ్యాయి. రావులపాలెం మండలం దేవరపల్లి శివారులో పోలీసులు నిర్వహించిన దాడి స్థానికంగా కలకలం రేపింది. ఈ దాడిలో కొందరు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసులు పెట్టారు. అయితే ఆ స్థలం అధికార పార్టీకి చెందిన కీలక నేత అనుచరుడిదేనన్న ప్రచారం సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. దీంతో అధికార పార్టీలోనే వర్గపోరు బయటపడిందన్న చర్చ మొదలైంది. కేవలం పేకాట ఆడేవారిపై మాత్రమే కాదు? స్థలం ఇచ్చిన వారిపైనా చర్యలు తీసుకోవాలంటూ కొందరు సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టడం ఆసక్తికరంగా మారింది. కానీ టీడీపీలోని అంతర్గత రాజకీయాల కారణంగానే ఆ శిబిరంపై దాడి జరిగిందన్న గుసగుసలు సైతం ఉన్నాయి. పట్టుబడింది ఒక శిబిరమే కానీ ఇంకా అలాంటివి చాలానే ఉన్నాయంటున్నారు స్థానికులు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోని పలు నియోజకవర్గాల్లో పేకాట శిబిరాలు పెరిగిపోయాయన్న ఆందోళన సైతం వ్యక్తం అవుతోంది. కొత్తపేట నియోజకవర్గంలో మండలానికో శిబిరం ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అమలాపురం, ముమ్మిడివరం, రామచంద్రపురం, మండపేట, రాజమండ్రి సిటీ, రాజమండ్రి రూరల్, కొవ్వూరు, గోపాలపురం ప్రాంతాల్లో కూడా పేకాట కేంద్రాలు జోరుగా నడుస్తున్నాయన్న ప్రచారం జరుగుతోంది. అయితే ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఇక్కడ పేకాట శిబిరాలు స్థానిక నేతలకు ఆదాయ వనరులుగా మారుతున్నాయని చెప్పుకుంటున్నారు. కరోనా సమయంలో కూడా ఇక్కడ బ్రేక్ ఇవ్వలేదు. అప్పుడు కోనసీమలోని ఒక కీలక నేత ఇంటిలో పేకాట ఆడిన అందరికీ కరోనా సోకిన సంగతి గురించి ఇప్పటికీ చెప్పుకుంటుంటారు. పీఠం మీద పార్టీలు మారుతున్నా..

జగన్‌కు బీఆర్ఎస్ స్థానంలో కవిత

విజయవాడ : వైసీపీ అధినేత జగన్‌కు ఇరుగు పొరుగు రాష్ట్రాల మద్దతు ఉన్న విషయం తెలిసిందే. సమయం చూసుకు ని స్పందించే నాయకులు ఉన్నారు. అయితే.. ఒక్కొక్కసారి ఆయనను విమర్శించిన పొరుగు రాష్ట్ర నేతలు కూడా కనిపిస్తారు. హరీష్‌రావు, కేటీఆర్‌వంటి తెలంగాణ నాయకులు జగన్‌కు మిత్రులే అయినా.. సమయం సందర్భం చూసుకుని ఆయనను సమర్థించారు. ఒక్కొక్కసారి తీవ్రంగా విమర్శించారు. 4 వేల కోట్ల కోసం.. జగన్.. రైతులను ఫణంగా పెట్టారంటూ.. గతంలో హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. అప్పట్లో రైతులు వాడే విద్యుత్‌కు స్మార్ట్ మీటర్లు పెట్టే నిర్ణయం తీసుకున్నారు జగన్. ఇది కేంద్ర ప్రభు త్వం చెప్పడంతోనే .. చేశారని హరీష్‌రావు చెప్పారు. అంతేకాదు.. ఇలా చేస్తే.. కేంద్రం నుంచి 4 వేల కోట్ల రూపాయల మేరకు జగన్ ప్రభుత్వానికి అప్పుగా వస్తోందన్నారు. ఇది రాజకీయంగా జగన్‌కు ఇబ్బంది సృష్టించింది. ఇక, కేటీఆర్ కూడా.. ఏపీలో వైసీపీ పాలనా సమయంలో నెలకొన్న సమస్యలను ప్రస్తావించి ..ఇరుకున పడేశారు. ఏపీలో ఎక్కడ చూసినాగుంతల రోడ్లే ఉన్నాయని.. తన స్నేహితులు చెప్పారంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు. అయినప్పటికీ.. జగన్ బీఆర్ఎస్ నాయకుల తో కలివిడిగానే ఉంటున్నారన్న చర్చ ఉంది. కట్ చేస్తే.. ఇప్పుడు బీఆర్ఎస్ స్థానంలో కవిత తెరమీదికి వచ్చారు. నేరుగా జగన్‌ను ఆమె సమర్థించకపోయినా.. అసందర్భంగా ఆమె చేసిన వ్యాఖ్యలు.. వైసీపీలో చర్చకు దారితీశాయి. జగన్ రాజధాని విషయంలో చేసిన 'మావిగన్' ప్రకటనను కవిత స్వాగతిస్తున్నట్టుగా మాట్లాడారు. దీనిని అడ్డు పెట్టుకుని కూటమి ప్రభుత్వంపైనా ముఖ్యంగా సీఎం చంద్రబాబుపైన, రాజధాని అమరావతిపైనా విమర్శలు గుప్పించారు. దీంతో వైసీపీ నాయకులు తమ కు బూస్ట్ వచ్చిందని అనుకుంటున్నారు. కానీ, ఇది వాపే తప్ప బలుపు కాదని.. తెలంగాణ నాయకులను విశ్వసించడం సరికాదని చెబుతున్న వారు కూడా ఉన్నారు. ఎప్పుడు ఎలాంటి టర్న్ తీసుకుంటారో తెలియని.. కవిత గారి లాంటి నాయకులను నమ్మితే.. నిండా మునగడం కాయమ ని అంటున్నారు. కాబట్టి.. కవిత ఏదో చెప్పారని.. చంద్రబాబుపై విమర్శలు గుప్పించారని.. పొంగిపోతే.. అది మొత్తానికే ఇబ్బంది అవుతుందని చెబుతున్న నాయకులు కూడా ఉన్నారు.

ఏపీలో సింపతీ పాలిటిక్సే... ఏపీలో సింపతీ పాలిటిక్సే నడుస్తున్నాయా? అంటే.. అవుననే సమాధానమే వినిపిస్తోంది. వాస్తవానికి రాజకీయాల్లో సింపతీ కావాల్సిందే. కానీ, అది కొన్ని కొన్ని సార్లు ఫలిస్తుంది.. మరికొన్ని సార్లు వికటిస్తుంది. ప్రజలు ఏది తమకు అనుకూలమని భావిస్తే.. అదే జరుగుతుంది. కానీ.. ప్రస్తుతం వైసీపీకి సింపతీ రాకుండా చేయాలన్న వ్యూహంతో కూటమి ప్రభుత్వం.. చంద్రబాబుకు సింపతీ రాకుండా చేయాలన్న లక్ష్యంతో వైసీపీ అడుగులు వేస్తున్నాయి ఈ క్రమంలోనే వైసీపీ నాయకులు.. పార్టీ అధినేత కూడా.. సంక్షేమ కార్యక్రమాలు సహా.. డీఎస్సీ వంటివాటిని తెరమీదికి తెచ్చారు. వాస్తవానికి సంక్షేమ కార్యక్రమాలు బాగానే వర్కవుట్ అవుతున్నాయి. కానీ, లోపాల ను వెతికి మరీ.. వైసీపీ నాయకులు కూటమి సర్కారును టార్గెట్ చేస్తున్నారు. దీనివల్ల తమకు మేలు జరుగుతుందని అనుకుంటున్నారు. కానీ, ప్రజలకు కూడా ఒక ఆలోచనా విధానం అయితే ఉంటుంది. వారు కూడా సంక్షేమంపై ఒక నిర్దేశిత అంచనాతో ఉన్నారు.ఈ నేపథ్యంలో వైసీపీ ఎంచుకున్న సింపతీ పాలిటిక్స్ ఏమేరకు వర్కవుట్ అవుతాయన్నది ప్రశ్న. ఇక, టీడీపీ విషయానికి వస్తే.. జగన్‌ను తిట్టడమే పనిగా పెట్టుకుంది. తద్వారా .. జగన్‌కు ప్రజల్లో సింపతీ రాకూడదన్నది టీడీపీ నాయకుల లక్ష్యంగా కనిపిస్తోంది. విధానపరమైన అంశాలపై వైసీపీ విమర్శలు చేస్తే.. దానికి కౌంటర్లు ఇవ్వడం వరకు తప్పులేదు. కానీ.. లేనిపోని వ్యాఖ్యలు చేస్తే.. ప్రజల్లో దీనికి వ్యతిరేక భావన ఏర్పడుతుంది. ఫలితంగా.. అది బూమరాంగ్ అవుతుంది. గతంలో సింపతీ పాలిటిక్స్ విషయంలో వైసీపీకి, టీడీపీకి కూడా అనుభవం ఉంది. చంద్రబాబును తిట్టినా.. జగన్‌కు ప్రజలు ఓటేయలేదు.జగన్‌పై విమర్శలు చేసినా.. 2019లో టీడీపీని పట్టించుకోలేదు. కేవలం పాలనను చూసి..అమలు చేస్తున్న పథకాలను చూసి.. ప్రత్యర్థులు ఇస్తున్న హామీలను గమనించే ప్రజలు ఓటేస్తున్న విషయం 2024 ఎన్నికల్లో స్పష్టమైంది. సో.. ఇప్పటికీ సింపతీని నమ్ముకుంటామంటే.. అది బూమరాంగే అవుతుంది తప్ప.. కలిసి వచ్చే అవకాశం కనిపించడం లేదని పరిశీలకులు చెబుతున్నారు.

లోకల్ బాడీ ఎన్నికలకు కమిటీ

విజయవాడ : ఏపీలో ఒక రకమైన అనుమానం ఉండేది. కూటమి ప్రభుత్వం ఎన్నాళ్లు నడుస్తుందో చెప్పలేం అన్నవారు ఎక్కువగా ఉండేవారు ఎన్నికల సమయంలో. ఎందుకంటే చాలా రాజకీయ పార్టీల మధ్య పొత్తు కొద్ది రోజులకే విచ్ఛిన్నం అవుతూ వచ్చింది. అలాగే ఏపీలో కూటమిలోని టిడిపి, జనసేన మధ్య విభేదాలు వస్తాయని ఎక్కువ మంది ఆశించారు. కానీ వారి ఆశలు తీరలేదు. గత రెండేళ్లుగా రెండు పార్టీల మధ్య బంధం పెరుగుతుందే తప్ప తగ్గేదిగా కనిపించడం లేదు. అయితే క్షేత్రస్థాయిలో క్యాడర్ మధ్య మాత్రం విభేదాలు ఉన్నాయి. ఆ విషయం ఇరుపార్టీల అధినేతలకు తెలుసు. అయితే విభేదాలు ఎంత ఉన్నాయో అంతకుమించి ప్రచారం చేస్తోంది వైసీపీ సోషల్ మీడియా. ఏదైనా పరిణామం జరిగితే చాలు సోషల్ మీడియాను నింపేస్తోంది. కానీ వారి మధ్య ఎటువంటి అరమరికలు లేకుండా సజావుగా కొనసాగుతోంది పొత్తు. అయితే ఎంత పొత్తు ఉన్న ఓట్ల బదలాయింపు జరిగితేనే.. దానికి సరైన ఫలితం వస్తుంది. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో ఇదే మాదిరిగా సత్ఫలితం చూసింది కూటమి. అయితే మరోసారి అటువంటి ఫలితాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో చూడాలని భావిస్తున్నారు సీఎం చంద్రబాబు.ఏపీలో స్థానిక సంస్థలకు సంబంధించి పాలకవర్గాల గడువు ముగిసింది. ప్రత్యేక అధికారుల పాలన నడుస్తోంది. త్వరలో ఎన్నికలకు వెళ్లేందుకు సన్నాహాలు చేస్తోంది ప్రభుత్వం. అయితే చంద్రబాబు జరుపుతున్న ఈ జాప్యం వెనుక చాలా రకాల వ్యూహాలు ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా స్థానిక సంస్థల్లో సైతం కూటమి పార్టీల మధ్య ఓట్ల బదలాయింపు జరగాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అందుకు ఆయన ఒక వ్యూహం రూపొందించారు. నియోజకవర్గ, మండల స్థాయిలో ఎన్డీఏ సమన్వయ కమిటీ సమావేశాలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఈ నెల నాలుగున జరగనున్న ఎన్డీఏ సమావేశంలో ఈ నిర్ణయాన్ని ప్రకటించనున్నారు.సార్వత్రిక ఎన్నికల వరకు పొత్తు ఓకే. కానీ స్థానిక సంస్థల ఎన్నికలు అలా కాదు. అక్కడ స్థానిక పరిస్థితులు విపరీతంగా ప్రభావం చూపుతాయి. నేతలు ఆశావహులుగా ఉంటారు. ఈ క్రమంలో ఎన్నికలు నిర్వహిస్తే కూటమి నేతల మధ్య ఘర్షణతో పాటు వివాదాలు జరుగుతాయి. దీనిని ముందుగానే గ్రహించారు సీఎం చంద్రబాబు.

అందుకే కూటమి సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. ఏ మండలంలో ఎవరు జడ్పిటిసిగా పోటీ చేయాలి? సర్పంచ్ గా ఎవరికి అవకాశం కల్పించాలి? ఎంపీపీగా ఎవరికి ఛాన్స్ ఇవ్వాలి? ఆశావహుడు ఎప్పుడు నుంచి పనిచేస్తున్నారు? స్థానికంగా బలం ఎంత? ఇలా అన్ని వివరాలను ఆరా తీస్తుంది ఈ కమిటీ. ఒకవేళ బహుముఖ పోటీ ఉంటే సమన్వయం చేసుకొని ముందుకు సాగుతుంది. అప్పుడే ఓట్ల బదలాయింపు జరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ ఓటమి ఇచ్చేందుకు ఈ ప్రయత్నం గా తెలుస్తోంది. రేపు ఈ కమిటీల గురించి ప్రత్యేక ప్రకటన చేస్తారు సీఎం చంద్రబాబు.

ట్రెండింగ్ లో లేబర్ అడ్డా

గుంటూరు : ఏదైనా భవన నిర్మాణమైనా, రోడ్డు నిర్మాణమైనా అందుకోసం చాలా మంది కార్మికులు అవసరం. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్టు.. ఆయా నిర్మాణాల కోసం సరిపడ డబ్బు, ఇతరత్రా సామాగ్రి ఉన్నా.. కార్మికులు లేకపోతే ఆ పని ఇంచు కూడా కదలదు.ఇప్పుడు అన్ని ప్రాంతాల్లో నిర్మాణాలు జోరుగా సాగుతున్న వేళ కార్మికుల పాత్ర మరింతగా పెరిగిపోయింది. ఇక ఏపీ రాజధాని అమరావతి విషయానికి వస్తే? వేలాది మంది భవన నిర్మాణ కార్మికులు వస్తున్నారు. వెళుతున్నారు. ఒక్కో కాంట్రాక్టరు ఒక్కో రీతిన వ్యవహరిస్తున్న కారణంగా కార్మికులు ఇబ్బందులు పడుతున్న వైనం స్పష్టంగా కనిపిస్తోంది. అందుకే కార్మికుల వసతి కోసం పక్కా ఏర్పాట్లు చేయాలని కూటమి సర్కారు తన కాంట్రాక్టర్ల తెగేసి చుబుతోంది.కాంట్రాక్టర్లకు మాట మాత్రంగా చెప్పడానికి బదులుగా అసలు కార్మికుల వసతి కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయాలి? ఆయా లేబర్ అడ్డాల్లో ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలి? వంటి విషయాలను విస్పష్టంగా చెప్పేందుకు కూటమి సర్కారు రంగంలోకి దిగింది. ఇంటిగ్రేటెడ్ లేబర్ అమెనిటీస్ సెంటర్ (లేబర్ అడ్డా) నమూనాను గుంటూరులో ఏర్పాటు చేసింది.

అందులో కార్మికుల వసతి కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లను కళ్లకు కట్టినట్టు చూపింది.లేబర్ అడ్డాల్లో ఆయా ఏర్పాట్లతో పాటుగా కార్మికులకు తమ హక్కులు, బాధ్యతలపై మరింత అవగాహన పెంచే దిశగా పలు సూచనలు సలహాలను ఆ లేబర్ అడ్డాలో పొందుపరచింది.

చదువు వచ్చిన కార్మికులతో పాటుగా చదువు రాని వారికి కూడా సులభంగ అర్థమయ్యేలా ఈ అవగాహన ప్రకటనలను పొందుపరచిందిఅమరావతి పరిధిలోనే కాకుండా ఇతరత్రా పని ప్రదేశాల్లో కూడా కార్మికుల కోసం ఈ తరహా లేబర్ అడ్డాలను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం కాంట్రాక్టర్లకు దిశానిర్దేశం చేసింది.

ఈ సూచనలను పాటిస్తే పని ప్రదేశాల్లో కార్మికులకు మంచి వసతులు లభించినట్టేనని చెప్పాలి.

కాంగ్రెస్ గూటికి జగన్

- శివకుమార్ కు అధిష్టానం టాస్క్

విజయవాడ : కర్ణాటక కొత్త ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ బాధ్యతలు తీసుకొనున్నారు. ఇటీవల సిద్దరామయ్య తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ అగ్ర నాయకత్వం వ్యూహాత్మకంగా డీకే శివకుమార్ కు కర్ణాటక బాధ్యతలు అప్పగించింది. అయితే కేవలం కర్ణాటకలో రాజకీయ ప్రయోజనాలు పొందడం కాదు.. దక్షిణ భారతదేశంలో బలమైన శక్తిగా కాంగ్రెస్ పార్టీని తీర్చిదిద్దేందుకు డీకే శివకుమార్ ద్వారా అగ్ర నాయకత్వం బలమైన స్కెచ్ వేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణ, కర్ణాటక, కేరళలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నాయి. తమిళనాడులో కాంగ్రెస్ సహకారంతో విజయ్ ప్రభుత్వం నడుస్తోంది. దక్షిణాది రాష్ట్రాలను మరింత బలమైన క్యాడిదార్ గా రూపొందించుకొని.. 2029 ఎన్నికల్లో అత్యధిక ఎంపీ స్థానాలు దక్కించుకోవాలన్నది కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ప్లాన్. అయితే కాంగ్రెస్ పార్టీకి ఎంతో కొంత లోటు అనేది ఏపీ నుంచి ఉంది. దానిని భర్తీ చేసే బాధ్యతను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. డీకే శివకుమార్ కు అప్పగించినట్లు తెలుస్తోంది.ఏపీలో కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ అంత జగన్మోహన్ రెడ్డి వైపు ఉంది. షర్మిల ద్వారా దాని టర్న్ చేసే ప్రయత్నం జరిగిన వర్కౌట్ కావడం లేదు. ఇప్పుడున్న ఏకైక మార్గం జగన్మోహన్ రెడ్డి వద్ద ఉన్న ఓటు బ్యాంకు కాంగ్రెస్ పార్టీ వైపు టర్న్ చేయడం.. లేకుంటే జగన్మోహన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం.. అది కాదంటే జగన్మోహన్ రెడ్డితో పొత్తు పెట్టుకోవడం. మరి ఏం జరుగుతుందో చూడాలి.

కొడాలి అర్జున్ ఎంట్రీ..

మచిలీపట్టణం : మాజీ మంత్రి కొడాలి నాని రాజకీయ వారసుడిపై క్లారిటీ వచ్చేసింది. మాజీ మంత్రి పేర్ని నాని కొడాలి నాని రాజకీయ వరసుడు ఎవరో చెప్పేశారు.. 2034 ఎన్నికల్లో కొడాలి అర్జున్ గుడివాడ నుంచి బరిలో ఉంటాడని ప్రకటించారు. కొడాలి నానితో కలిసి అర్జున్ గుడివాడలో సర్‌పై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంలో పేర్నినాని కీలక ప్రకటన చేశారు.గుడివాడ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం జరిగింది.. మాజీ మంత్రి కొడాలి నాని రాజకీయ వారసత్వంపై కీలక ప్రకటన వచ్చేసింది. కొడాలి నాని రాజకీయ వారసుడు ఎవరో మాజీ మంత్రి కొడాలి నాని ప్రకటించారు. గుడివాడ లింగవరంలోని కె కన్వెన్షన్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్)పై వైఎస్సార్‌సీపీ నేతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్ని నానిలతో పాటుగా వైఎస్సార్‌సీపీ ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ వేదికపై నుంచి మాజీ మంత్రి పేర్ని నాని కొడాలి నాని రాజకీయ వారసుడు కొడాలి అర్జునరావు అంటూ ప్రకటించారు. కొడాలి అర్జున్ 2034 ఎన్నికల్లో పోటీచేస్తారని పేర్ని నాని తెలిపారు.కొడాలి అర్జున్ నాని సోదరుడి కుమారుడు.. కొంతకాలంగా గుడివాడ వైఎస్సార్‌సీపీలో యాక్టివ్ అయ్యారు. గుడివాడలో సర్‌పై నిర్వహించిన సదస్సుకు అర్జున్ వచ్చారు.. వేదికపై మాజీ మంత్రులు, పార్టీ నేతల మధ్య కూర్చున్నారు. అర్జున్ 2034 ఎన్నికల్లో పోటీచేస్తారని ప్రకటించడంతో.. 2029 ఎన్నికల్లో కొడాలి నాని ఎన్నికల బరిలో ఉంటారనే క్లారిటీ వచ్చింది. కొడాలి నానికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.. కానీ తన సోదరుడి కుమారుడు అర్జున్‌ను రాజకీయ వారసుడిగా ప్రకటించారు. గతంలో కూడా పలు సందర్భాల్లో కొడాలి నాని తన రాజకీయ వారసత్వం గురించి ప్రకటనలు చేశారు.2024 ఎన్నికల సమయంలో కూడా కొడాలి నాని సోదరుడి కుమారుడు అర్జున్ తన రాజకీయ వారసుడని ప్రకటించిన సంగతి తెలిసిందే. తనకు 2024 ఎన్నికలే చివరివి అని చెప్పారు. 2029 ఎన్నికల్లో తాను పోటీచేయనని.. తన వయసు గురించి ప్రస్తావించారు. 2029 ఎన్నికల సమయానికి తనకు 58 ఏళ్లు వస్తాయని.. తాను ఆ వయసులో మళ్లీ ఎన్నికల్లో పోటీచేయలేనని చెప్పుకొచ్చారు. తన కుటుంబం నుంచి ఎవరూ రాజకీయాల్లోకి రారని.. తన ఇద్దరు కుమార్తెలకు రాజకీయాల్లోకి రావాలనే ఆసక్తి లేదన్నారు. తన తమ్ముడి కుమారుడు రాజకీయాల్లోకి వస్తారని చెప్పారు. ఇప్పుడు మాజీ మంత్రి పేర్ని నాని ప్రకటనతో కొడాలి అర్జున్ పొలిటికల్ ఎంట్రీ ఖాయమైందనే చర్చ జరుగుతోంది.మరోవైపు గుడివాడలో జరిగిన సర్ సదస్సులో మాజీ మంత్రి పేర్ని నాని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో గుడివాడ, గన్నవరం సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సీట్లు లేవని టీడీపీలో చర్చ జరుగుతోందన్నారు. సర్ విషయంలో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సర్ కారణంగా తమిళనాడులో స్టాలిన్, పశ్చిమ బెంగాల్‌లో మమత బెనర్జీ ఓడిపోయారన్నారు మాజీ మంత్రి కొడాలి నాని. వారు పోటీచేసిన నియోజకవర్గాల్లో ఓట్లు తొలగించడంతోనే ఇలా జరిగిందని చెప్పుకొచ్చారు. సర్ విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.

షర్మిలకు డీకే షాక్

కడప : రాజ్యసభ పదవిపై ఆశలు పెట్టుకున్నారు షర్మిల. ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నుంచి పిలుపు రావడంతో ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. అక్కడ రాజ్యసభ భరోసా రావడంతో ఆనందంతో కనిపించారు. అయితే ఇప్పుడు సీన్ రివర్స్ అవుతున్నట్లు తెలుస్తోంది. రాజ్యసభ పదవి కష్టమేనన్న టాక్ నడుస్తోంది. దానికి కారణం లేకపోలేదు. కర్ణాటక రాజకీయాలు మారడంతో.. షర్మిలకు ఈసారి అవకాశం ఉంటుందా లేదా అనేది ఒక అనుమానం. ఎందుకంటే ఆమె కర్ణాటక నుంచి రాజ్యసభకు ఎన్నిక కావాలి. కానీ అక్కడ పరిస్థితి ఏమంత బాగాలేదు. అందుకే కాంగ్రెస్ అగ్ర నాయకత్వం పునరాలోచనలో పడినట్లు ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే షర్మిలకు షాక్ తగిలినట్లే.తన తండ్రి పేరుతో తెలంగాణలో పార్టీ ఏర్పాటు చేశారు షర్మిల. అక్కడ రాజకీయాల్లో రాణించాలని భావించారు. సుదీర్ఘ పాదయాత్ర కూడా చేశారు. కానీ అనుకున్న స్థాయిలో వర్కౌట్ కాలేదు. దీంతో తన పార్టీని ఏదో ఒక జాతీయ పార్టీలో విలీనం చేయాలని భావించారు. తన తండ్రి ఇష్టపడే కాంగ్రెస్ పార్టీలోనే విలీనం చేశారు చివరకు. అలా విలీనం చేసినందుకు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని భావించారు. కానీ కాంగ్రెస్ హై కమాండ్ మాత్రం ఏపీ బాధ్యతలు అప్పగించింది. అచేతనంగా ఉన్న కాంగ్రెస్ పార్టీని ఊపిరి పోయాలని భావించింది. అందుకు అప్పట్లో రాజ్యసభ పదవి ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. ఇన్నాళ్లకు కర్ణాటక నుంచి మూడు రాజ్యసభ సీట్లు ఖాళీ అవుతుండడంతో.. షర్మిలకు ఇచ్చిన హామీ అమలు చేసేందుకు కాంగ్రెస్ పెద్దలు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. పైగా వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి అత్యంత సన్నిహితుడు డి కే శివకుమార్. షర్మిలకు రాజ్యసభ పదవి దక్కుతుందంటే ఆయన సైతం సంతోషిస్తారు. ఆ నమ్మకంతోనే అగ్రనేత రాహుల్ ఢిల్లీకి పిలిపించి రాజ్యసభ పదవి ఇస్తామని షర్మిలకు చెప్పారు. అయితే ఇప్పుడు మొత్తం సీన్ రివర్స్ అవుతున్నట్లు ప్రచారం నడుస్తోంది.. అయితే అదే కర్ణాటక నుంచి షర్మిలకు అవకాశం ఇచ్చేందుకు కాంగ్రెస్ హై కమాండ్ ఆదేశాలు జారీచేసింది. అయితే ఈ నిర్ణయంతో కర్ణాటక కాంగ్రెస్ నాయకులు అసంతృప్తికి గురవుతున్నారు. మరో రెండేళ్లలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇవి డీకే శివకుమార్ పనితీరుకు అజెండాగా నిలవనున్నాయి. అయితే ప్రారంభంలోనే రాజ్యసభ పదవి

ద్వారా కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తి రేగే అవకాశం ఉంది. కాంగ్రెస్ నుంచి చాలామంది నేతలు రాజ్యసభ పదవి ఆశిస్తున్నారు.

సీఎం చంద్రబాబుకు మాజీ ఎంపీ

కేశినేని నాని ట్వీట్

విజయవాడ : మాజీ ఎంపి కేశినేని నాని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ట్వీట్ చేసారు. తాను రెండేళ్లుగా రాజకీయాలకు దూరంగా ఉన్నా కక్ష సాధింపులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. నాని రాజకీయాలతో సంబంధం లేని తన మిత్రుడ్ని స్థానిక ఎంపీ పోలీసులతో వేదిస్తున్నారని పేర్కొన్న నాని, తన చిన్ననాటి స్నేహితుడు తాతినేని రామ్ బాబుపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నారని అన్నారు. టాస్క్ ఫోర్స్ పిఎస్ఐ నవీన్, రామ్ ఇంట్లో లేని సమయంలో అతని ఇంటికి వెళ్లి అతని తల్లిని వేధించాడని పేర్కొన్నారు.

టీడీపీలో అనంత లొల్లి

అనంతపురం : అనంతపురం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీలో ముసలం మొదలయింది. అక్కడ మాజీ ఎమ్మెల్యేకు, ప్రస్తుత ఎమ్మెల్యేకు మధ్య గత కొన్నేళ్ల నుంచి పడటం లేదు. ప్రస్తుత ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్‌కు, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి మధ్య విభేదాలు మరింత ముదిరాయి.

ఎంతగా అంటే.. తాను వచ్చే ఎన్నికల్లో అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుంచి పోటీ చేయబోనని ప్రభాకర్ చౌదరి ప్రకటించారు. తాను పార్టీ హైకమాండ్ ను టిక్కెట్ ను కూడా కోరనని అన్నారు. అదే సమయంలో డీలిమిటేషన్ లో మరొక నియోజకవర్గంలో అవకాశమిస్తే వెళతానని, లేకుంటే పోటీకి దూరంగా ఉంటానని ప్రభాకర్ చౌదరి ప్రకటించారు.ఇందుకు కారణాలు కూడా లేకపోలేదు. గత ఎన్నికల్లో ప్రభాకర్ చౌదరిని కాదని తెలుగుదేశం పార్టీ నాయకత్వం దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ కు టిక్కెట్ ఇచ్చింది. కూటమి హవాలో ఆయన గెలుపొందారు. అయితే గెలిచిన నాటి నుంచి ప్రభాకర్ చౌదరిని పక్కన పెడుతూ వస్తున్నారు. ఆయన వర్గాన్ని కూడా దూరం పెడుతున్నారు. దీంతో రెండు వర్గాల మధ్య సోషల్ మీడియాలో గత కొంతకాలంగా వార్ నడుస్తుంది. దీనిపై పార్టీ హైకమాండ్ స్పందించి వెంటనే ఇద్దరినీ పిలిపించి క్లాస్ పీకారు. అయినా మార్పు రాలేదు. దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ తన అనుచరులను కావాలనే తొక్కేస్తూ నియోజకవర్గంలో ఇబ్బందులు పెడుతున్నారన్నది ప్రభాకర్ చౌదరి ఆరోపణ.మరొకవైపు త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. కార్పొరేషన్ ఎన్నికల్లో వంద శాతం సీట్లు గెలుస్తామని, ఎవరు అడ్డం పడినా గెలిచేది టీడీపీయేనని, తానేంటో చూపిస్తానని దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ మీడియా సమావేశం పెట్టి పరోక్షంగా ప్రభాకర్ చౌదరిపై సవాల్ విసిరారు. అనంతరం ప్రభాకర్ చౌదరి తాను వచ్చే ఎన్నికల్లో హైకమాండ్ తనకు అనంతపురం బీఫారం ఇచ్చినా తీసుకోనని, తాను పోటీ చేయనని చెప్పేశారు. ఇది తన వ్యక్తిగత నిర్ణయమని, ఆయన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారు కదా?

విజయ్ వర్సెస్ అన్నామలై



చెన్నై : తమిళనాడు రాజకీయాలు ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. మొన్నటి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే ఇందుకు కారణమని చెప్పాలి. ఈ ఎన్నికల్లో కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ స్థాపించిన తమిళ వెట్రిగ కజగం (టీవీకే) రెండు పెద్ద పార్టీలను చిత్తు చేసి అధికార పార్టీగా అవతరించిన తీరు ఈ ఆసక్తిని మరింతగా పెంచింది. ఈ ఆసక్తి ఎక్కడిదాకా వెళ్లిందంటే.. తమిళనాడు అసెంబ్లీకి 2031లో జరిగే ఎన్నికల సమీకరణాల వరకూ వెళ్లిపోయింది. 2031లో జరిగే తమిళ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ విజయ్ వర్సెస్ అన్నామలై అంటూ ఆసక్తికర విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈ విశ్లేషణలు ఎంతమేర కార్యరూపం దాలుస్తాయన్న దానిపైనా ఇప్పుడు ఆసక్తికర చర్చలు జరుగుతున్నాయి. తమిళనాడు నూతన సీఎం విజయ్ ఎన్నికలకు రెండేళ్ల ముందుగానే రాజకీయ పార్టీని ప్రకటించి రెండేళ్ల పాటు ప్రజల్లో తిరిగారు. అప్పటికే తనకున్న స్టార్ డమ్ ను, ఫ్యాన్ ఫాలోయింగ్ ను చక్కగా వినియోగించుకున్న విజయ్ ఎన్నికల్లో విజయం సాధించారు. ఈ విజయానికి దివంగత నేతలు కరుణానిధి, జయలలితల మరణాలతో ఏర్పడిన రాజకీయ శూన్యతను సద్వినియోగం చేసుకోవడంలో విజయ్ సఫలమయ్యారు. 2031 నాటికి విజయ్ పార్టీ ఓ ప్రధాన పోటీదారుగా అయితే ఉంటుందని పక్కాగా చెప్పవచ్చు.ఇక బీజేపీ నుంచి బయటకు వెళ్లేందుకు సిద్ధమైపోయిన అన్నామలై విషయానికి వస్తే.. అసలు ఆయన రాజకీయ ప్రయాణం ఎలా అన్న దానిపై ఇప్పటిదాకా స్పష్టతే లేదని చెప్పాలి. ఓ ఐపీఎస్ అధికారిగా పనిచేస్తున్న అన్నామలై తన సివిల్ సర్వెంట్ పదవికి రాజీనామా చేసి మరీ రాజకీయాల్లోకి వచ్చారు. వచ్చీరాగానే బీజేపీ బాటలో నడిచిన ఆయన బీజేపీ తమిళనాడు అధ్యక్షుడి హోదాలో పలు కీలక కార్యక్రమాలకు దిగారు. బహిరంగంగా తనను తాను కొరడాతో కొట్టుకుని నిరసన వ్యక్తం చేసిన అన్నామలై దేశవ్యాప్తంగా అయితే గుర్తింపును దక్కించుకున్నారు. అయితే ఆయన భవిష్యత్తు రాజకీయ చిత్రం ఏమిటన్నది ఇప్పటికీ తెలియదనే చెప్పాలి.అన్నామలై బీజేపీని వీడే దిశగా సాగుతూ ఉంటే ఆయనను పార్టీలోనే నిలుపుకునే దిశగా కమలం పార్టీ యత్నిస్తోంది. అయినా బీజేపీని వీడినా అన్నామలై విజయ్ స్థాయిలో ప్రజాదరణను చూరగొంటారన్న గ్యారెంటీ అయితే లేదు. ఎందుకంటే ఇప్పటికే ఓ రాజకీయ పార్టీలో పనిచేసిన ఆయన ఆ పార్టీని వీడి బయటకు వచ్చేందుకు యత్నిస్తూ రాజకీలపై తనకు ఇంకా స్పష్టత రాలేదన్న విషయాన్ని తనకు తానుగానే బయటపెట్టుకున్నారు. విజయ్ కి కోట్లాది మంది ఫ్యాన్స్ ఓట్లు వేసి, వెయించి ఆయనకు గెలుపును అందిస్తే ఆ స్థాయిలో అన్నామలైకి ఓట్లు వేసి, వేయించే వారు ఎవరన్నది ప్రశ్నార్థకం. వెరసి విజయ్ తో అన్నామలై పోలిక అసలు కుదరదని చెప్పాలి. అంతేకాకుండా విజయ్ కి ఆయన ప్రధాన ప్రత్యర్థి అవుతారన్నది దాదాపుగా సాధ్యం కాదని చెప్పాలి.

ముందే చెప్పిన అన్నామలై

2024 లోక్ సభ ఎన్నికల సమయంలో అన్నామలై మాట్లాడుతూ.. 2026లో తమిళనాడు ఏ ఒక్క పార్టీ సొంతంగా అధికారంలోకి రాలేదని అంచనా వేశారు. ఆయన అంచనాలకు దగ్గరగా తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చాయి. ఆపషన్-ఏ కింద తమిళనాడులో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడుతుందని అంచనా వేసిన అన్నామలై.. ఆపషన్-బి కింద బీజేపీ గనుక వచ్చే రెండేళ్లపాటు శ్రమించి క్షేత్రస్థాయిలో నాయకులను తీర్చిదిద్దితే.. 500 రోజుల ముందు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా అభ్యర్థులను ప్రకటిస్తే.. 2026 లో ప్రజలు తమవైపు మొగ్గు చూపుతారని ఆయన అంచనా వేశారు.బీజేపీ పెద్ద రిస్క్ తీనుకొని.. ఎన్నికల నోటిఫికేషన్ అమల్లోకి రావడానికి 500 రోజుల ముందు అభ్యర్థులను ప్రకటిస్తే.. తమిళనాడులో బీజేపీకి అద్భుతమైన భవిష్యత్తు ఉంటుందని అన్నామలై 2024లోనే వ్యాఖ్యానించారు.అన్నామలై చెప్పినట్లు 2026 ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా లేదా.. 2024 ఎన్నికల తరహాలోనే చిన్న పార్టీలతో కలిసి పోటీ చేసి 5-6 సీట్లు గెలుచుకున్నా సరే.. ఇప్పుడు తమిళనాడు ముఖచిత్రం మరోలా ఉండేదని చెప్పొచ్చు. ఒకవేళ ఒక్క సీటు గెలవలేకపోయినా సరే, 10 శాతానికి అటు ఇటుగా ఓట్లు సాధిస్తే మరునటి ఎన్నికల నాటికి బీజేపీ పరిస్థితి ఆశాజనకంగా ఉండేది. అయితే బీజేపీ అధినాయకత్వం ఆయన మాటలను పరిగణనలోకి తీసుకోలేదు. అన్నాడీఎంకేతో పొత్తుకే ప్రాధాన్యం ఇచ్చింది. ఈపీఎస్ డిమాండ్ తో అన్నామలైను పార్టీ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించింది. దీంతో 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చాక.. పళనిస్వామి పేరు కూడా ఎత్తకుండా అన్నామలై ట్వీట్ చేశారు. జాతీయ పార్టీ అయిన బీజేపీకి కొన్ని నమన్యలు కూడా ఉంటాయని అన్నామలైకు తెలుసు. తమిళనాడులో ద్రవిడ వాదంతోపాటు బీజేపీ పట్ల వ్యతిరేకత కూడా ఎక్కువే. అందుకే బీజేపీ నాయకుడిగా జనంలోకి వెళ్లడం కంటే.. సొంత పార్టీ పెట్టుకుని జాతీయ వాద దృష్టి, లౌకిక భావనలతో ముందుకెళ్తే తనకు సొంతంగానే ఎదిగే అవకాశం ఉందని అన్నామలై భావించి ఉండొచ్చు. 41 ఏళ్ల తాను మరోపదేళ్లు కష్టపడితే పార్టీని అధికారంలోకి తీసుకురావడం కష్టం కాదనే అంచనాతోనే ఆయన సొంత పార్టీవైపు మొగ్గు చూపుతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే డీఎంకేను దెబ్బతీసి విజయ్ నాయకత్వంలోని టీవీకే అధికారంలోకి రాగా.. మూడో స్థానానికి పరిమితమైన అన్నాడీఎంకేను అన్నామలై దెబ్బకొట్టే అవకాశం ఉంది.

ప్రపంచ వేదికపై ఆంధ్రప్రదేశ్ కీర్తి పతాకం రెపరెపలు

- ప్రపంచాన్ని ఆకట్టుకున్న ఏపీ ప్రకృతి వ్యవసాయం - ప్రకృతి వ్యవసాయంలో ఏపీకి విశిష్ట స్థానం
- దేశానికే గర్వకారణమైన ఈ గౌరవాన్ని మహిళలు, రైతులకు అంకితం చేస్తున్నాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికత, రైతాంగ అంకితభావానికి దక్కిన అంతర్జాతీయ గుర్తింపు
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి : ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పర్యావరణ పురస్కారంగా గుర్తింపు పొందిన 'ఫుడ్ ప్లానెట్ ప్రైజ్?2026' ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంకు లభించడం రాష్ట్రానికే కాక దేశానికీ గర్వకారణమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ అరుదైన అంతర్జాతీయ గుర్తింపుతో ప్రకృతి వ్యవసాయ రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, రాష్ట్ర ప్రభుత్వం చూపిన చిత్తశుద్ధి, రైతులు, గ్రామీణ మహిళల అంకితభావంతో కూడిన కృషికి ప్రపంచ వేదికపై లభించిన గౌరవమే ఈ పురస్కారమని మంత్రి వివరించారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులు, గ్రామీణ మహిళలు, ప్రకృతి వ్యవసాయ ఉద్యమానికి అంకితభావంతో పనిచేసిన ప్రతి కార్యకర్తకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు.కర్ట్ బర్గ్‌ఫోర్స్ ఫౌండేషన్ జూన్ 2న స్వీడన్‌లోని బస్తాద్ నగరంలో జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్, రైతు సాధికార సంస్థ కార్యనిర్వాహణ అధికారి తల్లం విజయ్ కుమార్ పాల్గొని ఈ అవార్డును స్వీకరించారు. ప్రపంచ ఆహార వ్యవస్థలో పర్యావరణ అనుకూల మార్పులకు దోహదపడుతున్న వినూత్న కార్యక్రమాలను గుర్తించి ఈ పురస్కారం అందజేసారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశంలో దశాబ్దం క్రితం ప్రారంభమైన ప్రకృతి వ్యవసాయ ఉద్యమం నేడు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన అతిపెద్ద వ్యవసాయ పర్యావరణ కార్యక్రమాలలో ఒకటిగా ఎదిగిందని మంత్రి అన్నారు. ప్రకృతి సిద్ధాంతాలకు అనుగుణంగా వ్యవసాయ విధానాలను అమలు చేయడం ద్వారా వాతావరణ మార్పులు, పర్యావరణ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని ంఖఅఔఈ నిరూపించిందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం రైతులకు అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయాన్ని అందించడమే కాకుండా నేల సారాన్ని పెంపొందించడం, జీవవైవిధ్యాన్ని పరిరక్షించడం, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని గణనీయంగా తగ్గించడం వంటి ప్రయోజనాలను అందిస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ నమూనా దేశంలోని 21 రాష్ట్రాలతో పాటు శ్రీలంక, జాంబియా దేశాల్లోనూ అమలవుతుండటం ఆంధ్రప్రదేశ్ రూపొందించిన విధానం ప్రపంచవ్యాప్తంగా ఆచరణీయమని నిరూపిస్తోందని ఆయన చెప్పారు. ముఖ్యంగా మహిళల నాయకత్వం ఈ ఉద్యమ విజయానికి ప్రధాన బలంగా నిలిచిందని వివరించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులైన గ్రామీణ మహిళలు కుటుంబ స్థాయిలో ఆలోచనా విధానంలో మార్పు తీసుకువచ్చి రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా 18 లక్షల మంది రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు నడిపిస్తున్న 10 వేల మందికిపైగా కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు సేవలు అభినందనీయమని తెలిపారు.

త్వరలో ఇండియాకు వస్తా...

హైదరాబాద్ : పరారీలో ఉన్న లలిత్ మోడీ, భారత్‌కు తిరిగి రావడం, చట్టపరమైన విషయాల గురించి క్లియర్ గా మాట్లాడారు. "నేను పారిపోవడం లేదు. ఈ రోజు నా స్నేహితులలో చాలా మంది అధికారంలో ఉన్నారని చెప్పాను, కానీ నేను సహాయం కోసం ఎవరికీ ఎప్పుడూ ఫోన్ చేయలేదు" అని అన్నారు. నేను మోదీ చాలా క్లోజ్‌గా ఉండే వాళ్లమని ఎప్పుడూ క్రికెట్ గురించి మాత్రమే మాట్లాడుకునే వాళ్లమని వివరించారు. ఐపీఎల్ మాజీ చైర్మన్, పరారీలో ఉన్న లలిత్ మోడీ, భారతదేశానికి తిరిగి రావడం, చట్టపరమైన విషయాలతో సహా పలు అంశాలపై ఇంటర్వ్యూలో మాట్లాడారు. తనపై బలమైన కేసు ఉంటే, తాను కోర్టుకు వెళ్లేవాడినని పేర్కొన్నారు. లలిత్ మోడీ భారత న్యాయ ప్రక్రియను కూడా ప్రశ్నించారు. "నేను ఏ చట్టం నుంచీ పారిపోవడం లేదు. నాపై పక్కా కేసు ఉండి ఉంటే, అది 17 ఏళ్లలోపే కోర్టుకు చేరి ఉండేది." ఇప్పటి వరకు తనపై ఎలాంటి క్రిమినల్ శిక్ష పడలేదని ఆయన పేర్కొన్నారు. "నేను ఏదైనా తప్పు చేసి ఉంటే, చర్య తీసుకుని ఉండేవారు."పరారీలో ఉన్న లలిత్ మోడీ తన సమస్య భారత ప్రభుత్వంతో కాదని, న్యాయ ప్రక్రియలోని నెమ్మదితోనే ఉందని పేర్కొన్నారు. చాలా కేసుల్లో నిజం బయటపడటానికి సంవత్సరాలు పడుతుందని ఆయన అన్నాడు. నెమ్మదైన న్యాయ ప్రక్రియే ఒక శిక్షగా మారుతుందని అన్నారు. ఐపీఎల్ మాజీ చైర్మన్ లలిత్ మోడీ ఐపీఎల్ గురించి మాట్లాడుతూ, "వ్యవస్థ అంగీకరించినా, అంగీకరించకపోయినా, నేను ఈ ఆటను, లీగ్‌ను చాలా నిశితంగా చూస్తున్నాను." "ఈ రోజు నా ప్రాధాన్యత నా కుటుంబం, నా పిల్లలే. నా వల్ల, వారు ఊహించలేని పరిస్థితులను ఎదుర్కొన్నారు. ఐపీఎల్ కూడా నాకు బిడ్డతో సమానం" అని అన్నారు. అధికార పార్టీతో తనకున్న సాన్నిహిత్యం గురించి లలిత్ మోడీ మాట్లాడుతూ, "ఈ రోజు నా స్నేహితుల్లో చాలా మంది అధికారంలో ఉన్నారు, కానీ నేను సహాయం కోసం ఎవరికీ ఫోన్ చేయలేదు. 17 ఏళ్లలో, నా స్వలాభం కోసం నేను ఏ రాజకీయ సంబంధాలను ఉపయోగించుకోలేదు." అని అన్నారు. "నేను కోరుకుంటే చాలా మందికి ఫోన్ చేసి ఉండొచ్చు, కానీ నేను ఎవరినీ సహాయం అడగలేదు." అని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని గొప్ప క్రికెట్ అభిమానిగా మాజీ ఐపీఎల్ ఛైర్మన్,క్రికెట్ నిర్వాహకుడు లలిత్ మోడీ అభివర్ణించారు. తనకు, ప్రధాని మోదీకి మధ్య జరిగే చర్చల్లో ఎక్కువ భాగం అహ్మదాబాద్‌లో క్రికెట్ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ఉండేవని అన్నారు. గుజరాత్‌లో క్రికెట్ అభివృద్ధిపై ప్రధాని మోదీ ఎల్లప్పుడూ ఉత్సాహంగా ఉండేవారని చెప్పారు."మా సంభాషణలు కేవలం క్రికెట్ గురించే ఉండేవి," అని లలిత్ మోడీ అన్నారు, "నరేంద్ర మోదీ క్రికెట్ అభిమాని. ఆయనకు అహ్మదాబాద్‌లోని క్రికెట్ మౌలిక సదుపాయాలపై ఆసక్తి ఉండేది, మా చర్చలు క్రికెట్‌కే పరిమితమయ్యాయి." "నేను నరేంద్ర మోదీకి సన్నిహితంగా ఉండేవాడిని, కానీ ఆ సాన్నిహిత్యం క్రికెట్ విషయంలోనే కానీ రాజకీయాల విషయంలో కాదు." అని స్పష్టం చేశారు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం గురించి ఇటీవల చేసిన ప్రకటనల తర్వాత లలిత్ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు . అవకాశం ఇస్తే, ప్రేక్షకులకు మెరుగైన వీక్షణా అనుభవాన్ని అందించడానికి ఆ స్టేడియంను కూల్చివేసి తిరిగి నిర్మిస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలోని ప్రముఖ క్రికెట్ స్టేడియంలలో ఒకటిగా పరిగణించే ఈ మైదానంపై ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీశాయి.

'నేను స్టేడియంను విమర్శించలేదు'

తాను స్టేడియంను విమర్శించలేదని, భారత క్రీడా మౌలిక సదుపాయాల కోసం ఒక పెద్ద దార్శనికత గురించి మాట్లాడుతున్నానని లలిత్ మోడీ అన్నారు. "ఈ రోజు ఇది భారత్‌లోనే అత్యుత్తమ స్టేడియం, కానీ అది సరిపోదు. నేను దానిని కూల్చివేస్తానని చెప్పాను. నేను దానిని కూల్చివేయడం గురించి మాట్లాడితే, ఇతర స్టేడియంలను కూడా కూల్చివేయాల్సి వస్తుంది. ఈ రోజు ఇది భారత్‌లోనే అత్యుత్తమ స్టేడియం అని నేను స్పష్టంగా చెప్పాను. కానీ నేను అంతర్జాతీయ స్థాయి అభిమానుల అనుభవాన్ని అందించాలనుకుంటే, నేను దానిని కూడా పునర్నిర్మిస్తాను." అని పేర్కొన్నారు. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)కి నేడు ఉన్న ఆర్థిక శక్తి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రపంచంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక క్రీడా మైదానాలకు దీటుగా దేశంలో స్టేడియాలను నిర్మించాలని లలిత్ అన్నారు. "ఈ రోజు వెంబ్లీ స్టేడియం, లార్డ్స్, బార్సిలోనా క్యాంప్ నౌ, మాంచెస్టర్ యునైటెడ్ ఓల్డ్ ట్రాఫోర్డ్, మాంచెస్టర్ సిటీ ఎతిహాద్ స్టేడియంలను చూడండి. అవన్నీ మన స్టేడియాల కంటే ఎంతో ఉత్తమమైనవి. ఈ రోజు బీసీసీఐ వద్ద గతంలో కంటే ఎక్కువ డబ్బు ఉంది, కాబట్టి మనం మరింత పెద్ద స్థాయిలో ఆలోచించాలి." అని సూచించారు.

2027లో కేటీఆర్ పాదయాత్ర

హైదరాబాద్ : ఏ పార్టీ నేత పాద యాత్ర చేసే ఎన్నికల్లో ఆ పార్టీ గెలవడం ఖాయం. ఈ సంప్రదాయం తెలుగు రాష్ట్రాల్లో కొనసాగుతోంది. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్.రాజశేఖరరెడ్డి ఈ పాదయాత్రల సంస్కృతికి శ్రీకారం చుట్టారు. పదేళ్ల టీడీపీని గద్దెలోకి దించేందుకు ఆయన పాదయాత్ర చేశారు. తర్వాత అధికారంలోకి వచ్చారు. ఆ తర్వాత వైఎస్సార్ తనయుడు జనగ్ కూడా పాదయాత్ర చేశారు. రాష్ట్ర విభజన తర్వాత 2019లో అధికారంలోకి వచ్చారు. ఇక 2023లో టీడీపీ నేత లోకేశ్ పాదయాత్ర చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చింది. 2022లో తెలంగాణలో రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఇదే సెంటిమెంటు కొనసాగించేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా పాదయాత్రను ఎంచుకున్నారు.

2027లో జనంలోకి.. 2027లో రాష్ట్రవ్యాప్త పాదయాత్ర చేపట్టనున్నట్లు తాజాగా కేటీఆర్ ప్రకటించారు. గతంలో కూడా చెప్పాడు. ఇది తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చనీయాంశమైంది. తాజాగా "ఈలోపు ఫిట్ అవుతాను" అని చెప్పుతూ, పాదయాత్ర మార్గం పార్టీ చర్చల అనంతరం నిర్ణయిస్తామని తెలిపారు. ఇది సాధారణ ప్రకటన కాదు. ఇది బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం తీసుకురావడంలో భాగమని విశ్లేషకులు భావిస్తున్నారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి అధికారం లక్ష్యంగా ఈ పాదయాత్రం ఉంటుందని పేర్కొంటున్నారు. అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బీఆర్ఎస్‌కు ప్రజల మధ్య ఒక దూరం ఏర్పడిందని. ఇది చాలా ముఖ్యమైన అంగీకారం. ఎందుకంటే, ఏ పార్టీ అయినా అధికారంలో ఉన్నప్పుడు పాలనా యాంత్రికత, అధికార దూరం వల్ల గ్రామీణ?ప్రజా స్థాయి సంబంధాలు బలహీనపడతాయి. బీఆర్ఎస్ ఈ వాస్తవాన్ని అంగీకరించి, పాదయాత్ర ద్వారా ఆ అంతరాన్ని తగ్గించాలని నిర్ణయించుకోవడం రాజకీయంగా బాధ్యతావంతమైన వైఖరి.వైఎస్ రాజశేఖర్ రెడ్డి నుంచి చంద్రబాబు నాయుడు, రాహుల్ గాంధీ వరకు అనేక నాయకులు పాదయాత్రల ద్వారా తమ రాజకీయ జీవితాల్లో కీలక మలుపులు తిప్పుకున్నారు. కేటీఆర్ కూడా ఇప్పుడు అదే మార్గం ఎంచుకోవడం ఆయన ఇమేజ్‌ను 'హై?టెక్, అర్బన్ నాయకుడి' నుంచి 'ప్రజా నాయకుడి'గా మార్చుకోవాలన్న తపనను సూచిస్తోంది. కేటీఆర్ మరో ముఖ్యమైన విషయం స్పష్టం చేశారు. 2028 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగా పోటీ చేస్తుందని, ఎలాంటి కూటములు లేవని. ఇది ఒకవైపు ధైర్యవంతమైన నిర్ణయం కాగా, మరోవైపు ప్రస్తుత రాజకీయ సమీకరణాల్లో ఆఖకి పెద్ద సవాలు కూడా. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఉన్న అసంతృప్తి బీఆర్ఎస్‌కు అవకాశం ఇస్తున్నప్పటికీ, పార్టీ సంస్థాగత బలం గణనీయంగా తగ్గింది. ఈ నేపథ్యంలో పాదయాత్ర ద్వారా కేడర్‌ను పునరుజ్జీవింపజేయడం, కొత్త నాయకత్వాన్ని గుర్తించడం, ప్రజల సమస్యలను నేరుగా అర్థం చేసుకోవడం అత్యంత కీలకం.కేటీఆర్ పాదయాత్ర విజయవంతమైతే, అది బీఆర్ఎస్‌ను మళ్లీ తెలంగాణ రాజకీయాల్లో ప్రధాన ఆప్షన్‌గా నిలబెట్టవచ్చు. ముఖ్యంగా గ్రామీణ తెలంగాణలో ఇప్పటికీ ఉన్న సానుభూతిని మళ్లీ సక్రమంగా ఉపయోగించుకోవడానికి ఇది ఉపయోగపడవచ్చు. అయితే, పాదయాత్ర కేవలం నడక మాత్రమే కాదు. దాని వెనుక స్పష్టమైన అజెండా, ప్రజల సమస్యలపై నిజమైన దృష్టి, స్థిరమైన సందేశం ఉండాలి. లేనప్పుడు ఇది ఒక ఏడాది ముందు ఎన్నికల డ్రామాగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. 2027లో ఆయన పాదయాత్ర ఎంతవరకు ప్రజలను ఆకట్టుకుంటుందనేది రాబోయే రోజుల్లో తేలాల్సి ఉంది.వైఎస్ రాజశేఖర్ రెడ్డి నుంచి చంద్రబాబు నాయుడు, రాహుల్ గాంధీ వరకు అనేక నాయకులు పాదయాత్రల ద్వారా తమ రాజకీయ జీవితాల్లో కీలక మలుపులు తిప్పుకున్నారు. కేటీఆర్ కూడా ఇప్పుడు అదే మార్గం ఎంచుకోవడం ఆయన ఇమేజ్‌ను 'హై?టెక్, అర్బన్ నాయకుడి' నుంచి 'ప్రజా నాయకుడి'గా మార్చుకోవాలన్న తపనను సూచిస్తోంది. కేటీఆర్ మరో ముఖ్యమైన విషయం స్పష్టం చేశారు. 2028 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగా పోటీ చేస్తుందని, ఎలాంటి కూటములు లేవని. ఇది ఒకవైపు ధైర్యవంతమైన నిర్ణయం కాగా, మరోవైపు ప్రస్తుత రాజకీయ సమీకరణాల్లో ఆఖకి పెద్ద సవాలు కూడా. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఉన్న అసంతృప్తి బీఆర్ఎస్‌కు అవకాశం ఇస్తున్నప్పటికీ, పార్టీ సంస్థాగత బలం గణనీయంగా తగ్గింది. ఈ నేపథ్యంలో పాదయాత్ర ద్వారా కేడర్‌ను పునరుజ్జీవింపజేయడం, కొత్త నాయకత్వాన్ని గుర్తించడం, ప్రజల సమస్యలను నేరుగా అర్థం చేసుకోవడం అత్యంత కీలకం.కేటీఆర్ పాదయాత్ర విజయవంతమైతే, అది బీఆర్ఎస్‌ను మళ్లీ తెలంగాణ రాజకీయాల్లో ప్రధాన ఆప్షన్‌గా నిలబెట్టవచ్చు. ముఖ్యంగా గ్రామీణ తెలంగాణలో ఇప్పటికీ ఉన్న సానుభూతిని మళ్లీ సక్రమంగా ఉపయోగించుకోవడానికి ఇది ఉపయోగపడవచ్చు. అయితే, పాదయాత్ర కేవలం నడక మాత్రమే కాదు. దాని వెనుక స్పష్టమైన అజెండా, ప్రజల సమస్యలపై నిజమైన దృష్టి, స్థిరమైన సందేశం ఉండాలి. లేనప్పుడు ఇది ఒక ఏడాది ముందు ఎన్నికల డ్రామాగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. 2027లో ఆయన పాదయాత్ర ఎంతవరకు ప్రజలను ఆకట్టుకుంటుందనేది రాబోయే రోజుల్లో తేలాల్సి ఉంది.వైఎస్ రాజశేఖర్ రెడ్డి నుంచి చంద్రబాబు నాయుడు, రాహుల్ గాంధీ వరకు అనేక నాయకులు పాదయాత్రల ద్వారా తమ రాజకీయ జీవితాల్లో కీలక మలుపులు తిప్పుకున్నారు. కేటీఆర్ కూడా ఇప్పుడు అదే మార్గం ఎంచుకోవడం ఆయన ఇమేజ్‌ను 'హై?టెక్, అర్బన్ నాయకుడి' నుంచి 'ప్రజా నాయకుడి'గా మార్చుకోవాలన్న తపనను సూచిస్తోంది. కేటీఆర్ మరో ముఖ్యమైన విషయం స్పష్టం చేశారు. 2028 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగా పోటీ చేస్తుందని, ఎలాంటి కూటములు లేవని. ఇది ఒకవైపు ధైర్యవంతమైన నిర్ణయం కాగా, మరోవైపు ప్రస్తుత రాజకీయ సమీకరణాల్లో ఆఖకి పెద్ద సవాలు కూడా. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఉన్న అసంతృప్తి బీఆర్ఎస్‌కు అవకాశం ఇస్తున్నప్పటికీ, పార్టీ సంస్థాగత బలం గణనీయంగా తగ్గింది. ఈ నేపథ్యంలో పాదయాత్ర ద్వారా కేడర్‌ను పునరుజ్జీవింపజేయడం, కొత్త నాయకత్వాన్ని గుర్తించడం, ప్రజల సమస్యలను నేరుగా అర్థం చేసుకోవడం అత్యంత కీలకం.కేటీఆర్ పాదయాత్ర విజయవంతమైతే, అది బీఆర్ఎస్‌ను మళ్లీ తెలంగాణ రాజకీయాల్లో ప్రధాన ఆప్షన్‌గా నిలబెట్టవచ్చు. ముఖ్యంగా గ్రామీణ తెలంగాణలో ఇప్పటికీ ఉన్న సానుభూతిని మళ్లీ సక్రమంగా ఉపయోగించుకోవడానికి ఇది ఉపయోగపడవచ్చు. అయితే, పాదయాత్ర కేవలం నడక మాత్రమే కాదు.

చిక్కుల్లో యూ ట్యూబర్స్...నందూస్ వరల్డ్

విజయవాడ : యూట్యూబర్, 'నందూస్ వరల్డ్' ఛానల్ నిర్వాహకురాలు రమానందన దంపతుల మోసాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉద్యోగాలు, వీసా రెన్యువల్ పేరుతో పలువురి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూళ్లు చేసినట్లు వస్తున్న ఆరోపణలు ఇప్పుడు సంచలనంగా మారుతున్నాయి. గుంటూరుకు చెందిన జాగర్లమూడి మధుకర్, అన్నే రమా నందన దంపతులు యూకేలో స్థిరపడ్డారు. యూట్యూబ్ ద్వారా ఫేమ్ అయిన అనేకమంది తెలుగు వారిలో రీసెంట్ గా ఎక్కువగా పాపులరైన జంట నందూస్ ఫ్యామిలీనే. నందన, తన భర్త, పిల్లలతో కలిసి సరదా వీడియోలు చేస్తూ మంచి పాపులారిటీ సంపాదించుకుంది. కొంచెం డిఫరెంట్ హస్కీ వాయిస్ తో ఉండే ఆమె చేసే వీడియోలకు ఎంతో క్రేజ్ ఉంది. ఆమె ఛానల్ కు 28 లక్షలకు పైగా సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. కంటెంట్ పరంగా జఐలో ఫ్యామిలీ డైలీ లైఫ్, వాళ్ళింట్లో జరిగే ఫంక్షన్లు, ట్రావెల్ అనుభవాలు, షాపింగ్, పండుగలు, బంధువులతో గడిపే క్షణాలు, భార్యాభర్తల సరదా సంభాషణలు ఇలా ఒకటేంటి వారి జీవితంలో సమస్తం మనకు చూపిస్తారు. అది కూడా చాలా సరదాగా. ఈమధ్య చిరంజీవి మూవీలో కూడా మెరిశారు నందన. ఇలా ఇన్-ఫ్లూయన్సర్ గా సంచలనం సృష్టించిన నందన దంపతులు.. ఇప్పుడు వీసా స్కామ్ ఆరోపణలు రావడం కలకలం రేపుతోంది. ఒక్కొక్కరి దగ్గర రూ.20 లక్షల వరకు తీసుకుని స్పాన్సర్షిప్ వీసా సర్టిఫికెట్ ఇప్పిస్తామంటూ మోసం చేశారంటూ ఇప్పుడీ దంపతులపై కేసు కూడా నమోదైంది. వర్క్ పర్మిట్ చేసే స్పాన్సర్షిప్ సర్టిఫికెట్ వీసా కోసం నందన ఫ్యామిలీకి డబ్బులిచ్చినట్లు బాధితుల ఆరోపణ. ఒక్కొక్కరి నుంచి 20 లక్షల వరకు వసూల్ చేసినట్లు, 50 మందికిపైగా బాధితులు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. వర్క్ పర్మిట్ వీసాలు ఇచ్చే ఐదారు కంపెనీల్లో తన భర్త కన్-సల్టెంట్ అని చెప్పి నందనే వసూళ్లు చేసినట్లు కూడా చెబుతున్నారు.

అయితే తన కుటుంబంపై వస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదంటూ కొన్నిరోజుల కిందటే ఓ వీడియో పోస్ట్ చేసింది నందన. కానీ అందులో వీసా స్కామ్ విషయం గురించి మాత్రం ప్రస్తావించలేదు. అంతేకాదు లండన్‌లో తమ వ్యాపారాలు, తన భర్త నిర్వహించే కన్సల్టెన్సీ కంపెనీ వ్యవహారాలన్నింటిపై ఇండియాలో ఉన్న తన లాయర్ ద్వారా చెప్పించే ప్రయత్నం చేశారు.

అన్నదమ్ముల మధ్య ట్వీట్ వార్

విజయవాడ : విజయవాడ టీడీపీ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఆయన సోదరుడు మాజీ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) మధ్య మళ్లీ ట్వీట్ వార్ మొదలైంది. దాదాపు ఏడాది విరామం తర్వాత ఈ ఇద్దరు సోషల్ మీడియా వేదికగా పరస్పరం విమర్శలు చేసుకుంటుండగా, వారి సన్నిహితులు కూడా పరుష వ్యాఖ్యలతో కామెంట్లు పెడుతూ రాజకీయాన్ని వేడెక్కిస్తున్నారు. ఎంపీ చిన్న అనుచరుల మధ్య అక్రమ సంపాదన విషయమై గొడవలు జరుగుతున్నాయని, ఓ వ్యక్తి చేతులపై యాసిడ్ తో దాడి చేశారని ఆరోపిస్తూ మాజీ ఎంపీ నాని అనుచరుడు పెట్టిన వాట్సాప్ సందేశం తీవ్ర రచ్చకు దారితీసిందని చెబుతున్నారు. ఇదే వ్యవహారంపై జాతీయ మానవహక్కుల సంఘంతోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఫిర్యాదు చేశారు మాజీ ఎంపీ నాని.ఎంపీ చిన్ని, మాజీ ఎంపీ నాని సొంత అన్నదమ్ములే అయినప్పటికీ, రాజకీయంగా ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొందని అంటున్నారు. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు కేశినేని నాని ప్రకటించారు. కానీ, తమ్ముడు, ఎంపీ చిన్నిని టార్గెట్ చేస్తూ ఆయన సోషల్ మీడియాలో పెద్ద యుద్ధమే చేస్తున్నారని చెబుతున్నారు. అయితే ఏం అయిందో కానీ, నాని కొన్నాళ్లుగా సైలెంటు అయ్యారు. దాదాపు ఏడాది క్రితం ఎంపీ చిన్ని టార్గెట్ గా వరుస ట్వీట్ లు పెడుతూ తమ్ముడిని గుక్క తిప్పుకోనీయకుండా చేశారని అంటున్నారు. ఇదే సమయంలో ఎంపీ చిన్ని కూడా అదే స్థాయిలో ఫైర్ అయ్యారు. ఈ ఇద్దరి మధ్య ఫైట్ తో విజయవాడ రాజకీయం వాడివేడిగా ఉండేది ఇక ఏడాదిగా ఇద్దరి మధ్య డైలాగ్ వార్ కు విరామం వచ్చిందని అంటున్నారు. ఇదే సమయంలో ఎంపీపై దుష్ప్రచారం చేస్తున్నారని మాజీ ఎంపీ కేశినేని నాని అనుచరుడిపై ఎంపీ చిన్ని అనుచరులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుధవారం మధ్యాహ్నం మాజీ ఎంపీ అనుచరుడి నుంచి ఎంపీ చిన్ని అనుచరుడికి వాట్సాప్ లో ఓ సందేశం వచ్చినట్లు చెబుతున్నారు. అందులో రూ.27 కోట్ల అక్రమ లావాదేవీలకు సంబంధించి ఆరోపణలు చేయడంతోపాటు ఓ వ్యక్తిపై యాసిడ్ దాడి జరిగిందని, దీనికి సంబంధించి కొందరు వ్యక్తులు పరారీలో ఉన్నారని ఆ సందేశంలో పేర్కొన్నారు.". ఈ విషయం ఎంపీ దృష్టికి వెళ్లడంతో వాట్సాప్ లో సందేశం పంపిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కొన్నాళ్లుగా సైలెంటుగా ఉన్న మాజీ ఎంపీ నాని రంగంలోకి దిగారని చెబుతున్నారు. నా చిన్ననాటి స్నేహితుడిపై తప్పుడు ఆరోపణలతో క్రిమినల్ కేసులు పెడుతున్నారని, ముందస్తు సమాచారం లేకుండా ఆయన ఇంటిలో పోలీసులు తనఖీలు చేస్తున్నారని మండిపడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబును ట్యాగ్ చేస్తూ జాతీయ మానవహక్కుల కమిషన్ కు సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత మరో పోస్టు చేస్తూ ఎంపీ అక్రమ సంపాదనపై తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో స్పందించిన ఎంపీ చిన్న ఘాటుగా స్పందించారు. 'కొందరు తమ జీవితాలను పుకార్లు సృష్టించడంలో ఇతరులను రెచ్చగొట్టడంలో ప్రతికూలతలను వ్యాప్తి చేయడంలో అవే అబద్దాలను పదేపదే చెప్పడంలో గడిపేస్తారు. నేను నా జీవితాన్ని నిర్మాణానికి సేవ చేయడానికి ఫలితాలను అందించడానికి విజయవాడను ముందుకు నడిపించడానికి కేటాయించాలని ఎంచుకున్నాను' అంటూ ట్వీట్ చేశారు. ఇదే సమయంలో ఎంపీకి మద్దతుగా ఆయన అనుచరులు సైతం భారీగా ట్వీట్ చేశారు. అటు మాజీ ఎంపీ అనుచరులు సైతం అంతే దీటుగా స్పందించడంతో గురువారం రోజంతా ఇద్దరి మధ్య విమర్శలు, ప్రతివిమర్శలు హోరెత్తాయి.

జిల్లా అంతా ఇంతేనా... ఏపీలో అధికార తెలుగుదేశం పార్టీకి కృష్ణాజిల్లా తలనొప్పిగా మారుతోంది. తెలుగుదేశం పార్టీకి ఈ జిల్లా పెట్టని కోట. కానీ గత కొంతకాలంగా జరుగుతున్న పరిణామాలతో టిడిపిలో ఒక రకమైన విభేదాలు కనిపిస్తున్నాయి. దానికి కారణం లేకపోలేదు. కొత్త, పాత నేతల మధ్య ఆధిపత్య పోరే కారణం. మొన్నటివరకు విజయవాడ ఎంపీ కేసినేని చిన్ని వర్సెస్ తిరువూరు ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు అన్నట్టు నడిచింది వ్యవహారం. ఇంకోవైపు మైలవరంలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వర్సెస్ మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నట్టు ఉంది పరిస్థితి. మరోవైపు విజయవాడ ఎంపీ కేసినేని చిన్ని వ్యవహారం కూడా తీవ్ర దమారం రేపు తోంది. నిత్యం ఆయన సోదరుడు కేశినేని నాని సంచలన ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. అయితే పరిస్థితి మాత్రం తెలుగుదేశం పార్టీలో అదుపుతప్పుతోందని అర్థం అవుతోంది.తిరువూరు ఎమ్మెల్యేగా ఉన్నారు కొలికపూడి శ్రీనివాసరావు. అమరావతి ఉద్యమ నేపథ్యం నుంచి వచ్చిన శ్రీనివాసరావుకు మంచి పేరు ఉండేది. విద్యావేత్త కూడా. సబ్జెక్టు పై స్పష్టమైన అవగాహన ఉంది. కానీ ఆయన దూకుడుగా ఉంటారు. చాలా ఆవేశంగా మాట్లాడతారు. ఈ అంశం పైన అయినా వేగంగా స్పందిస్తారు. ఈ క్రమంలోనే ఆయన అత్యంత వివాదాస్పదుడు అయ్యారు. సొంత పార్టీ శ్రేణులు వ్యతిరేకించడంతో టీడీపీ హై కమాండ్ ఎంపీ కేసినేని చిన్నికి తిరువూరు బాధ్యతలు అప్పగించింది. అప్పటినుంచి అక్కడ ఎమ్మెల్యే వర్సెస్ ఎంపీ అన్నట్టు పరిస్థితి మారిపోయింది. కేశినేని చిన్ని పై ఎమ్మెల్యే శ్రీనివాసరావు నిత్యం సంచలన ఆరోపణలు చేస్తూ వస్తున్నారు. అయితే తిరువూరు ఎమ్మెల్యేను పార్టీ నుంచి సస్పెండ్ చేసేందుకు మాత్రం టిడిపి వెనుకడుగు వేస్తోంది.మరోవైపు మైలవరం నియోజకవర్గంలో కూడా తెలుగుదేశం పార్టీలో విభేదాలు పతాక స్థాయికి చేరుకుంటున్నాయి. ఇక్కడ ఎమ్మెల్యేగా వసంత కృష్ణ ప్రసాద్ ఉన్నారు. మొన్నటి ఎన్నికలకు ముందు ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టిడిపిలో చేరారు. అంతకుముందు ఎన్నికల్లో వైసీపీ తరఫున పోటీ చేసిన వసంత కృష్ణ ప్రసాద్ దేవినేని ఉమామహేశ్వరరావు పై గెలిచారు. అయితే వసంత కృష్ణ ప్రసాద్ రాకతో దేవినేని ఉమామహేశ్వరరావు సీటు త్యాగం చేయాల్సి వచ్చింది. అయితే గెలిచిన తర్వాత వసంత కృష్ణ ప్రసాద్ వర్గం దేవినేని ఉమామహేశ్వరరావు వర్గాన్ని అణచివేస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. పైగా దేవినేని ఉమామహేశ్వరరావుకు ఇప్పటివరకు నామినేటెడ్ పదవి సైతం లభించలేదు. దీంతో ఆయన వర్గంలో సైతం తీవ్ర అసంతృప్తి ఉంది. అందుకే అక్కడ తరచూ విభేదాలు తలెత్తుతున్నాయి.మరోవైపు కేశినేని సోదరులు ఇద్దరు ఇప్పుడు జిల్లా రాజకీయాల్లో హీటెక్కిస్తున్నారు. మొన్నటి ఎన్నికలకు ముందు టిడిపికి గుడ్ బై చెప్పారు కేసినేని నాని. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన సోదరుడు చిన్ని చేతిలో ఓడిపోయారు. అంతకుముందు రెండు ఎన్నికల్లో టిడిపి తరపున గెలిచిన నాని పదేళ్లపాటు ఎంపీగా కొనసాగారు. అయితే టిడిపి నాయకత్వం పట్ల మంచి భావం ఉన్న స్థానిక పరిస్థితుల వల్ల ఆయన వైసీపీలోకి జంప్ చేయాల్సి వచ్చింది. అయితే ఈ పరిస్థితికి కారణం తన సోదరుడు చిన్ని అని రగిలిపోతున్నారు నాని. అందుకే టిడిపి నాయకత్వానికి దగ్గరయ్యే క్రమంలో సోదరుడు చిన్ని పై సంచలన ఆరోపణలు చేస్తూ వస్తున్నారు. అయితే కృష్ణాజిల్లాలో జరుగుతున్న ఈ విభేదాలను చెక్ పెట్టాల్సిన అవసరం నాయకత్వంపై ఉంది. లేకుంటే మాత్రం ఇబ్బందికరమే.

రెండు ప్రభుత్వాల్లో తేడా లేదు...

నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అంటే ఒకప్పుడు ఎమ్మెల్యేలు భయపడే వారు. ఆయన నిత్యం దేగకళ్లతో వారి పనితీరును గమనించే వారని ఒకింత కంట్రోల్ లో ఉండేవారు. కానీ 2024 ఎన్నికల్లో కొత్తవారు ఎన్నికయిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. చంద్రబాబు ఎదుట ఒకింత భయం నటిస్తున్నా నియోజకవర్గాల్లో వారు చేయాల్సింది చేస్తున్నారు. చంద్రబాబు ఇచ్చిన వార్నింగ్ లను అసలు లెక్క చేయడం లేదు. తమ పని తాము చేసుకుబోతున్నారు. గెలిచింది ఒకేసారి అయినప్పటికీ గత ఎన్నికల్లో ఖర్చు చేసిన డబ్బును సంపాదించుకోవడం కోసమే ఎక్కువ దృష్టి పెట్టారు. ఇది పార్టీని నియోజకవర్గాల్లో డ్యామేజీ చేస్తుంది.జనంలోనూ గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి పెద్దగా తేడా ఏం లేదన్న భావన ప్రజల్లో కలుగుతుంది. గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులనే ఇప్పటి కూటమి ప్రభుత్వం కూడా చేస్తుంది. అభివృద్ధి, సంక్షేమం, పెట్టుబడులు ఇవేమీ ఓట్లు సంపాదించి పెట్టే అవకాశాలు లేవని గుర్తించకపోవడమే అధికార పార్టీ చేస్తున్న తప్పిదం. గత ఎన్నికల్లో 164 స్థానాలు రావడంతో ఇక తమకు తిరుగులేదన్న ధీమాలో ఉన్నారు. కానీ పెరుగుతున్న ధరలు, లంచాలు, అవినీతి, అరాచకాలు ఈ ప్రభుత్వంలో కూడా ప్రజలకు స్పష్టంగా కనపడుతున్నాయి. దీంతో దెందూ దొందే అని ప్రజలు డిసైడ్ అయినట్లు కనిపిస్తుంది. రానున్న కాలంలో ఇది కూటమి ప్రభుత్వానికి రాజకీయంగా ఇబ్బందులుగా మారే అవకాశముందన్న విశ్లేషణలు కూడా వెలువడుతున్నాయి.వీళ్లకీ వాళ్లకీ పెద్దగా తేడా లేనప్పుడు ఎవరు వస్తే ఏం అన్న భావనలో ప్రజలు ఉన్నట్లు కనపడుతుంది. అమరావతినే తీసుకుంటే ఎన్నికలకు ముందు చెప్పింది వేరు. ఇప్పుడు జరుగుతుంది వేరు. గతంలో ఒకసారి ల్యాండ్ పూలింగ్ కు స్వచ్ఛందంగా రైతులు అమరావతికి భూములు ఇచ్చారు. కానీ ఇక ప్రతి పనికీ వరసగా భూ సేకరణ చేయాలని నిర్ణయించడం నియంతృత్వంగా ఆ ప్రాంత రైతులు కూడా భావిస్తున్నారు. ఫీజు రీఎంబర్స్ మెంట్ అందడం లేదు. ఆరోగ్య శ్రీసేవలు సక్రమంగా చేరడం లేదు. ప్రభుత్వ సేవల విషయంలోనూ పెద్దగా మార్పులేదు. దీంతో కూటమి ప్రభుత్వంపై ప్రజలకు రెండేళ్లలోనే భ్రమలు తొలిగిపోయాయని వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణల్లో కొంత వాస్తవముంది. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల లో కూడా అలజడి, వ్యతిరేకత మొదలైంది. చాపకింద నీరులా వ్యతిరేకత మొదలయిందన్న విశ్లేషణలు మాత్రం వెలువడుతున్నాయి. సో... కూటమి సర్కార్ పారాహుషార్.

లైన్ లో పెద్దిరెడ్డి ఉన్నారా...

తిరుపతి : వైసీపీ నాయకులు.. చాలా మందిపై కూటమి ప్రభుత్వం వచ్చాక కేసులు నమోదైన విషయం తెలిసిందే. మద్యం కుంభకోణంలో 3500 కోట్ల రూపాయల మేరకు బొక్కేశారన్న కేసు ఇప్పటికీ వెంటాడుతూనే ఉంది. జగన్ అప్పటి పీఏ.. కె, నాగేశ్వరరావుపై ప్రస్తుతం దృష్టిపెట్టారు. ఇక, అప్పట్లోనే జరిగిన మరిన్ని వివాదాలు.. హత్యలు.. శవం డోర్ డెలివరీ కేసులు.. నాయకులను వెంటాడుతున్నాయి. ఈ పరంపరలో ఇప్పుడు.. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వంతు వచ్చింది వైసీపీ హయాంలో పంచాయతీ, అటవీశాఖ మంత్రిగా పెద్దిరెడ్డి వ్యవహరించారు. ఆ సమయంలో కేంద్ర నిధులతో పంచాయతీల్లో రహదారులువేసే పనులు చేపట్టారు. ఇవి రాష్ట్ర వ్యాప్తంగాసాగాయి. ఆయా జిల్లాలో వైసీపీకి చెందిన వారు కాంట్రాక్టులు దక్కించుకు న్నారన్నది తెలిసిందే. అయితే.. ఇప్పుడు కేంద్రం నుంచి పనుల నాణ్యతపై సందేహాలు వచ్చాయి. ముఖ్యంగా కొన్ని జిల్లాల్లో రహదారులు పాడయ్యాయని.. ప్రస్తుతం పంచాయతీ రాజ్ అధికారులు కేంద్రానికి లేఖలుపంపారు. అయితే... తాము నిధులు ఇచ్చి, ఆయా పనులు చేపట్టి .. కేవలం నాలు గేళ్లు కూడా కాకుండానే ఎందుకు పాడయ్యాయని.. వీటిపై విచారణ చేయాలని కేంద్రం నుంచి రాష్ట్రానికి తాఖీదు అందింది. దీంతో పెద్దిరెడ్డి జమానాలో చేపట్టిన రహదారుల నిర్మాణం. ముఖ్యంగా ఆయన సొంత నిర్మాణ సంస్థ పీఎల్ఆర్ దక్కించుకున్న కాంట్రాక్టులు.. చేపట్టిన పనులు వంటివాటిపై విజిలెన్స్ అధికారులు దృష్టి పెట్టారు. ఈ మొత్తం వ్యవహారంలో 500 కోట్లరూపాయల మేరకు.. నిధులు సొంతం చేసుకున్నారన్న ఆరోపణలు వున్నాయి అప్పట్లో వీరిద్దరూ విడిపోవడానికి గల కారణాలపై ఎన్నో ఊహాగానాలు చెలరేగగా, దాదాపు నాలుగేళ్ల తర్వాత లలిత్ మోదీ తమ బ్రేకప్ వెనుక ఉన్న అసలు నిజాన్ని బహిరంగంగా వెల్లడించారు. తన సొంత జిల్లా చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి సంస్థ చేపట్టిన పనులు నాసిరకంగా ఉండడం.. ఇక్కడి రహదారులు రెండేళ్లకే ధ్వంసం కావడంతో ఆయా పనులపై విచారణ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. దీనిలో అవకతవకలు భారీగానే జరిగాయని విజిలెన్స్ అధికారులు భావిస్తున్నారు. దీనికితోడు కాంట్రాక్టర్ల ను కూడా బెదిరించి.. పీఎల్ ఆర్ సంస్థకే అన్ని పనులు కట్టబెట్టారన్న ఫిర్యాదులు కూడా ఉన్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో పెద్దిరెడ్డిపై చర్యలు ఖాయమని.. నిజాలు నిగ్గుతేలుతాయని చిత్తూరు రాజకీయ వర్గాలు అంటున్నాయి. కాగా.. గత ఏడాది అటవీ భూములు ఆక్రమించుకున్నారని.. పవన్ కల్యాణ్ విమర్శలు చేసినప్పటికీ.. వాటిపైచర్యలు ఏమయ్యాయో.. ఇప్పటికీ అంతుచిక్కడం లేదు.

మద్యం కేసులో జగన్ కు నోటీసులు

చిత్తూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలోనే సంచలనం చోటు చేసుకోనంది. మద్య కుంభకోణం దర్యాప్తు చేస్తున్న ఈడీ అధికారులు వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు నోటీసులు ఇవ్వబోతున్నారని ప్రచారం జరుగుతోంది. ఇన్నాళ్లు గత ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించిన వారి చుట్టూ తిరిగిన దర్యాప్తు ఇప్పుడు అంతి లబ్ధిదారులను గుర్తించే దిశగా సాగుతోందని టాక్ నడుస్తోంది. ఇప్పటికే కీలక ఆధారాలు సేకరించిన అధికారులు ఇప్పుడు జగన్ పాత్రపై విచారించేందుకు రెడీ అయ్యారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ కేసులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ అభియోగాలు ఆధారంగా ఈడీ అధికారులు కూడా వందల మందిని విచారించారు. బండిళ్ల కొద్ది సమాచారాన్ని సేకరించారు. వాటి ఆధారంగా కేసు దర్యాప్తును ముగించాలనే ఆలోచనలో ఉన్నారు. అందుకే ఇప్పటి వరకు లభించిన సాక్ష్యాలు, ఆధారాలను బట్టి కీలక వ్యక్తులను విచారిస్తారని తెలుస్తోంది. అందులో భాగంగానే త్వరలోనే జగన్‌కు నోటీసులు ఇచ్చి విచారణకు పిలుస్తారని అధికార వర్గాల్లో చర్చ నడుస్తోంది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మద్యం పాలసీ తీసుకొచ్చింది. రేట్లు పెంచి మద్యం వినియోగం తగ్గిస్తామని చెప్పిన వైఎస్ జగన్ కొత్త పాలసీతో ఆ పని చేస్తామన్నారు. అయితే ఇష్టం వచ్చినట్టు రేట్లు పెంచారు. ఇలా పెంచడం వెనుక వ్యక్తిగత లబ్ధి ఉందని కూటమి ప్రభుత్వం ఆరోపిస్తూ వచ్చింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత దర్యాప్తునకు ఆదేశించింది. ప్రత్యేకంగా సిట్ ఏర్పాటు చేసింది.అధికారంలోకి వచ్చిన మొదట్లో వైసీపీ ప్రభుత్వ పెద్దలు ఇష్టం వచ్చినట్టు రేట్లు పెంచారు. దీని వల్ల మద్యం విక్రయాలు భారీగా పడిపోయాయి. ప్రభుత్వ ఆదాయం కూడా తగ్గిపోయింది. అయితే మళ్లీ మద్యంపై ధరలు తగ్గించారు. దీంతో ఒక్కసారిగా విక్రయాలు పెరిగాయి. ఇలా చేయడంలో ఆర్థిక లావాదేవీలు ఉన్నాయనే ఆరోపణలు మొదటి నుంచి ఉన్నాయి. ఇలా భారీగా విక్రయాలు పెంచుకునే క్రమంలో లంచాలు ఇచ్చిన బ్రాండ్స్‌ను మాత్రమే ప్రమోట్ చేశారని, మిగతా బ్రాండ్స్‌ను ప్రజలకు అందుబాటులో ఉంచలేదని ప్రధాన ఆరోపణ. ఇలా చేయడం వల్ల బ్రాండ్ల బేస్ ప్రైస్‌ను బట్టి ఒక్కో బాటిల్‌పై 150 నుంచి 600 రూపాయలు వసూలు చేసినట్టు వచ్చిన ఆరోపణలపై ఇప్పుడు దర్యాప్తు సాగుతోంది. దీనికి తోడు మద్యం దుకాణాల్లో కేవలం డిజిటల్ పేమెంట్స్‌ను అనుమతి ఇవ్వకపోవడంపై కూడా అనుమానాలు ఉన్నాయి. అందుకే కూటమి వచ్చిన వెంటనే ఈ వ్యవహారంపై సమగ్రమైన దర్యాప్తుకు ఆదేశించింది. ఈ దర్యాప్తులో రాజ్‌కసిరెడ్డి కీలకంగా వ్యవహరించినట్టు తేలింది. అతన్ని అరెస్టు చేసి విచారిస్తున్న అధికారులు, సప్లై చెయిన్‌ను పట్టుకున్నట్టు తెలుస్తోంది. ఈ మొత్తం వ్యవహారంపై సిట్ ఇప్పటికే అభియోగపత్రం దాఖలు చేసింది. అందులో సంచలన విషయాలు వెల్లడించింది.

ఇప్పటి వరకు విచారణ ఎదుర్కొన్న వ్యక్తులు

మిథున్ రెడ్డి

విజయసాయి రెడ్డి

చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

రాజ్ కసిరెడ్డి

కృష్ణ మోహన్ రెడ్డి

ధనుంజయ్ రెడ్డి

పీ. నాగేశ్వర్ రెడ్డి

3500 కోట్ల రూపాయలు ప్రజాధనం లూటీ అయ్యిందని, అక్రమ మార్గాల్లో చెలామణి అయ్యిందని సిట్ స్పష్టం చేసింది.

విదేశాలకు చేరిందని కూడా సిట్ గుర్తించింది. ఈ కేసులో హవాలా హస్తం ఉందని రావడంతో ఈడీ ఎంట్రీ ఇచ్చింది. కీలక నిందితులను, సాక్ష్యులను విచారించింది. వాటి ఆధారంగానే జగన్‌కు నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది.

జగన్ కోసం షర్మిళ కు హ్యాండ్

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ షర్మిల చుట్టూ తిరుగుతున్న రాజ్యసభ సీటు వ్యవహారం ఇప్పుడు సరికొత్త మలుపు తిరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన తాజా రాజ్యసభ అభ్యర్థుల అధికారిక జాబితాలో ఆమె పేరు లేకపోవడం రాజకీయ వర్గాలను విస్మయానికి గురిచేసింది. ఏపీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన సమయం నుండి, ఆమెను కర్ణాటక లేదా ఇతర రాష్ట్రాల నుండి పెద్దల సభకు పంపుతారనే బలమైన ప్రచారం సాగింది. సాక్షాత్తూ రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ప్రచారం నడిచినప్పటికీ, చివరి నిమిషంలో ఆమెకు మొండిచేయి ఎదురుకావడం వెనుక ఢిల్లీ వేదికగా భారీ హైడ్రామా నడిచినట్లు రాజకీయవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యూహం వల్లనే షర్మిలకు రాజ్యసభ దక్కలేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. షర్మిలకు రాజ్యసభ సీటు దక్కితే పార్లమెంట్ వేదికగా ఆమె వాయిస్ మరింత బలంగా వినబడుతుంది. అదే సమయంలో రాష్ట్రంలో మరింత దూకుడుగా ఆమె పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు హోదా లభిస్తుంది. అది ఏపీలో కాంగ్రెస్ పునరుజ్జీవనానికి దారితీస్తుంది.ఇది అంతిమంగా జగన్ కు నష్టం జరుగుతుంది. ఎందుంటే వైసీపీ ఓటు బ్యాంక్ అంతా.. కాంగ్రెస్ ఓటు బ్యాంకే. దళితులు, క్రిస్టియన్లు, ముస్లింలు మొదటి నుంచి కాంగ్రెస్ ఓటు బ్యాంకుగా ఉండేవారు. జగన్ పార్టీ పెట్టుకున్నాక ఆయన వెంట వెళ్లారు. గత ఎన్నికల్లో పలు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల వల్లే వైసీపీ అభ్యర్థులు ఓడిపోయారు. ఈ ప్రమాదం గమనించిన జగన్ .. కాంగ్రెస్ బలోపేతం దిశగా అడుగులు వేయకుండా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. మొదట్లో ఇండీ కూటమి సపోర్టులో ఢిల్లీలో ధర్నా నిర్వహించారు. ఇటీవల గాఎఖీ సహా ఇతర అంశాల్లో కేంద్రానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. జగన్ మోహన్ రెడ్డి కాంగ్రెస్ హైకమాండ్‌కు ఇస్తున్న సిగ్నల్స్ కారణంగానే షర్మిలకు రాజ్యసభ సీటు చివరి క్షణంలో మిస్ అయినట్లుగా రాజకీయవర్గాలుచెబుతున్నాయి. రాబోయే రోజుల్లో జాతీయ స్థాయిలో ఎన్డీయే కూటమిని గద్దె దించేందుకు లేదా బిల్లుల విషయంలో అవసరమైనప్పుడు తాము ఇండియా కూటమికి మద్దతు ఇస్తామనే బలమైన సంకేతాలు పంపినట్లు ఢిల్లీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ఇటీవలి కాలంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలపై జగన్ చేసిన కొన్ని పరోక్ష వ్యాఖ్యలు, పార్లమెంట్‌లో గతంలో లాగా కాకుండా కొన్ని బిల్లుల విషయంలో తీసుకున్న తటస్థ వైఖరి.. కాంగ్రెస్ పెద్దలను ప్రసన్నం చేసుకోవడానికి ఆయన ఇచ్చిన శాంపిల్స్ అనే చర్చ నడుస్తోంది. షర్మిల వల్ల ఏపీలో కాంగ్రెస్‌కు వచ్చే తాత్కాలిక మైలేజ్ కంటే, జగన్ మోహన్ రెడ్డి ద్వారా జాతీయ స్థాయిలో లభించే రాజకీయ ప్రయోజనాలే ఎక్కువని కాంగ్రెస్ అధిష్టానం లెక్కలు వేసుకున్నట్లు కనిపిస్తోంది. కాంగ్రెస్ కేంద్రంలో అధికారం సాధించాలంటే దక్షిణాది సీట్లే కీలకం. ఉత్తరాదిలో ఆ పార్టీ తేలిపోతోంది. దక్షిణాదిలో ఇప్పటికి ఏపీ మినహా అన్నింటిలోనూ కాంగ్రెస్ లేదా మిత్రపక్షాల ప్రభుత్వాలు ఉన్నాయి. ఈ పొలిటికల్ ఈక్వేషన్స్ వల్లే కాంగ్రెస్ హైకమాండ్ షర్మిల సీటు విషయంలో వెనక్కి తగ్గిందని, ఫలితంగా ఆమెకు దక్కాల్సిన పదవి చివరి నిమిషంలో చేజారిందని భావిస్తున్నారు. వైఎస్ కుటుంబంలో మొదలైన ఆస్తి వివాదాలు, ఆరోపణలు ఇప్పుడు ఢిల్లీ పీఠాన్ని కూడా కదిలిస్తున్నాయి. తల్లి విజయమ్మతో ఆస్తి వివాదాలు, కోర్టు కేసులతో ఇబ్బందులు పడ్డ జగన్, ఈ రాజ్యసభ సీటును అడ్డుకోవడం ద్వారా చెల్లి షర్మిలకు గట్టి షాక్ ఇచ్చారని అనుకోవచ్చు. ఈ పరిణామాలు రాబోయే రోజుల్లో ఏపీ కాంగ్రెస్‌లో ఎలాంటి అంతర్గత కలహాలకు దారితీస్తాయో, షర్మిల తన తదుపరి వ్యూహాన్ని ఎలా అమలు చేస్తారో వేచి చూడాలి.

30 కిలోల బరువు తగ్గిన లోకేశ్

గుంటూరు : తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ ఐటీ, హెచ్ఆర్డీ మంత్రి నారా లోకేశ్ లుక్‌లో ఊహించని మార్పు కనిపిస్తోంది. ప్రతిపక్షంలో ఉండగా చేపట్టిన 'యువగళం' పాదయాత్రకు ముందు నుంచే బాడీ ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి పెట్టిన లోకేశ్, ఈ మధ్య మరీ స్లిమ్‌గా మారిపోయారని అంటున్నారు. అంతేకాదు మునుపటి కంటే చాలా యాక్టివ్‌గా కనిపిస్తున్నారని ప్రశంసలు అందుకుంటున్నారు. ఒకప్పుడు చాలా బొద్దుగా ఉండే లోకేశ్ ఏకంగా 30 కిలోల బరువు తగ్గారు. దీనికోసం ఆయన సెపరేట్ డైట్ ప్లాన్ చేసుకున్నారు. తన వెయిట్ లాస్ సీక్రెట్ ను యువనేత తాజాగా బయటపెట్టారు. దీంతో జంక్ ఫుడ్, ఊబకాయం సమస్యలతో సతమతమవుతున్న యువతీయువకులు లోకేశ్ డైట్ సీక్రెట్ గురించి విస్తృతంగా చర్చించుకుంటున్నారు. లోకేశ్ కామెంట్స్ వైరల్ సాధారణంగా బరువు తగ్గాలనుకునే వారు అన్నం పరిమాణాన్ని తగ్గిస్తారు. కానీ లోకేశ్ ఏకంగా రైస్‌కు పూర్తిగా దూరమయ్యారు. తాజాగా తన డైట్ ప్లాన్‌పై స్పందించిన లోకేశ్.. "నేనసలు రైస్ తినను, జీరో రైస్" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే అన్నం తన ఆహార జాబితా నుంచి పూర్తిగా తొలగించడమే తన తాజా వెయిట్ లాస్ వెనుక ఉన్న ముఖ్య కారణమని ఆయన స్పష్టం చేశారు. అధిక బరువు సమస్యను ఎప్పుడో అధిగమించినప్పటికీ, ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలనే ఆలోచనతోనే ఆయన ఈ సరికొత్త 'జీరో రైస్' డైట్‌ను ఫాలో అవుతున్నట్లు చెబుతున్నారు. లోకేశ్ తన బరువును, ఫిట్‌నెస్‌ను అదుపులో ఉంచుకోవడానికి కొన్నాళ్లుగా 'ఇంటర్మీటెంట్ ఫాస్టింగ్' అనే ప్రసిద్ధ పద్ధతిని అనుసరిస్తున్నారు. తన బిజీ షెడ్యూల్‌ను బట్టి ఆయన రోజులో 16:8 లేదా 18:6 ఫాస్టింగ్ పద్ధతులను పాటిస్తున్నారని చెబుతున్నారు. అంటే రోజులో 16 నుంచి 18 గంటల పాటు ఏమీ తినకుండా కఠినమైన ఉపవాసం ఉంటూ, మిగిలిన 6 నుంచి 8 గంటల వ్యవధిలో మాత్రమే ఆహారం తీసుకుంటారు. ఇందులో భాగంగానే ఆయన 'వన్ మీల్ ఏ డే' విధానాన్ని ఎంచుకున్నట్లు చెబుతున్నారు. రోజుకు కేవలం ఒక్క పూట మాత్రమే ఆహారం తీసుకుంటూ తన బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ)ను సమతుల్యంగా ఉంచుకుంటున్నారు. అయితే, ఆ ఒక్క పూట తినే భోజనంలో రైస్ లేకుండా చూసుకుంటూ.. శరీరానికి కావలసిన ప్రోటీన్లు, విటమిన్లు, ఫైబర్ సమృద్ధిగా ఉండేలా పక్కాగా ప్లాన్ చేసుకుంటున్నారని చెబుతున్నారు. ఇక లోకేశ్ డైట్ ప్లాన్ పై నిపుణులు కూడా పాజిటివ్ గానే స్పందిస్తున్నారు. ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్, జీరో రైస్ డైట్ వల్ల శరీరంలో మెటబాలిజం ' ఇది అత్యంత వేగవంతమైన, సురక్షితమైన మార్గమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

పెమ్మసాని జౌట్...

గుంటూరు : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి విషయంలో మంత్రి నారాయణ మాత్రమే అంతా చూసుకుంటారు. ఆయన పర్యవేక్షణలోనే పనులు జరగాలి. మంత్రి నారాయణ కూడా పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అధికారులను ఆదేశిస్తున్నారు. అయితే ఇటీవల కాలంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాత్రం ఇక్కడ కనిపించకపోవడం చర్చనీయాంశమైంది. పెమ్మసాని తప్పుకున్నారా?. తప్పించారా? అన్న చర్చ టీడీపీ వర్గాల్లోనే జరుగుతుంది. అమరావతి రాజధాని లో రైతుల నుంచి భూమిని సేకరించాలంటే కేంద్ర మంత్రి పెమ్మసాని వచ్చి రైతులకు కొంత నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. అయితే నారాయణ మాత్రం పెమ్మసాని జోక్యాన్ని పెద్దగా ఇష్టపడటం లేదని తెలిసింది. ఈ విషయాన్ని గ్రహించిన నాయకత్వం పెమ్మసానికి ఏవైనా పరోక్షంగా ఆదేశాలిచ్చిందా? అన్న అనుమానాలు కలుగుతున్నాయి.2014లోనూ మంత్రి నారాయణ అంతా తానే అయి అమరావతి పనులను చూశారు. నాడు రాష్ట్రమంత్రి పత్తిపాటి పుల్లారావు కూడా తోడుగా ఉన్నారు. మరొక విషయం ఏంటంటే...మంత్రి నారాయణపై చంద్రబాబు, లోకేశ్ పై అపార నమ్మకం ఉంది. ఆయన తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా పూర్తి చేస్తారన్న విశ్వాసం ఉంది. మంత్రి నారాయణకు, చంద్రబాబు కుటుంబానికి సంబంధం ఈనాటిది కాదు. కొన్ని దశాబ్దాలుగా వారి మధ్య నమ్మకమైన మైత్రి నడుస్తుంది. అయితే అమరావతి రాజధాని నిర్మాణంలో మరొకరు క్రెడిట్ కొట్టేయడానికి మంత్రి నారాయణ ఇష్టపడటం లేదని తెలిసింది. మంచైనా, చెడైనా తానే చూసుకుంటానన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేసినట్లు తెలిసింది.

చంద్రబాబు, లోకేశ్ లు కూడా రాజధాని అమరావతి పనుల విషయంలో మంత్రి నారాయణకే పూర్తి బాధ్యతలను అప్పగించారు. అలాగే ఏ విషయం ఉన్నా నారాయణతోనే చర్చిస్తున్నారు. అందుకే అమరావతి రాజధాని పనుల పర్యవేక్షణ, భాధ్యతలనుండి నుంచి, కేందమంత్రి పెమ్మసాని తెలివిగా తప్పుకున్నారా? అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. అధికారులు కూడా మంత్రి నారాయణ మాటకు మాత్రమే విలువ ఇస్తుండటంతో ఇక తన అవసరం ఇక్కడ లేదని పెమ్మసాని చంద్రశేఖర్ తనంతట తానుగానే అమరావతి పర్యవేక్షణ బాధ్యతల

పార్టీలకతీతంగా భూ దందాలు

నెల్లూరు : వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కావలి నియోజకవర్గంలో రకరకాల భూ దందాలు జరిగినట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి. వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమించి లేఔట్స్ వేశారు. అప్పటి అధికారులను మేనేజ్ చేసుకుని మరికొందరు ప్రభుత్వ, కాలువ భూములను పట్టా భూములుగా చూపించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. దానికి సంబంధించి అప్పటి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి ప్రధాన అనుచరుడు మన్నెమాల సుకుమార్ రెడ్డి మీదే ఆరోపణలు ఎక్కువగా వచ్చాయి. ఆయనతో పాటు మరో నలుగురు వేసిన లేఔట్లపై కూడా ప్రస్తుతం విజిలెన్స్ దర్యాప్తు జరుగుతోంది. అధికారులు లోతుల్లోకి వెళ్ళి దర్యాప్తు చేస్తుండటంతో అక్రమార్కులకు వణుకు పుడుతోందట. ఆ క్రమంలోనే వాళ్ళు సరికొత్త ఆలోచనలకు పదును పెట్టే తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారన్న ప్రచారం కలకలం రేపుతోంది. గత ఎన్నికల్లో కావలి ఎమ్మెల్యేగా కావ్య కృష్ణారెడ్డి గెలిచాక వైసీపీ హయాంలో వేసిన అక్రమ లేఔట్లపై విచారణ జరిపిస్తామని ప్రకటించారు. అందులో భాగంగానే ఇటీవల ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. అది తుది దశకు చేరుకుందనుకుంటున్న సమయంలో దర్యాప్తు అధికారుల మీద దౌర్జన్యాలు జరగడం కలరలం రేపుతోంది.

వీటి వెనక స్థానిక టిడిపి నేతలు ఉన్నారన్న మాటలతో ఇంకా షాకవుతున్నారట స్థానికులు. అసలు అక్రమ లేఔట్లపై దర్యాప్తు ప్రారంభించిన విజిలెన్స్ అధికారులకు మొదట రెవెన్యూ డిపార్ట్‌మెంట్ సహకరించలేదట. రికార్డులు ఇచ్చేందుకు కూడా కింది స్థాయి అధికారులు ఆసక్తి చూపలేదని తెలిసింది.చివరికి కలెక్టర్ ఆదేశాలతో రికార్డులు తెప్పించుకున్న విజిలెన్స్ అధికారులు సుమారు 78 లేఅవుట్లను పరిశీలించారు. ఇందులో చాలావరకు అక్రమాలు జరిగాయని ప్రాథమిక దర్యాప్తులో బయటపడిందని అంటున్నారు. ముగ్గురు వ్యక్తులు అప్పట్లో అధికారాన్ని అడ్డం పెట్టుకుని సుమారు 300 ఎకరాల్లో అక్రమ లేఔట్లు వేసినట్టు ప్రాథమిక అంచనాకి వచ్చారట. ప్రభుత్వ భూములకు దొంగ పట్టాలు సృష్టించి రిజిస్ట్రేషన్లు కూడా చేశారని.. వాటి విలువ ఇప్పుడు 100 కోట్లకు పైనే ఉంటుందని దర్యాప్తు అధికారులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చినట్టు తెలిసింది. ఈ క్రమంలో.. దీని నుంచి తప్పించుకునేందుకు అప్పట్లో అక్రమాలకు పాల్పడ్డ వాళ్ళంతా ఇప్పుడు టిడిపి ద్వితీయ శ్రేణి నేతలతో చీకటి ఒప్పందాలు చేసుకున్నారన్న ప్రచారం కావలిలో కాక రేపుతోంది. గత ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన నేతల బండారం విజిలెన్స్ ఎంక్వయిరీలో బయటపడుతూ ఉండడంతో వాళ్ళంతా ఉలిక్కిపడుతున్నారట. ఎలాగైనా దర్యాప్తును అడ్డుకోవాలనే ఉద్దేశ్యంతో అధికార పార్టీ నేతలకు టచ్ లోకి వెళ్లినట్టు చెప్పుకుంటున్నారు. ఆ టచ్చింగ్స్ కారణంగానే కావలి ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రామకృష్ణ విజిలెన్స్ అధికారులపై దౌర్జన్యానికి పాల్పడ్డారని సొంత పార్టీలోనే మాట్లాడుకుంటున్నారు. వైసీపీ హయాంలో అప్పటి ఎమ్మెల్యేకి అత్యంత సన్నిహితంగా ఉన్న కీలక నేత ఒకరు.. ఇప్పుడు టిడిపి నేతలకు వెనకుండి గైడ్ చేస్తున్నారన్న గుసగుసలు సైతం వినిపిస్తున్నాయి. మరోవైపు ఇప్పటికే అక్రమ లేఔట్లకు సంబంధించిన సూత్రధారులను గుర్తించిన విజిలెన్స్ అధికారులు.. వారికి సహకరించిన రియలెస్టేట్ బ్రోకర్స్, డాక్యుమెంట్ రైటర్ల వివరాలు సేకరిస్తున్నారట. దొరికిన వాళ్ళ నుంచి స్టేట్మెంట్స్ రికార్డు చేసే కార్యక్రమం కూడా నడుస్తోందని అంటున్నారు.అయితే విజిలెన్స్ విచారణకు సహకరించొద్దంటూ బ్రోకర్లు, డాక్యుమెంట్ రైటర్స్‌ను కూడా సదరు సదరు కీలక నేతే బెదిరిస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. దర్యాప్తు పూర్తి చేసి నెలాఖరులోపు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని అధికారులు గట్టిగా పనిచేస్తుంటే.. అది పూర్తయితే తమపై క్రిమినల్ కేసులు పెట్టే ప్రమాదం ఉందని అక్రమార్కులు భయపడుతున్నారట. అందుకే ఎంక్వయిరీని ఆలస్యం చేసేందుకు.. స్థానిక ద్వితీయ శ్రేణి టిడిపి నేతలను రెచ్చగొట్టి అధికారుల మీదకు పంపుతున్నారన్నది లోకల్ టాక్. మా లేఔట్స్ మీద విచారణ చేసే అధికారం ఎవరిచ్చారంటూ విజిలెన్స్ అధికారులను బెదిరించడం కూడా టిడిపి ద్వితీయ శ్రేణి నేతల ప్లాన్‌లో భాగమేనని, అక్రమార్కులే తెరవెనుక ఉండి వాళ్లని పురమాయిస్తున్నారన్న ప్రచారం కావలిలో జరుగుతోంది. టీడీపీ నాయకులు దాడి చేసిన వ్యవహారాన్ని ఇప్పటికే విజిలెన్స్ ఉన్నతాధికారులు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లారట. సదరు నేతపై కేసు నమోదు చేసినప్పటికీ దీనికి సంబంధించి అటు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గానీ.. జిల్లా అధ్యక్షులు, అదే నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీ బీద రవిచంద్ర గాని నోరు మెదపకపోవడం వలు అనుమానాలకు తావిస్తోందని సొంత పార్టీ నాయకులే గుసగుసలాడుకుంటున్నారు. ఇన్ని ఆటంకాల మధ్య అక్రమ లేఔట్స్‌పై విజిలెన్స్ విచారణ నిష్పక్షపాతంగా జరుగుతుందా..? అక్రమార్కులపై క్రిమినల్ కేసులు పెడతారా అనేది ఉత్కంఠ గా మారింది.

రాజ్యసభ ఎన్నికల కోసం పక్కా వ్యూహం

విజయవాడ : ఏపీలో రాజ్యసభ లెక్క తేలింది. టిడిపి నుంచి ముగ్గురు.. జనసేన నుంచి ఒకరు ఖరారు అయ్యారు. టిడిపి నుంచి సానా సతీష్, భాష్యం రామకృష్ణ, చింతకాయల విజయ్ పేరు ఖరారు చేశారు.టిడిపి అధినేత చంద్రబాబు రాజ్యసభ ఎన్నికలో పక్కా వ్యూహం అమలు చేసినట్లు తెలుస్తోంది. సామాజిక సమీకరణలు, ప్రాంతాలవారీగా బ్యాలెన్స్ చేయడం, పార్టీకి ఉన్న నమ్మకమైన కేడర్ కు ప్రాధాన్యత ఇవ్వడం అనే అంశాల ఆధారంగా ఈ ముగ్గురి ఎంపిక జరిగింది. కాపు బీసీ సామాజిక వర్గాలకు ప్రాధాన్యమిస్తూనే.. విద్యారంగంలో గుర్తింపు ఉన్న వ్యక్తులకు, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన యువనాయకత్వానికి ఈసారి పెద్దపీట వేశారు. బిజెపి, జనసేన నాయకత్వంతో మాట్లాడిన తర్వాత మాత్రమే తుది నిర్ణయం తీసుకున్నారు. ముగ్గురు ఎంపిక వెనుక పార్టీ పట్ల విధేయత దాగి ఉంది. ముఖ్యంగా ముగ్గురు నారా లోకేష్ కు అత్యంత సన్నిహితులు కావడం విశేషంసానా సతీష్ కు మరోసారి కొనసాగింపు లభించింది. గత కొంతకాలంగా పార్టీలో ఆయన క్రియాశీలకంగా ఉన్నారు. పారిశ్రామిక వ్యాప్తంగా కూడా గుర్తింపు ఉంది. నిత్యం నారా లోకేష్ వెంట ఉండేవారు. ఆయన పాదయాత్ర చేసిన సమయంలో కూడా కీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. భాష్యం రామకృష్ణ తెర వెనుక రాజకీయ సేవలు అందిస్తూ వచ్చారు. టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా సహకారం అందించారు. మొన్నటి ఎన్నికల్లో గుంటూరు ఎంపీ టికెట్ ఆశించారు. కానీ వీలు పడలేదు. రాజ్యసభ పదవి దక్కింది. ఇక చింతకాయల విజయ్ గురించి చెప్పనవసరం లేదు. తండ్రి మాదిరిగానే దూకుడు కలిగిన నేత. ఐటీడీపీకి విశేష సేవలు అందించారు. ఆయనకు రాజ్యసభ పదవి ఇవ్వడం ద్వారా యువతకు, పార్టీ నమ్మకస్తులకు చంద్రబాబు సరైన గుర్తింపు ఇచ్చారని చర్చ జరుగుతోందిఈ ముగ్గురి ఎంపిక వెనుక ఉన్న అసలు వ్యూహం లోకేష్. పార్టీలో యువతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. మొన్న పొలిట్ బ్యూరోతో పాటు అన్ని రకాల కార్యవర్గాల్లో యువతను నియమించారు. ఇప్పుడు రాజ్యసభలో సైతం ఈ ముగ్గురు యువ నాయకులను తీసుకున్నారు. పార్టీ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ కీలక నియామకం చేపట్టారు. ఉత్తరాంధ్ర నుంచి విజయ్ ను తీసుకోవడం విశేషం. బీసీ సామాజిక వర్గానికి చెందిన వారు కావడం, యువనేత కావడంతో చివరి నిమిషంలో ఆయన వైపు మొగ్గు చూపారు చంద్రబాబు. మొత్తానికి అయితే సుదీర్ఘ కసరత్తు తరువాత చంద్రబాబు రాజ్యసభ సభ్యులను ఎంపిక చేయడం విశేషం.

కర్నూలులో వైసీపీ వర్సెస్ వైసీపీ

కర్నూలు : కర్నూలులో అధికార పార్టీ, ప్రతిపక్షం పోరు కాస్త..వైసీపీ వర్సెస్ వైసీపీ అన్నట్టు మారిపోయింది. టీడీపీలోని ఒక వర్గం పరోక్షంగా ప్రతిపక్ష నేతల మధ్య మంట పెట్టిందనే ప్రచారం జరుగుతున్న వేళ..కర్నూలు వైసీపీలో అంతర్గత పోరు వీధికెక్కుతోంది. ఏకంగా సోషల్ మీడియా వేదికగా నాయకులు దుమ్మెత్తి పోసుకోవడం హాట్ టాపిక్ అవుతుంది. వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, వైసీపీ కర్నూలు నగర అధ్యక్షుడు అహ్మద్ అలీ ఖాన్ మధ్య సోషల్ మీడియా వార్ ఒక రేంజ్‌లో నడుస్తోంది. వచ్చే ఎన్నికల్లోనూ కర్నూలు సీటు మైనారిటీకి వెళ్తుందని ఎస్వీ మోహన్ రెడ్డి కుట్ర చేస్తున్నారని.. టీడీపీ కన్న వైసీపీ జిల్లా అధ్యక్షులు ఎస్వీ వర్గం తనపై కక్ష కట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు అహ్మద్ ఖాన్వారం పది రోజుల క్రితం కర్నూలు వేదికగా రాష్ట్ర మంత్రి టీజీ భరత్, ఎస్వీ మోహన్ రెడ్డి, బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి మధ్య మాటలు మంటలు చెలరేగాయి. అవి అలా చల్లారాయో లేదో ఇప్పుడు వైసీపీలో అంతర్గత పోరు కాక రేపుతోంది. పార్టీ కర్నూలు నగర అధ్యక్షుడు అహ్మద్ అలీఖాన్ ఐటీడీపీ జిల్లా అధ్యక్షుడితో, ఎస్వీ మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా ఫోన్‌లో మాట్లాడిన మాటలు ఇప్పుడు బయటికి వచ్చాయి. వాయిస్ రికార్డ్ చేసిన ఐటీడీపీ ప్రతినిధి దాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. అంతకు ముందు కర్నూలులో ఎస్వీ మోహన్ రెడ్డి, జక్కంపూడి రాజా, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి చేసిన ఆందోళన విషయంలో కూడా అహ్మద్ ఖాన్ ఎస్వీకి వ్యతిరేకంగా కామెంట్స్ చేశారు. ఆయన వైసీపీలో వెనుకబడ్డారని, దాన్ని నిలబెట్టుకోడానికి నానా తంటాలు పడుతున్నాడని అహ్మద్ ఖాన్ అన్నట్లుగా చెబుతున్నారు.కర్నూలులో వైసీపీ చేపట్టిన ఆందోళనలో జక్కంపూడి రాజా, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి మాత్రమే హైలైట్ అయ్యారంటూ ఐటీడీపీ ప్రతినిధితో ఫోన్ కన్వర్జేషన్‌లో మాట్లాడారు వైసీపీ నగర అధ్యక్షుడు అహ్మద్ ఖాన్. ఎస్వీ మోహన్ రెడ్డి వన్ మ్యాన్ షో చేస్తున్నారంటూ సొంత పార్టీ నేతపై నెగెటివ్ కామెంట్స్ చేశారాయన. సరిగ్గా ఈ పాయింట్స్‌నే తమకు అనుకూలంగా మల్చుకునేందుకు టీడీపీ వ్యూహాలు రచిస్తోంది. వైసీపీలో అంతర్గత విభేదాలు గట్టిగా ఉన్నాయని ప్రాజెక్ట్ చేస్తూ..ఆడియో రికార్డ్‌ను పోస్ట్ చేసింది టీడీపీ సోషల్ మీడియా టీమ్. ఇదే ఇప్పుడు ప్రతిపక్ష పార్టీలో మంటలు పుట్టిస్తోంది. పార్టీ జిల్లా అధ్యక్షుడికి వ్యతిరేకంగా కర్నూల్ నగర అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలతో క్యాడర్లో అయోమయ పరిస్థితి ఏర్పడింది. అటు ఎస్వీకి చెందిన సోషల్ మీడియా టీమ్ కూడా అహ్మద్ అలీఖాన్ పేరు ప్రస్తావించకుండా కొన్ని పోస్ట్‌లు పెట్టడం కలకలం రేపుతోంది. మరికొందరు సోషల్ మీడియాలోనే అహ్మద్ అలీఖాన్‌ను నిలదీస్తున్నారు.కర్నూలు వైసీపీలో ముగ్గురు కీలక నేతలు యాక్టివ్‌గా పనిచేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీ మోహన్ రెడ్డి, హఫీజ్ ఖాన్, నగర అధ్యక్షుడు అహ్మద్ అలీఖాన్ మూడు గ్రూప్‌లు విడిపోయి యాక్టివిటీ నడిపిస్తున్నారు. పార్టీ అధికారంలో ఉన్నన్నాళ్ళు హఫీజ్ ఖాన్, ఎస్వీ మోహన్ రెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేది. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నా పోరు మాత్రం ఆగడం లేదు. అది చాలదన్నట్లుగా అహ్మద్ ఖాన్ వాయిస్ రేజ్ చేయడంతో పాటు ఆయన ఆడియో కాల్ టీడీపీ సోషల్ మీడియా టీమ్‌కు చిక్కడం మరింత చర్చనీయాంశంగా మారింది. రాయలసీమకు ముఖద్వారంగా ఉన్నా కర్నూలు వైసీపీలో నడుస్తున్న అంతర్గత పోరుపై పార్టీ అధిష్టానం ఎలా రియాక్ట్ అవుతుందో వేచి చూడాలి మరి.

కార్గో వ్యతిరేక ఉద్యమం

శ్రీకాకుళం : అసెంబ్లీ ఎన్నికల్లో పలాస నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచారు గౌతు శిరీష. ఇప్పుడు ఆమెకే నియోజకవర్గంలో సరికొత్త సమస్యలు ఎదురవుతున్నాయట. పార్టీ పవర్‌లో ఉండటం, తమ కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన, జిల్లా వాసి కింజరాపు రామ్మోహన్ నాయుడు కేంద్ర మంత్రిగా ఉండటంతో పలాసకు ఓ మంచి ప్రాజెక్ట్ తీసుకురావాలని భావించారట ఎమ్మెల్యే. ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పూర్తి చేయటంతో పాటు ఉపాధి అవకాశాలు సృష్టించేలా ప్రాజెక్ట్ కోసం ప్రయత్నించారామె. ఆ క్రమంలోనే పలాస ప్రాంతంలో కార్గో ఎయిర్ పోర్ట్ పెట్టాలని నిర్ణయించారు. ఇక్కడికి ఆ ప్రాజెక్ట్ వస్తే ఉద్దానం ప్రాంతం అభివృద్ధి అవుతుందంటూ ప్రచారం మెదలు పెట్టారు. అందుకు అవసరమైన భూ సేకరణ కోసం కేంద్ర, రాష్ట్ర మంత్రులతో పాటు ఎమ్మెల్యేగా గౌతు శిరీష కూడా స్థానికులతో మాటాడే ప్రయత్నం చేస్తున్నారట. కానీ పాలకులు చెబుతున్న అభివృద్ధి మాటల్ని స్థానికులు విశ్వసించడం లేదు. పైగా పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక ఉద్యమం మొదలైంది. మాకసలు అది వద్దే వద్దంటూ పలాస, వజ్రపుకొత్తూరు మండలాల్లోని గ్రామాల ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు.కలెక్టర్‌తో పాటు ఇతర ఉన్నతాధికారుల సమావేశాల్లో సైతం మా ప్రాంతానికి కార్గో ఎయిర్‌పోర్ట్ అవసరం లేదని చెప్పేస్తున్నారు. అందుకు వాళ్ళ రీజన్స్ వాళ్ళకు ఉన్నాయి. పెద్దగా ఉపాధి అవకాశాలు ఇవ్వని కార్గో ఎయిర్ పోర్టు కోసం వేలాది ఎకరాల్లో ఉన్న జీడి, కొబ్బరి, మామిడి తోటల్ని పణంగా పెట్టేలేమన్నది స్థానిక రైతుల మాట. దీని గురించే ఇప్పుడు పలాసతో పాటు శ్రీకాకుళం జిల్లాలో చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ఉద్దానం ప్రాంతంలోని పల్లెల్లో చాపకింద నీరులా కార్గో వ్యతిరేక ఉద్యమం విస్తరిస్తోంది. పచ్చని తోటల్ని కొట్టివేయడం తమకు ఇష్టం లేదని అంటున్నారు రైతులు. కొందరైతే కాస్త డిఫరెంట్‌గా, ఇంకాస్త గట్టిగా తమ వాదన వినిపిస్తున్నారు. వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించే ఫ్యాక్టరీ లాంటిది ఏదైనా వస్తే ఇష్టం లేకున్నా భవిష్యత్ కోసం భూములు ఇస్తాంగానీ. కేవలం కార్గో ఎయిర్‌పోర్ట్ పేరుతో పరిమితమైన ఉపాధి దక్కుతుందంటే అలాంటి ప్రయోజనం లేని త్యాగాలకు మేం సిద్ధంగా లేమని తెగేసి చెబుతున్నారు. పైగా మా భూమిని లాక్కుని భూ బ్యాంక్ సిద్ధం చేసుకుంటామంటే ఒప్పుకునే ప్రసక్తే లేదని అంటున్నారు.ఈ వ్యవహారం మొత్తం అటుచేరి ఇటు చేరి స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీషకు చుట్టుకుంటోందట. దశాబ్దాలుగా గౌతు ఫ్యామిలీకి అండగా నిలుస్తున్నారు ఇక్కడి ప్రజలు. సర్దార్ గౌతు లచ్చన్నకు ఉన్న పేరు గురించి ప్రత్యేకంగా మాట్లాడుకోవాల్సిన అవసరం లేదు. ఆయన కుమారుడు గౌతు శివాజీ సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా పనిచేయటంతో పాటు, మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. కానీ శివాజీ కుమార్తె అయిన శిరీషకు రాజకీయ పరిణితి లోపించిందని, ప్రజల మనోగతాన్ని తెలుసుకోలేకపోతున్నారన్న మాటలు ఎక్కువగా వినిపిస్తున్నాయి.

ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా వెళితే వాళ్ళకు మంచి చేయాలనుకోవడం ఏమోగానీ భవిష్యత్‌లో ఇబ్బందులు మాత్రం తప్పవంటూ టీడీపీ ద్వితీయ శ్రేణి నాయకులే హెచ్చరిస్తున్నారు. దీనిపై వైసీపీ కూడా ప్రశ్నాస్త్రాలు సంధిస్తోంది. మూలపేట పోర్ట్ దగ్గర వేలాది ఎకరాల భూమి సిద్ధంగా ఉన్నప్పుడు దానికి దగ్గర్లోనే ఇలా మరో భూ సేకరణ అవసరమా అన్నది ఫ్యాన్ క్వశ్చన్. ఈ పరిస్థితుల్లో ఎమ్మెల్యే కూడా ఉక్కిరి బిక్కిరి అవుతున్నట్టు తెలుస్తోంది. ప్రజల్లో వ్యతిరేకత ఉన్నా తమ ప్రాంతానికి వచ్చిన ప్రాజెక్ట్ విషయంలో అడుగు ముందుకేయాలా లేక ప్రజాభీష్టం పేరుతో ఆపేయాలో అర్థంగాక గందరగోళంలో ఉన్నట్టు చెప్పుకుంటున్నారు.

సైలెంట్ మూడ్ లోకి ఫైర్ బ్రాండ్లు

కడప : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఒక వింత వాతావరణం కొనసాగుతోంది. ఎవరి వల్ల పార్టీకి చెడ్డ పేరు వచ్చిందో.. వారు ఇప్పుడు యాక్టివ్ అవుతున్నారు. పార్టీలో సీనియర్లు సైలెంట్ అవుతున్నారు. ఈ భిన్న వాతావరణంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది. 2019 నుంచి 2024 మధ్య కొంతమంది నేతల వ్యవహార శైలితోనే పార్టీకి ఈ రకమైన ఇబ్బందులు వచ్చాయి. ప్రారంభంలో వారి మాటలు గొప్ప ఫ్యాషన్ గా అనిపించాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను సైతం ఆకర్షించాయి. కానీ రాను రాను ఆ నేతల తీరుతోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పతనస్థితికి చేరుకుందనేది పార్టీ క్యాడర్ కు తెలిసింది. పార్టీలో సీనియర్లు మౌనం వహించి.. దూకుడు కలిగిన నేతలు మాటలు పార్టీకి చేటు తెచ్చాయి అని ఆలస్యంగా తెలిసింది. అప్పటికే మూల్యం చెల్లించుకుంది పార్టీ. అయితే ఇప్పుడు క్యాడర్ తెలుస్తుంది కానీ.. నాయకత్వం తెలుసుకోకపోవడం పార్టీకి లోటు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫైర్ బ్రాండ్లుగా గుర్తింపు సాధించారు కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్, పేర్ని నాని, అంబటి రాంబాబు, ఆర్కే రోజా, జోగి రమేష్, గుడివాడ అమర్నాథ్, సిదిరి అప్పలరాజు.. ఇలా చెప్పుకుంటూ పోతే చాలామంది జూనియర్ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడే వారు. వారి మాటలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఎంతో ఇష్టంగా ఉండేవి. అయితే వారి మాటలు తటస్థులతోపాటు విద్యాధికులపై విపరీతంగా ప్రభావం చూపించాయి. దాని ఫలితమే 2024 ఎన్నికల్లో దారుణ పరాజయంవైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చేటు తెచ్చిన ఆ దూకుడు నేతలను జగన్మోహన్ రెడ్డి పక్కన పెట్టినట్లు కనిపించారు ప్రారంభంలో. గత అనుభవాల దృష్ట్యా సీనియర్ల సేవలను వినియోగించుకుంటానని జగన్ చెప్పుకొచ్చారు. అందుకు తగ్గట్టుగానే సీనియర్లుగా ఉన్న ధర్మాన, బొత్స లాంటి నేతలు మాట్లాడడం ప్రారంభించారు. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వచ్చాయని అంతా భావించారు. కానీ ఆ సరదా ఆ సంతోషం ఎన్నో రోజులు నిలవలేదు. ఎవరైతే బూతులు మాట్లాడారో.. అడ్డగోలుగా వ్యవహరించారో.. అటువంటి నేతలు మళ్లీ తెరపైకి వస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి వారికి ప్రాధాన్యమిస్తున్నట్టు కనిపిస్తున్నారు. దీంతో సీనియర్లుగా ఉన్న ధర్మాన లాంటి వారు మళ్లీ మౌనం పాటిస్తున్నారు. ఇలా అయితే కష్టమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిట్టూరుస్తున్నారు.

అమరావతి కోసం వైసీపీ లీగల్ ఫైట్...

విజయవాడ : అమరావతిలో రాజధాని నిర్మాణం ఒక ఎత్తయితే అందుకోసం భూములు ఇచ్చిన రైతుల సమస్యలు మరోఎత్తు. ఒకవైపు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతుంటే ఇంకోవైపు రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు, రెండో విడత భూ సమీకరణకు సంబంధించిన సమస్యలు ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి. సరిగ్గా ఇక్కడే కొత్త అస్త్రాలకు పదును పెడుతోందట ప్రతిపక్ష పార్టీ. బాధిత రైతుల తరపున వైసీపీ డైరెక్ట్‌గా యాక్షన్‌లోకి దిగే ప్రయత్నంలో ఉన్నట్టు తెలుస్తోంది. దానికి సంబంధించి ఆగమేఘాల మీద పార్టీ తరపున ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయడమే ఇందుకు ఉదాహరణ అంటున్నారు పరిశీలకులు. రాజధాని ప్రాంతానికి చెందిన కొందరు రైతులు తాజాగా వైసీపీ అధ్యక్షుడు జగన్‌ను కలిశారు. వాళ్ళు తమ సమస్యల్ని చెప్పిన వెంటనే పార్టీ కమిటీలు ఏర్పాటవడం చూస్తుంటే ఈ విషయంలో విపక్షం ఎంత సీరియస్‌గా ఉందో అర్థమవుతోందని అంటున్నారు ఈ వ్యవహారాలను దగ్గరగా గమనిస్తున్న వాళ్ళు. అమరావతి రైతుల సమస్యల్ని క్షేత్రస్థాయి పరిశీలించడం కోసం పార్టీ తరపున కీలకమైన సీఆర్డీఏ కమిటీ ఏర్పాటైంది. బలవంతపు భూ సమీకరణకు తాము వ్యతిరేకమని.. తాము అధికారంలోకి వచ్చాక అవసరమైతే భూముల్ని తిరిగి ఇచ్చే అంశాన్ని కూడా పరిశీలిస్తామని జగన్ చెప్పడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది.ప్రభుత్వం చెబుతున్నట్టు అమరావతిలో అంతా పారదర్శకంగా ఏమీ లేదని, చాలా మందికి తీవ్రమైన అన్యాయం జరుగుతోందన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే వైసీపీ ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోందని అంటున్నారు. 400 మందికి పైగా రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఇంకా కేటాయించాల్సి ఉందని చెప్పుకుంటున్నారు. కొన్ని భూములపై కోర్టు కేసులు కొనసాగుతుండగా.. వాటి పరిష్కారం తర్వాతే ప్లాట్లు కేటాయిస్తామని అంటోందట ప్రభుత్వం. లంక భూములకు సంబంధించిన సమస్యలు కూడా ఇంకా పూర్తిగా పరిష్కారం కాలేదని తెలుస్తోంది. రెండు వేలకుపైగా ప్లాట్లు వివిధ కోర్టు వివాదాల్లో ఉన్నాయనే చర్చ కూడా జరుగుతోంది. ఇలా అధికారికంగా వెలుగులోకి వచ్చిన సమస్యలతో పాటు.. బయటకు రాని ఇబ్బందులు కూడా చాలానే ఉన్నాయని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. కోర్టులకు వెళ్లే స్థోమత లేక.. ప్రభుత్వాన్ని ఎదిరించే ధైర్యం చాలని చాలామంది రైతులు తమ సమస్యలను బయటపెట్టలేకపోతున్నారని వైసీపీ నేతలు గుర్తించినట్లు సమాచారం. అలాంటి వారికి అండగా ఉండి న్యాయ సహాయం అందించడమే లక్ష్యంగా ప్రత్యేక వ్యవస్థను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. కృష్ణా, గుంటూరు జిల్లాల వైసీపీ అధ్యక్షులు పేర్ని నాని, అంబటి రాంబాబులతో పాటు దేవినేని అవినాష్, లేళ్ళ అప్పిరెడ్డి, మొండితోక అరుణ్ కుమార్, నందిగం సురేష్, దొంతిరెడ్డి వేమారెడ్డి, వనమా బాల వజ్రబాబులకు ఈ కీలక కమిటీలో చోటు కల్పించారు. కోర్టుల్లో పోరాడేందుకు పార్టీ లీగల్ సెల్ నుండి పొన్నవోలు సుధాకర రెడ్డి లాంటి వాళ్ళను కూడా రంగంలోకి దించారు. ఇప్పటివరకు రాజధాని విషయంలో అధికార కూటమి వాదనలే ఎక్కువగా వినిపించాయని, అందుకే రైతుల సమస్యల పేరుతో వైసీపీ ప్రత్యామ్నాయ వేదికను సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది. మొదటి విడతలో రిటర్నబుల్ ప్లాట్లు అందని రైతులు, రెండో విడత భూ సమీకరణలో సమస్యలు ఎదుర్కొంటున్న వాళ్ళు, కోర్టుల చుట్టూ తిరగలేని బాధితులు.. ఇలా అన్ని వర్గాల వాళ్ళను సపోర్ట్ చేయడమే ప్రతిపక్ష పార్టీ అజెండాగా కనిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో అమరావతి రైతులు ఏం కోరుకుంటే అది చేస్తాం.. బలవంతపు భూసేకరణ అనేదే ఉండదు.. అవసరమైతే భూములు వెనక్కు ఇస్తాం. ప్రస్తుతానికి మనం చేయగలిగింది న్యాయ పోరాటం మాత్రమేనన్న జగన్ మాటల చుట్టూ గట్టి చర్చలే జరుగుతున్నాయి. ఇదే సమయంలో తమ మావిగన్ ప్రతిపాదన అయితే అమరావతి ప్రాంత రైతుల నుంచి మరోసారి భూములు తీసుకోవాల్సిన అవసరం ఉండదన్న వాదనను తెరపైకి తెస్తోంది వైసీపీ. మొత్తం మీద అమరావతి రైతుల సమస్యలను కేంద్రంగా చేసుకుని వైసీపీ లీగల్ అస్త్రంతో డైరెక్ట్ వార్ డిక్లేర్ చేసినట్టేనన్నది విస్తృతాభిప్రాయం.

అంగుళూరులో అక్రమంగా గ్యాస్ రీ ఫీల్లింగ్

దేవి పట్నం : మండలంలో పూడిపల్లి పంచాయితీ అంగుళూరు గ్రామంలో గ్యాస్ అక్రమ విక్రయాలకు అడ్డాగా మారింది. నిత్యం పదుల సంఖ్యలో సిలిండర్లు వ్యాపారం జోరుగా సాగుతోంది. పక్కా సమాచారంతో విజిలెన్స్ ఎస్పి రామ్ కుమార్ ఆదేశాల మేరకు విశ్వసనీయ సమాచారంతో విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు శనివారం అక్రమ గ్యాస్ రీ ఫిల్లింగ్ పై ఆకస్మికంగా దాడి చేశారు. ఈ దాడిలో అంగుళూరు గ్రామానికి చెందిన అప్పన్న బాబు నుంచి సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు. ఎటువంటి లైసెన్స్ లేకుండా అక్రమ నిల్వలు ఉంచి గ్యాస్‌ను రీఫిల్లింగ్ చేస్తూ అధిక మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నారు. డొమెస్టిక్ సిలిండర్ నుంచి వాణిజ్య సిలిండర్లకు గ్యాస్ రీఫిల్లింగ్ చేసేందుకు అవసరమైన ఒక మోటారు , ఒక వెయింగ్ మిషన్ కూడా అక్రమార్కులు ఉపయోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. యంత్రపరికరాలను కూడా అధికారులు పట్టుకున్నారు. అక్రమ గ్యాస్ సిలిండర్లు వ్యాపారం ఎన్నో రోజులుగా ఒక కుటీర పరిశ్రమలా నిర్వహిస్తూ నెలనెలా వేలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో అక్రమ సిలిండర్లు వ్యాపారంపై అధికారులు ప్రత్యేక నిఘాపెట్టారు. ఈ తనిఖీల్లో విస్తుపోయే నిజాలు

బయటపడడంతో అధికారులు కంగుతిన్నారు. ఈనేపథ్యంలో పక్కా సమాచారంతో షాప్ పై దాడి చేశారు. ఎస్ఐ షరీఫ్ తన సిబ్బందితో గ్రామానికి చేరుకొని పరిస్థితిని పర్యవేక్షించారు. ఎట్టకేలకు అక్రమ గోడౌన్ వ్యవహారం బయటపడడం మండలంలో చర్చనీయాంశమైంది. ఈ తనిఖీల్లో విజిలెన్స్ ఇన్స్పెక్టర్ టి నాగ వెంకటరాజు, విజిలెన్స్ ఏజీ లక్ష్మీనారాయణ,ఆర్ ఐ బులక్ష్మి,వీఆర్వో సాలీమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి జిల్లాలో 'రియల్' బూమ్ షురూ

విశాఖపట్టణం : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా జిల్లాల వారీగా అభివృద్ధిపై ఫోకస్ పెట్టింది. ఆయా రంగాల వారీగా ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ జిల్లాలకు పరిశ్రమలు, కంపెనీలను తీసుకొచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. రాష్ట్రంలో ఇండస్ట్రియల్ హబ్‌లను ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం.. పారిశ్రామిక ప్రగతితో నగరాలు, పట్టణాలతో పాటుగా పల్లె ప్రాంతాల రూపురేఖలు మార్చే ప్రణాళికల్ని సిద్ధం చేస్తోంది. కూటమి ప్రభుత్వ ప్రయత్నాలతో రాష్ట్రానికి పరిశ్రమలు వస్తుండటంతో.. జిల్లాల్లో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటోంది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతంలోని అనకాపల్లి జిల్లా పారిశ్రామిక ప్రగతి వైపు వేగంగా అడుగులు వేస్తోంది. ఒకప్పుడు బెల్లం, చెరకు, మామిడికి ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా ఇప్పుడు పరిశ్రమలను ఆకర్షించడంలో ముందంజలో ఉంది. ఆర్ఎస్ఎల్ఆర్ మిట్టల్, వారీ ఎనర్జీస్, లారస్ ల్యాబ్స్, బ్లూజెట్ హెల్త్‌కేర్ లిమిటెడ్, లిథియం అయాన్ సెల్ ఫ్యాక్టరీ తదితర కంపెనీలు అనకాపల్లి జిల్లాలో ఏర్పాటవుతున్నాయి. ఆర్ఎస్ఎల్ఆర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభం కావడంతోపాటు.. నక్కపల్లి రెవెన్యూ డివిజన్‌గా ఏర్పడటంతో ఈ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోంది.అనకాపల్లి జిల్లాలోని పరవాడ, అచ్యుతాపురంలో అపార్ట్‌మెంట్లు, ఇండిపెండెంట్ ఇళ్ల నిర్మాణం ఊపందుకుంది. ఎస్ రాయవరం, నక్కపల్లి, యలమంచిలి, పాయకరావుపేట మండలాల్లో స్థిరాస్థి రంగం ఇటీవలి కాలంలో బాగా పుంజుకుందని చెబుతున్నారు. గతంలో అనకాపల్లి జిల్లాలో ఎకరం భూమి రూ.30 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఉండేదని.. ఇప్పుడు ఎకరా రూ.కోటి వరకు పలుకుతోందని టాక్ వినిపిస్తోంది. విశాఖపట్నం తర్వాత రియల్ ఎస్టేట్ వ్యాపారులు అనకాపల్లి జిల్లావైపు చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పలువురు వ్యాపారులు అనకాపల్లి జిల్లాలో స్థలాల కొనుగోలుపై ఫోకస్ పెట్టినట్లు చెబుతున్నారు. నక్కపల్లి ప్రాంతంలో ఏర్పాటవుతున్న ఆర్ఎస్ఎల్ఆర్ మిట్టల్ ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాల్లో స్థలాలకు గిరాకీ పెరిగిందంటున్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతంలో భూముల ధరలు మరింత పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. పరిశ్రమల ఏర్పాటు వల్ల భూములకు డిమాండ్ పెరగడంతో ఇటీవల కాలంలో ఈ జిల్లాలో రిజిస్ట్రేషన్లు కూడా భారీగా పెరిగాయి.అనకాపల్లి జిల్లాలోని రాంబిల్లి నుంచి భోగాపురం వరకు సెమీ రింగ్ రోడ్డు కూడా సిద్ధమవుతోంది. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే గంటన్నరలోనే భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లొచ్చు. సెమీ రింగ్ రోడ్డు రాకతో అనకాపల్లి జిల్లా మరింత అభివృద్ధి చెందడం ఖాయమంటున్నారు. అనకాపల్లి జిల్లాలో ఏర్పాటైన, త్వరలోనే రాబోతున్న పరిశ్రమలకు ఎయిర్‌పోర్టు అనుసంధానం వరంగా మారనుంది. అంతే కాకుండా తుని, పాయకరావుపేట సమీపంలో ఎయిర్ స్ట్రిప్ ప్లాన్ చేస్తున్నారు. అనకాపల్లి - పాయకరావు పేట జాతీయ రహదారి వెంట చిన్న చిన్న వ్యాపారాలు మొదలయ్యాయి. విశాఖపట్నంతో అనకాపల్లి జిల్లాకు రోడ్డు అనుసంధానం కూడా పెరగడం కూడా కలిసి వస్తుందని భావిస్తున్నారు. అనకాపల్లి, నక్కపల్లి, పరవాడ, పాయకరావుపేట ప్రాంతాలు పెట్టుబడికి అనుకూలమని కొందరు స్థిరాస్థి రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మిట్టల్ స్టీల్ ఫ్యాక్టరీ ప్రారంభమైతే ఇక్కడ స్థలాల రేట్లు మరింత పెరుగుతాయని.. అనకాపల్లి మెగా స్టీల్ సిటీగా మారబోతుందని అంచనా వేస్తున్నారు.రాబోయే రోజుల్లో మరికొన్ని పరిశ్రమలు రాబోతున్నాయని.. భవిష్యత్తులో నక్కపల్లి మండలం పరిశ్రమలకు కేంద్రంగా మారబోతుందని భావిస్తున్నారు. ఒకప్పుడు అనకాపల్లి ప్రాంత ప్రజలు ఉపాధి కోసం విశాఖపట్నం వెళ్లేవారు.. పరిశ్రమల ఏర్పాటుతో అనకాపల్లి జిల్లాలోనే భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభం కావడంతోపాటు.. విశాఖ డివిజన్ పరిధిలోకి వెళ్లిన అనకాపల్లి, నర్సీపట్నం, యలమంచిలి రైల్వే స్టేషన్‌లను కూడా అభివృద్ధి చేస్తున్నారు. అనకాపల్లి జిల్లా నుంచి చెరుకు, మామిడి పంట ఎగుమతి అవుతున్నాయి. అలాగే యలమంచిలి, పాయకరావుపేటలో మామిడి తాండ్ర కుటీర పరిశ్రమతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. సమీపంలోనే మంచినీటి సరస్సు ఉండటంతో పర్యావరణ పరంగానూ అభివృద్ధి జరుగుతోంది.పరవాడ, అచ్యుతాపురంలో పెద్ద ఎత్తున అపార్ట్‌మెంట్లు, ఇళ్ల నిర్మాణాలు ఊపందుకున్నాయి. అనకాపల్లి విశాఖపట్నానికి దాదాపు 40 కిలో మీటర్ల దూరంలో ఉంది.. గంటలోపే విశాఖపట్నం నుంచి అనకాపల్లి చేరుకోవచ్చు. రాబోయే రోజుల్లో విశాఖపట్నం, అనకాపల్లి జంట నగరాలుగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే అనకాపల్లిలోని కొన్ని ప్రాంతాలు విశాఖపట్నంలో కలిసిపోయాయి. రాబోయే రోజుల్లో పరిశ్రమలతో పాటుగా ఐటీ కంపెనీలను అనకాపల్లి వరకు విస్తరించే అవకాశాలు ఉన్నాయంటున్నారు. ఈ కారణాలతో అనకాపల్లి జిల్లాలో రియల్ బూమ్ మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. దీంతో చాలామంది ముందు చూపుతో అక్కడ భూములు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.

మేకపాటి ఫ్యామిలీలో ఆస్తులు వార్

నెల్లూరు : నెల్లూరు జిల్లాకు చెందిన పొలిటికల్ ఫ్యామిలీ మేకపాటి కుటుంబంలో ఆస్తుల రచ్చ రోడ్డుకెక్కింది. ఈ కుటుంబం నుంచి పలువురు నాయకులు రాజకీయాల్లో ఉన్నారు. మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఆయన సోదరులు.. మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, రాజగోపాల్ రెడ్డిలతోపాటు.. మేకపాటి విక్రమ్ రెడ్డి(రాజమోహన్‌రెడ్డి కుమారుడు) ప్రస్తుతం రాజకీయాల్లో ఉన్నారు. గతంలో మంత్రిగా పనిచేసిన మేకపాటి గౌతం రెడ్డి మృతిచెందిన విషయం తెలిసిందే. దాదాపు 45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న ఈ కుటుంబానికి నెల్లూరులో మంచి పేరుందిమేకపాటి రాజమోహన్‌రెడ్డి నెల్లూరు ఎంపీగా పలుమార్లు విజయం దక్కించుకున్నారు. ఇక, మేకపాటి చంద్రశేఖరరెడ్డి కూడా ఉదయగిరి నియోజకవర్గం నుంచి పలుమార్లు అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారు. ప్రస్తుతం రాజగోపాల్‌రెడ్డి మాత్రం వైసీపీ తరఫున ఉదయగిరి నియోజకవర్గానికి ఇంచార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. విక్రమ్‌రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్‌గా ఉన్నారు. అయితే.. ఇప్పటి వరకు వీరి కుటుంబ ఆస్తులపై వివాదాలు చెలరేగిన దాఖలాలు లేవు. కానీ, తొలిసారి మేకపాటి చంద్రశేఖరరెడ్డి మీడియా సమావేశం పెట్టి మరీ.. కుటుంబ ఆస్తుల వివాదాలపై మాట్లాడారు.తనకు రెండు పెళ్లిళ్లు జరిగాయని.. ఈ నెపాన్నిచూపించి.. తన సోదరులు రాజమోహన్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి ఆస్తులను పంచడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం చంద్రశేఖరరెడ్డి వయసు 63 ఏళ్లు. అయితే.. ఆయన ఆస్తుల వివాదంతో రోడ్డెక్కడం అందరినీ విస్మయానికి గురి చేసింది. తన సోదరుడు రాజమోహన్‌రెడ్డి తనకు ఆస్తులు పంచడం లేదని.. రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. ఇప్పుడు తాను ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నానని.. ఈ విషయాన్ని పదే పదే చెప్పినా పట్టించుకోవడం లేదని అన్నారు. మేకపాటి కుటుంబం స్వతంత్రంగా వ్యవహరించడం లేదని జగన్ చెప్పినట్టు ఆడుతున్నారని ఆయన విమర్శించారు.

వైసీపీని వీడి.. టీడీపీలో చేరినందుకే.. తనకు ఆస్తులు పంచకుండా జగన్ తెరచాటున అడ్డు పడుతున్నారని చంద్రశేఖరరెడ్డి దుయ్యబట్టారు. చెల్లికి, తల్లికి కూడా ఆస్తులు పంచని వాడు.. వారిని ఇంటి నుంచి వెళ్లగొట్టిన వాడు చెబితే.. రాజమోహన్‌రెడ్డి ఎలా వింటున్నారని ప్రశ్నించారు. ఉమ్మడి ఆస్తిలో తనకు రూపాయిపంచినట్టు చెప్పినా.. తను ఏమీ అడగబోనన్నారు. దీనిపై బహిరంగ చర్చకు కూడా తాను సిద్ధమేనని అన్నారు. జగన్ కారణంగానే వైసీపీ నాశనం అయిందని, ఇంకా అవుతుందని చెప్పారు. సుపరిపాలన అందిస్తున్న చంద్రబాబు నేతృత్వంలోని కూటమి మళ్లీ మళ్లీ అధికారంలోకి వస్తుందని వ్యాఖ్యానించారు.

గోదారోళ్లు... ఆ మాత్రం ఉండాల్సిందే...

రాజమండ్రి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటించారు. సిద్ధాంతంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విశాఖపట్నం, రాయలసీమ జిల్లాలలో పరిశ్రమలు కోసం భూములు కావాలంటే ఇచ్చేందుకు ముందుకు వస్తారని.. కానీ గోదావరి జిల్లాలలో సెంటు భూమి కూడా ఇచ్చేందుకు అంగీకరించరంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి.గోదావరి జిల్లాలలో భూముల ధరలు భారీగా ఉండటంతో భూమిని సేకరించడం కష్టంగా ఉందనే అభిప్రాయాన్ని చంద్రబాబు వ్యక్తం చేశారు. రాయలసీమ, విశాఖ జిల్లాలలో రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వస్తుండటంతో అక్కడికి పరిశ్రమలు వస్తున్నాయని.. గోదావరి జిల్లాలలో భూములు ఇచ్చేందుకు ముందుకు రాకపోవటంతో పరిశ్రమలు తక్కువగా వస్తున్నాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.ఉభయ గోదావరి జిల్లాలలో భూముల ధరలు ఇంతలా ఉండటానికి అనేక కారణాలు ఉన్నాయి. వ్యవసాయం, పారిశ్రామికీకరణ, రవాణా సౌకర్యాలు, నగరీకరణ వంటి అంశాలు ఇందుకు ప్రధాన కారణాలు. డెల్టా ప్రాంతంలోని సారవంతమైన నేలలు వ్యవసాయానికి అత్యంత అనుకూలం. దీంతో ఇక్కడి రైతులు వరితో పాటుగా చేపలు, రొయ్యల సాగు వంటి ఆక్వాకల్చర్ వైపు ఎక్కువగా మొగ్గు చూపుతుంటారు. వాణిజ్య పంటలు బాగా పండే కారణంగా గోదావరి జిల్లాలలో భూములకు మంచి డిమాండ్ ఉంటుంది. ఆక్వా సాగు ద్వారా లాభాలు గడిస్తూ ఉండటంతో ఇక్కడి రైతులు భూములు అమ్మేందుకు ఆసక్తి చూపించరు. అలాగే ఈ జిల్లాల మీదుగా జాతీయ రహదారులు, రైల్వేలైన్లు ఉండటంతో వీటికి ఆనుకుని ఉన్న భూముల ధరలకు కూడా రెక్కలు వచ్చాయి.ఇక కాకినాడ, ఏలూరు, రాజమండ్రి, భీమవరం, అమలాపురం, పాలకొల్లు వంటి పట్టణాలు క్రమంగా విస్తరిస్తూ ఉండటంతో.. ఈ ఏరియాల్లో రియల్ ఎస్టేట్ బూమ్ పెరుగుతోంది. ఈ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లి స్థిరపడిన వారు.. తిరిగి ఇక్కడ పెట్టుబడులు పెడుతూ ఉండటం కూడా భూముల ధరలు పెరగడానికి కారణమని నిపుణులు చెప్తున్నారు.

ఏపీలో సరికొత్త సోషల్ ఇంజనీరింగ్

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక సరికొత్త సోషల్ ఇంజనీరింగ్ ప్రయోగానికి జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శ్రీకారం చుట్టారు. కేవలం ఒకే వర్గానికి పరిమితమైన పార్టీగా జనసేనపై ప్రత్యర్థులు వేస్తున్న ముద్రను చెరిపేస్తూ.. కులాలను కలపడం అనే తన మూల సిద్ధాంతాన్ని ఆయన క్షేత్రస్థాయిలో సీరియస్ గా అమలు చేస్తున్నారు. ఎన్నికల విజయం అనంతరం ఆయన తీసుకుంటున్న రాజకీయ నిర్ణయాలు, అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను గమనిస్తే, రాష్ట్రంలో సుస్థిరమైన రాజకీయాలు, సామాజిక సమతుల్యతను సాధించడమే లక్ష్యంగా పవన్ వ్యూహాత్మక అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది.జనసేన పార్టీకి కాపు సామాజికవర్గం ప్రధాన కోర్ ఓటు బ్యాంక్ అనే విషయంలో ఎలాంటి సందేహం లేదు. అయితే, ఆ వర్గానికి సముచిత ప్రాధాన్యత ఇస్తూనే, ఇతర సామాజికవర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా పవన్ కల్యాణ్ సమదృష్టిని ప్రదర్శిస్తున్నారు. ప్రస్తుతం జనసేన తరఫున గెలిచిన ఇద్దరు లోక్‌సభ ఎంపీలు కాపు సామాజికవర్గానికి చెందిన వారే కావడంతో.. తాజాగా వచ్చిన రాజ్యసభ ఎంపీ స్థానాన్ని ఇతర వర్గానికి కేటాయించడం ఆయన రాజకీయ పరిణతికి నిదర్శనం. రాజకీయాల్లో కేవలం సమీకరణాలకే పరిమితం కాకుండా, పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందనే బలమైన భరోసాను ఆయన ఈ నిర్ణయం ద్వారా క్యాడర్‌కు పంపారు.ఈ సామాజిక సమతుల్యతపై పవన్ కల్యాణ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. గతంలో పార్టీ కోసం పనిచేసి, ప్రస్తుతం పార్టీలో లేని జేడీ లక్ష్మీనారాయణ లాంటి నేతలను ఆయన ప్రస్తావిస్తూ.. ఒకవేళ ఆయన ఇప్పుడు పార్టీలో ఉండి ఉంటే కచ్చితంగా ఈ రాజ్యసభ అవకాశం ఆయనకే ఇచ్చి ఉండేవాడినని ఓపెన్‌గా ప్రకటించారు. ఈ వ్యాఖ్యల వెనుక ఉన్న అంతరార్థం ఒక్కటే.. పార్టీ కోసం నిలబడే వారి విషయంలో తాను కులమతాల పట్టింపులను అస్సలు చూడనని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. కేవలం ఒకే కులం ముద్ర పడకుండా, సర్వమానవ సమానత్వం అనే జనసేన ఆశయాలకు అనుగుణంగా ఆయన నడుచుకుంటున్న తీరు విశ్లేషకులను సైతం ఆకర్షిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి కేవలం ఐదేళ్ల పరిపాలనకే పరిమితం కాకూడదని, రాబోయే పదిహేనేళ్ల పాటు ఈ బంధం బలంగా కొనసాగాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షిస్తున్నారు. ఈ సుదీర్ఘ రాజకీయ ప్రయాణం సాధ్యం కావాలంటే కేవలం పార్టీ అగ్రనాయకత్వాలు కలిస్తే సరిపోదని, క్షేత్రస్థాయిలో విభిన్న కులాలు, వర్గాల మధ్య సఖ్యత ఏర్పడాలని ఆయన బలంగా నమ్ముతున్నారు. ఈ 'కులాల కలయిక' అనే కాన్సెప్ట్ సక్సెస్ అయితేనే కూటమి సుస్థిరంగా ఉంటుందని, రాష్ట్రంలో శాంతిభద్రతలు, అభివృద్ధి సాధ్యమవుతాయని ఆయన ఒక దీర్ఘకాలిక వ్యూహంతో ముందుకు వెళ్తున్నారు.రాజకీయంగా ఈ విధమైన సోషల్ ఇంజనీరింగ్ ప్రయోగాలు గతంలో చాలా తక్కువ మంది నేతలే చేశారు. ప్రాంతీయ పార్టీలు సాధారణంగా తమ కోర్ ఓటు బ్యాంక్‌ను దాటి బయటకు రావడానికి సాహసించవు. కానీ పవన్ కల్యాణ్ భవిష్యత్తు రాజకీయాల కోసం ఈ రిస్క్ తీసుకుంటున్నారు. పార్టీ అంతర్గత పదవుల నుంచి, ప్రభుత్వంలో నామినేటెడ్ పదవుల వరకు అన్ని వర్గాలకు, ముఖ్యంగా వెనుకబడిన తరగతులకు , మైనారిటీలకు తగిన ప్రాధాన్యత కల్పించేలా ఆయన ఒక రోడ్ మ్యాప్ సిద్ధం చేసుకున్నారు. ఇది కేవలం ఎన్నికల లబ్ధి కోసం చేసిన తాత్కాలిక వ్యూహం కాదని, ఏపీ రాజకీయాల్లో ఒక శాశ్వత మార్పు కోసం వేస్తున్న పునాది అని చెప్పవచ్చు. పవన్ కల్యాణ్ అనుసరిస్తున్న ఈ వైఖరి జనసేన పార్టీని ఒక సరికొత్త లీగ్‌లోకి తీసుకెళ్తోంది. "అధికారాన్ని పంచుతూ అందరినీ కలుపుకుపోతా" అనే స్థాయికి ఆయన ఎదిగారు. కులాల మధ్య ఉన్న అంతరాలను తొలగించి, రాజకీయంగా అందరికీ భాగస్వామ్యం కల్పించాలనే ఆయన ప్రయత్నం ఏ మేరకు సఫలీకృతమవుతుందో రాబోయే రోజుల్లో తేలనుంది.

అయ్యన్న వారసులకు లైన్ క్లియర్

శ్రీకాకుళం : ఏపీలో ఇప్పుడు అందరి దృష్టి నర్సీపట్నం నియోజకవర్గం పై పడింది. అక్కడ టిడిపి నుంచి చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఏపీ అసెంబ్లీ స్పీకర్ గా కూడా ఉన్నారు. అయితే వచ్చే ఎన్నికల్లో తప్పుకుంటానని అయ్యన్నపాత్రుడు పలుమార్లు ప్రకటించారు. ఇటీవల తిరుమల శ్రీవారిని దర్శించుకుని కూడా ఇదే మాట చెప్పారు. వయసు రీత్యా అయ్యన్నపాత్రుడు క్రియాశీలక రాజకీయాలకు దూరం కావడం ఖాయం. ఎందుకంటే స్పీకర్ లాంటి గౌరవప్రదమైన, రాజ్యాంగబద్ధ పదవి అనుభవిస్తుండడంతో ఆయన పొలిటికల్ గా రిటైర్మెంట్ అవుతారు. అయితే ఆయన తరువాత నర్సీపట్నం నుంచి ఎవరు పోటీ చేస్తారు అనేది ఇప్పుడు ప్రశ్న. నిన్నటి వరకు ఆ నియోజకవర్గ బాధ్యతలు చూసేవారు ఆయన కుమారుడు విజయ్. ఇప్పుడు రాజ్యసభకు ఎంపిక కావడంతో మరింత యాక్టివ్ అవుతారు. కానీ నర్సీపట్నం నుంచి వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే ఛాన్స్ ఆయనకు లేదు. ఎందుకంటే ఆయన ఆరేళ్లపాటు రాజ్యసభ పదవిలో ఉంటారు. అందుకే ఇప్పుడు నర్సీపట్నంపై పెద్ద చర్చ నడుస్తోంది.అయ్యన్నపాత్రుడు తెలుగుదేశం పార్టీకి అత్యంత వీర విధేయుడు. అదే సమయంలో ముక్కుసూటి మనిషి కూడా. టిడిపి ఆవిర్భావం నుంచి అదే పార్టీలో కొనసాగుతూ వచ్చారు అయ్యన్నపాత్రుడు. ఎన్ని పార్టీల నుంచి ఆహ్వానం వచ్చినా ఆయన మాత్రం వెళ్లలేదు. పార్టీ కష్ట కాలంలో ఉంటే సైలెంట్ గా ఊరుకోలేదు కూడా. తనలోనున్న ఫైర్ బ్రాండ్ ఎప్పటికీ తగ్గలేదు. అయితే తండ్రి మాదిరిగానే దూకుడుగా ఉండేవారు విజయ్. అదే ఆయనకు కలిసి వచ్చింది. రాజ్యసభ సభ్యుడిగా ఎంపిక చేసేందుకు దోహద పడింది. సుదీర్ఘకాలం ఐటీడీపీకి సేవలు అందించారు విజయ్. ఈ క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కేసులతో వెంటాడిన భయపడలేదు. వచ్చే ఎన్నికల్లో నర్సీపట్నం నుంచి విజయ్ పోటీ చేస్తారని అంతా ప్రచారం నడిచింది. కానీ ఇప్పుడు రాజ్యసభకు ఎంపిక కావడంతో అయ్యన్న వారసుడు ఎవరు అనేది ప్రశ్న.2029 ఎన్నికల నాటికి విజయ్ తన రాజ్యసభ పదవిని మూడేళ్ల పాటు పూర్తి చేసుకుంటారు. అప్పటికి మూడేళ్ల సమయం ఉంటుంది ఆయనకు. అయితే రాజ్యసభకు రాజీనామా చేసి టిడిపి అభ్యర్థిగా బరిలో దిగుతారా? ఆ రాజ్యసభ పదవికి వేరొకరికి ఇస్తారా అనేది తెలియాల్సి ఉంది.

పోనీ విజయ్ కాకుంటే ఇతర నేతలకు టికెట్ ఇస్తామంటే.. అయ్యన్న కుటుంబానికి కాదని టిడిపి శ్రేణులు ఆదరించే అవకాశమే లేదు. అయితే అయ్యన్నపాత్రుడు రెండో కుమారుడు రాజేష్ ఉన్నారు. ప్రస్తుతం నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిలర్ గా వ్యవహరిస్తున్నారు. రాజేష్ ను పోటీలో పెట్టి అయ్యన్నపాత్రుడు తో పాటు విజయ్ గెలిపించుకుంటారన్న టాక్ ఉంది.. మొత్తానికి అయితే అయ్యన్నపాత్రుడు తన పెద్ద కుమారుడిని రాజ్యసభకు పంపించి.. చిన్న కుమారుడిని ఎమ్మెల్యేగా చేసి.. పిల్లలిద్దరి రాజకీయ భవిష్యత్తును చూసి ఆనందిస్తారన్నమాట. కానీ చాలా రాజకీయ కుటుంబాలు ఉన్నాయి కానీ.. అయ్యన్నపాత్రుడు లాంటి అవకాశం ఎవరికీ దక్కదన్న మాట.

కాసులు కురిపిస్తున్న కందులు...

కర్నూలు : నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి.. రైతులు ఖరీఫ్ సాగు కోసం సిద్ధమయ్యారు. ఈ ఏడాది రాయలసీమ రైతులు ఎక్కువశాతం కందిని సాగు చేయాలని చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అధిక విస్తీర్ణంలో వేరుశెనగ సాగు కోసం విత్తనాల పంపిణీకి సిద్ధమైంది. వేరుశెనగ మొత్తం 2.20 లక్షల క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ లక్ష్యం పెట్టుకున్నారు. రాష్ట్రంలో కంది విత్తనాలను 6,172 క్వింటాళ్లు రాయితీపై అందిస్తోంది.. ఈ విత్తనాలు లక్ష ఎకరాల వరకు సరిపోతుందని అంచనా వేస్తున్నారు. కంది విత్తనాలు కిట్స్ రూపంలో ఇస్తే మరో 50వేల ఎకరాలకు అదనంగా సరిపోతాయి. రాయలసీమలో పదేళ్ల క్రితం 2.75 లక్షల ఎకరాలున్న కంది సాగు.. 2025లో 5.59 లక్షల ఎకరాలకు పెరిగింది. వేరుశెనగ విషయానికి వస్తే పదేళ్ల క్రితం 22.58 లక్షల ఎకరాలు ఉంటే.. 2025లో 5 లక్షల ఎకరాలకు పడిపోవడం గమనార్హం.వాస్తవానికి రాయలసీమలో వేరుశెనగను అధికంగా సాగు చేస్తుంటారు. ఏకంగా 20 లక్షల ఎకరాల్లో సాగుచేసేవారు.. కానీ ఆ తర్వాత క్రమంగా సాగు తగ్గుతూ వచ్చింది. వేరుశెనగ సాగు చేయాలంటే పెట్టుబడి రైతులకు భారంగా మారింది. దీనికి తోడు ప్రతికూల వాతావరణ పరిస్థితులు, గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతులు వేరశెనగ సాగుపై ఆసక్తిగా ఉండటం లేదు. గతేడాది కేవలం 5 లక్షల ఎకరాలకు పరిమితమైందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. వేరుశెనగ వర్షాధారంగా సాగు చేస్తే రైతుకు ఎకరాకు రూ.35 వేల వరకు ఖర్చవుతోంది. దిగుబడి 2.50 క్వింటాళ్ల నుంచి 4 క్వింటాళ్ల వరకు ఉంటోందని చెబుతున్నారు. వర్షాలు పెరిగినా, అసలు వర్షాలు లేకపోయినా దిగుబడి సరిగా ఉండటం లేదు.. తెగుళ్ల బెడద తప్పడం లేదు.రాయలసీమ రైతులు వేరుశెనగ సాగుకు బదులుగా కంది సాగుపై ఆసక్తిగా ఉన్నారు. రాయలసీమలో 2025 ఖరీఫ్‌లో ఏకంగా 5.59 లక్షల ఎకరాల్లో కంది సాగు చేశారు. వేరుశెనగతో పోలిస్తే కంది సాగుకు పెట్టుబడి తక్కువ.. ఎకరా కంది సాగుకు పెట్టుబడి సగటున రూ.20 వేల నుంచి రూ.25 వేలు అవుతోంది. ఎకరాకు 5 క్వింటాళ్లు దిగుబడి వచ్చినా రూ.40వేలు ఆదాయం వస్తోందని చెబుతున్నారు. కొంతమంది రైతులకు ఎకరాకు 9 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. కంది క్వింటాకు రూ.8,450 పలకడంతో రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కందిలో పంటకాలం ఎక్కువగా ఉండే రకాల్ని 30% రాయితీపై ఎకరాకు 4 కిలోల చొప్పున రైతులకు అందిస్తోంది. దాదాపు 150 రోజులకు పంట వస్తుందని చెబుతున్నారు. రైతులు మాత్రం ప్రైవేట్ కంపెనీల విత్తనాల్ని కొనుగోలు చేస్తున్నారు.. ఇవి పంటకాలం తక్కువ ఉంటాయంటున్నారు. ఈ విత్తనాలు కిలో రూ. 200 వరకు ఉంటాయి.. ఎకరాకు 6 కిలోల విత్తనాలు సరిపోతాయి.

అందుబాటులోకి భోగాపురం ఎయిర్ పోర్ట్

శ్రీకాకుళం : మరో నెల రోజుల్లో ఉత్తరాంధ్ర ప్రజల కల సాకారం కానుంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి రానుంది. ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రారంభించ బడునుంది. ఎప్పటికీ ప్రైవేటు ఎయిర్లైన్స్ తమ సర్వీసులను భోగాపురం నుంచి ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నాయి. దాదాపు ప్రపంచ ప్రఖ్యాత ప్రైవేట్ ఎయిర్లైన్స్ తమ సర్వీస్ లను నడపనున్నాయి. కానీ విశాఖ తో పాటు నగరం అనుసంధానంగా ఉండే ప్రాంతాల నుంచి భోగాపురం ఎయిర్పోర్ట్ కు ప్రయాణ భారం కానుంది. అంతర్గత రహదారులు ఉన్నా.. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరిస్తేనే రవాణా ఇబ్బందులు తొలుగుతాయి. లేకుంటే చాలా ఇబ్బందికరమే. 50 కిలోమీటర్ల రోడ్డు మార్గంలో రవాణాకు రెండు గంటల సమయం పట్టి అవకాశం ఉంది.

విశాఖ నగరం నుంచి భోగాపురం ఎయిర్పోర్ట్ కు మూడు నుంచి నాలుగు మార్గాలు ఉన్నాయి. అయితే ట్రాఫిక్ సమస్య దృష్టిలో ఏ మార్గంలో వెళ్లిన గంటన్నరకు పైగా సమయం పట్టి అవకాశం ఉంది. దీనిపై అధికార యంత్రాంగం కూడా అధ్యయనం చేసినట్లు తెలుస్తోంది. విశాఖ నగరం నుంచి భోగాపురం ఎయిర్ పోర్టుకు ప్రధానంగా హనుమంతవాక, ఎండాడ, పీఎం పాలెం, మధురవాడ, కొమ్మాది, మారికవలస, ఆనంతపురం మీదుగా భోగాపురం వెళ్లాలంటే కచ్చితంగా 1.50 గంటల సమయం పట్టనుంది.

దేవాన్ష్ ఘాట్ కథ వెనుక..

రాజమండ్రి : వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు జరగనున్నాయి. అందుకు సంబంధించి ఏర్పాట్లలో యంత్రాంగం నిమగ్నమైంది. ఈ తరుణంలో ఏపీ సీఎం చంద్రబాబు మనవడు దేవాన్ష్ పేరుతో ఒక ఘాట్ వెలుగు చూసింది. సోషల్ మీడియాలో వైరల్ అంశంగా మారింది. దీనిపై మంత్రి లోకేష్ స్పందించారు. తక్షణం తొలగించాలని ఆదేశించారు. దీంతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఆ బోర్డును తొలగించారు. అయితే దేవాన్ష్ పేరుతో ఉన్న బోర్డుకు సంబంధించి ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ బోర్డు ఇటీవల ఏర్పాటు చేసింది కాదని 2015 గోదావరి పుష్కరాల సమయంలోనే ఏర్పాటు చేసినట్లు చెబుతున్నారు.గోదావరి తీరంలో వందలాది ఘాట్లు ఏర్పాటు చేస్తున్నారు ఈసారి. ఈ క్రమంలో తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ముని కూడలిలో ఒక పుష్కర ఘాట్ ఉంది. ఇది దేవాన్ష్ ఘాట్ పేరుతో ఉంది. అయితే ఇప్పటి బోర్డు కాదు అని.. పాత బోర్డు అని చెబుతున్నారు అధికారులు. 2015 లో గోదావరి పుష్కరాలు నిర్వహించిన సమయంలో.. అప్పటి రాజానగరం టిడిపి ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ ఈ ఘాట్ కు దేవాన్ష్ పేరు పెట్టి ఏర్పాటు చేశారు బోర్డు.. నారా లోకేష్, బ్రాహ్మణిలకు 2015 మార్చి 21న జన్మించారు దేవాన్ష్. గోదావరి పుష్కరాలు 2015 జూలై 14 నుంచి 25 వరకు జరిగాయి. అయితే 2015లోనే ఈ బోర్డు ఉందని.. ఇప్పుడు ఏర్పాటు చేసింది కాదు అని అధికారులు తేల్చి చెబుతున్నారు.

ఈ పుష్కర ఘాట్ కు సుదీర్ఘ చరిత్ర ఉంది. 1979 పుష్కరాల సమయంలో దీనిని ఏర్పాటు చేశారు. అయితే దేవాన్ష్ పేరుతో ఉన్న ఈ పుష్కర ఘాట్ ను ఆదర్శ ఘాట్ గా తీర్చిదిద్దాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారని స్వయంగా రాజానగరం ఎమ్మెల్యే చేసిన కామెంట్స్ వైరల్ అయ్యాయి. జిల్లా కలెక్టర్ సైతం ఈ ఘాట్ ను పరిశీలించారు.

బోనాలు ఏర్పాట్లు సవ్యంగా నిర్వహించాలి

అధికారులకు పద్మారావు గౌడ్ ఆదేశాలు

సికింద్రాబాద్
జూలై 30 (ప్రజా కలం ప్రతినిధి)

చిలకలగూడా కట్ట మైసమ్మ దేవాలయంలో జరిగే బోనాలు వేడుకల్లో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అధికార యంత్రాంగం సమన్వయంగా వ్యవహరించి అన్నీ ఏర్పాట్లు జరపాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన చిలకలగూడా కట్ట మైసమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనాలు ఏర్పాట్లను పరిశీలించారు. వివిధ విభాగాల అధికారులతో ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ – చిలకలగూడ కట్ట మైసమ్మ దేవాలయం లో ఆగష్టు 9 తేదీన బోనాలు, 10న రంగం వేడుకలు జరుగుతాయని, పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. బోనం తో వచ్చే భక్తులకు ప్రత్యేకంగా క్యూ లైన్ లు ఏర్పాటు చేయాలని, బారికేడ్ లు ఏర్పాటు చేయాలని కోరారు. పోలీస్ లు సరైన సమన్వయం ఏర్పాటు చేసుకోవాలని, సీ సీ. కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పార్కింగ్, ట్రాఫిక్ మళ్లింపులను పద్ధతిగా చేపట్టాలని పద్మారావు గౌడ్ కోరారు. మున్సిపల్ అధికారులు రోడ్ల ప్యాచ్ వర్క్ లు పూర్తి చేయాలి, పారిశుద్ధ్య పనులు నిరంతం సాగించాలని, వీధి దీపాలు సవ్యంగా పనిచేయాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, కరెంట్ పోకుండా జాగ్రత్త పడాలని జనరేటర్ లు సిద్ధంగా ఉంచుకోవాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా సూచించారు. జల మండలి ద్వారా మంచినీటి సరఫరా రెండు రోజులు చేపట్టాలని, మెడికల్ డిపార్టుమెంటు ద్వారా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని కోరారు. తమ క్యాంపు కార్యాలయం ద్వారా అన్నీ విభాగాల అధికారులు సమన్వయం ఏర్పాటు చేసుకోవాలని పద్మారావు గౌడ్ సూచించారు. బోనాలు సందర్భంగా కట్ట మైసమ్మ దేవాలయానికి అదనంగా నిధులను మంజూరు చేయిస్తామని, ప్రభుత్వం ద్వారా లభించని పక్షంలో సొంత విరాళాన్ని అందించేందుకు సిద్ధమని పద్మారావు ప్రకటించారు. చిలకలగూడా మెయిన్ రోడ్డు పునర్నిర్మాణం ప్రతిపాదనలు రూపొందించాలని, ఆలయం హక్కుదారులకు ఆర్థిక సాయాన్ని పెంచాలని ఆదేశించారు. ఆలయం చైర్మన్ గుంటి కృష్ణ, కార్యనిర్వహణాధికారి మహేందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు సామాల హేమ, రాసురి సునీత, యువ నేత తీగుళ్ళ కిశోర్ కుమార్, వివిధ విభాగాల అధికారులు, నాయకులు పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్లు సామాల హేమ, రాసురి సునీతలు మాట్లాడుతూ అధికారులు ప్రోటోకాల్ నిబంధనలు ఉల్లంఘిస్తు చట్టాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ప్రజల ద్వారా ఎన్నికైన స్థానిక శాసనసభ్యుడికి సమాచారం అందించడం లేదని, ఆహ్వాన పత్రికల ముద్రించడంలో కూడా వివక్ష చూపుతున్నారని సామాల హేమ తదితరులు అభ్యంతరం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో తప్పులకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు పాటించాలని పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు.

పోచంపల్లి నూతన ఎస్సై జె.జగన్ పదవి బాధ్యతల స్వీకరణ

డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలను అణచివేస్తాం

భూదాన్ పోచంపల్లి జూలై 30 (ప్రజా కలం)

భూదాన్ పోచంపల్లి నూతన సబ్ ఇన్స్పెక్టర్ జె. జగన్ గురువారం రోజు బాధ్యతలు స్వీకరించారు. ఈయన యాదాద్రి భువనగిరి జిల్లా సైబర్ క్రైమ్ విభాగంలో పనిచేశారు. అక్కడ నుండి పోచంపల్లికి బదిలీపై వచ్చారు.

ఇక్కడ పనిచేసిన సబ్ ఇన్స్పెక్టర్ కంచర్ల భాస్కర్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా హెడ్ క్వార్టర్స్ కి బదిలీ అయ్యారు. ప్రస్తుత సబ్ ఇన్స్పెక్టర్ జగన్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా ప్రజలు పోలీస్ సిబ్బందికి ఎల్లవేళలా సహకరించాలని. ముఖ్యంగా యువత మద్యం, గంజాయికి దూరంగా ఉండాలని సూచించారు.విద్య అభ్యసించాల్సిన వయసులో యువత పక్కదారికి వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనించాల్సింది అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. పోచంపల్లి మండల కేంద్రంలోని డ్రగ్స్ రవాణా, వినియోగం మీద ఉక్కు పాదం మోపుతామని ఆయన అన్నారు. మత్తు పదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపు రుగు వంటిది అని,డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. తెలిసీ తెలియక మత్తు పదార్థాల బారిన పడడం వల్ల యువత యొక్క బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత యొక్క శారీరక మానసిక ఆరోగ్యాన్ని మత్తు పదార్థాలు విచ్ఛిన్నం చేస్తున్నాయని తెలిపారు.నిషేధిత డ్రగ్స్ వాడడం వల్ల ఎన్నో రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని, కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయన్నారు. నిషేధిత డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దనిచెప్పారు. పలు రకాల సామాజిక మాధ్యమాలు, సినిమాల వంటి వాటిలో చూసి డ్రగ్స్ వాడడం పట్ల ఆకర్షణకు లోనయి పిల్లలు తమ జీవితం నాశనం చేసుకోకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.డ్రగ్స్ సరఫరా చేసే ముఠాల మీద కేసులు నమోదు చేస్తామని అయన అన్నారు.

కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా పోచంపల్లి బ్యాంకు సేవలు

- పోచంపలి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 53వ సర్వసభ్య సమావేశం

- పోచంపలి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేష్ - బ్యాంకు సి.ఇ.ఓ సీత శ్రీనివాస్

భూదాన్ పోచంపల్లి,
జూలై 30 (ప్రజా కాలం)

కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా పోచంపల్లి బ్యాంకు సేవలు అందిస్తుందని పోచంపలి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేష్ అన్నారు. పోచంపలి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 53వ సర్వసభ్య సమావేశం గురువారం నాడు మద్యాహ్నం 3గం లకు బ్యాంకు చైర్మన్ తడక రమేష్ అద్యక్షతన బ్యాకు కేంద్ర కార్యాలయంలోని కొంగరి భాస్కర్ ఆడిటోరియం నందు నిర్వహించారు. ఈ సమావేశంలో చెర్మన్ తడక రమేష్ మాట్లాడుతూ సమీకరించిన వాటాధనం 16.89 కోట్లు, డిపాజిట్లు 327.26 కోట్లు, మహోరీ చేసిన రుణాలు 247.40 కోట్లు కలవని తేది 30-06-2026 నాటికి సమీకరించిన వాటాధనం 19.33 కోట్లు, డిపాజిట్ల 358.17 కోట్లు, మంజూరు చేసిన ఋణాలు 272-79 1 కోట్లకు చేరుకుందని తెలిపారు.

బ్యాంకు సి.ఇ.ఓ సీత శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాంకు దినదినాభివృద్ధి చెందుతూ జాతీయ, కార్పొరేట్, ప్రైవేట్ రంగ బ్యాంకులకు ధీటుగా ఖాతాదారులకు మొరుగైన సేవలందిస్తున్నా మని, కో- ఆపరేటివ్ బ్యాంకింగ్ రంగంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి 42%. పైన వ్యాపారవృద్ధి సాధించి, వ్యాపారవృద్ధిలో ప్రధమస్థానంలో నిలిచిందని, భవిష్యత్తులో మరెన్నో మైలురాళ్ళను అధిగమించుటకు శ్రామశక్తులా కృషిచేస్తున్నామని తెలియజేసారు.

అదేవిదంగా గత ఆర్థిక సంవత్సరానికి సంబందించిన డివిడెండ్ 16% వాటా దారులకు చెల్లిస్తున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మెన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రహ్మణ్యం, ఏలె హరిశంకర్, సూరెపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, బిట్టు భాస్కర్, మక్తాల నర్సింహ, నూతలపాటి క్రిష్ణకిషోర్, సోమె అనంతరాములు, కొల్ల రామగోపాల రావు, సీత సత్యనారాయణ, బోగ సిద్దిరాములు, కొండ శంకరయ్య, కొండమడుగు ఎల్లస్వామి, గీత పాలకవర్గ సభ్యులు, వాటాదారులు, ఖాతాదారులు, తేయోబిలాషలు, వివిద శాఖల సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కె. సురేష్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫీస్ భువనగిరి పాల్గొన్నారు.

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా "మిషన్-80" ప్రపంచ రికార్డు పోస్టర్ ఆవిష్కరణ

హైద్రాబాద్ జూలై 30(ప్రజాకలం న్యూస్)

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "మిషన్-80" ప్రపంచ రికార్డు ప్రయత్నం పోస్టర్‌ను తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతులమీదుగా వారి కార్యాలయంలో గురువారం

ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ కరాటే రంగంలో విశేష సేవలందిస్తున్న వి. సుధాకర్ చేపట్టనున్న ఈ వినూత్న ప్రపంచ రికార్డు ప్రయత్నం తెలంగాణ రాష్ట్రానికే కాకుండా దేశానికి కూడా గర్వకారణమని పేర్కొంటూ, ఆయన విజయవంతంగా ప్రపంచ రికార్డు సాధించాలని ఆకాంక్షించారు. ఆగస్టు 9, 2026న ఉదయం 9 గంటలకు హైద్రాబాద్ లోని డా.జి.ఎస్. మెల్కోటే పార్క్, నారాయణగూడలో జరగనున్న ఈ కార్యక్రమంలో వి. సుధాకర్ కేవలం 8 నిమిషాల్లో 9 రకాల కరాటే బాడీ టెక్నిక్స్ ఉపయోగించి 80 షాబాద్ టైల్స్‌ను బద్దలు కొట్టి ప్రపంచ రికార్డు నెలకొల్పేందుకు సిద్ధమవుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ ప్రపంచ రికార్డు ప్రయత్నం భారత స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు నివాళిగా, యువతలో దేశభక్తి,క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో హిమాయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రమన్ గౌడ్,జీవీఆర్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు డైరెక్టర్ డా.జి.ఎస్. గోపాల్ రెడ్డి, ప్రపంచ రికార్డు ప్రయత్నకర్త వి. సుధాకర్,అమృత రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, క్రీడాభిమానులు, యువత,ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఈ చారిత్రాత్మక ప్రపంచ రికార్డు ప్రయత్నాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

ఓటర్ సవరణ బిజీ..

అక్రమ నిర్మాణాలు జోరు..!

-ఇంద్రేశం మున్సిపాలిటీలో యథేచ్ఛగా నిర్మాణాలు..

-అనుమతులకు మించి భారీ అక్రమ కట్టడాలు..

-ఎస్ఐఆర్ బిజీలో.. తప్పించుకుంటున్న అధికారులు..

-ఆగస్టు 3 తర్వాత అక్రమ నిర్మాణాలపై చర్యలు ఉంటాయా..? అనే ప్రశ్నలు..

పటాన్‌చెరు, జులై 30 (ప్రజా కలం) ప్రతినిధి

ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటర్ల సవరణ) ప్రక్రియ మున్సిపల్ అధికారులకు కొత్త బాధ్యతలు తీసుకొచ్చిన నేపథ్యంలో మరోవైపు అక్రమ నిర్మాణదారులకు మాత్రం ఇది అనుకూల సమయంగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.గత రెండు నెలలుగా మున్సిపల్ అధికారులు ఎస్ఐఆర్ విధుల్లో నిమగ్నం కావడంతో అక్రమ నిర్మాణాలపై పర్యవేక్షణ తగ్గిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఇదే అదునుగా భావించిన కొందరు అక్రమదారులు అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారని, మరికొందరు ఎలాంటి అనుమతులు లేకుండానే భారీ కట్టడాలు నిర్మిస్తున్నారని స్థానికులు

మండిపడుతున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ నిర్మాణాలు సాగుతున్నా వాటిని అడ్డుకునే యంత్రాంగం కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై అధికారులను వివరణ కోరగా,ఎస్ఐఆర్ పనుల్లో బిజీగా ఉన్నాం అంటూ సమాధానం ఇస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. అయితే ప్రజా సమస్యల పరిష్కారం, అక్రమ నిర్మాణాల నియంత్రణ కూడా అధికారుల బాధ్యతేనని వారు గుర్తుచేస్తున్నారు.

ఆగస్టు 3 తర్వాత ఏం జరుగుతుంది.?..

ఎస్ఐఆర్ ప్రక్రియ ముగిసిన అనంతరం ఇంద్రేశం మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలపై అధికారులు కొరడా ఝుళిపి స్తారా.? నిర్మాణాలను గుర్తించి సీజ్ చేస్తారా.? లేక ఇప్పటివరకు జరిగిన ఉల్లంఘనలను పట్టించుకోకుండా వదిలేస్తారా.? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతోనే అక్రమ నిర్మాణాలు పెరుగుతున్నాయా.? లేక ఎస్ఐఆర్ పేరుతో పర్యవేక్షణ తగ్గడం వెనుక మరేదైనా కారణముందా.? అనే అనుమానాలను

స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ఇంద్రేశం మున్సిపాలిటీలో పర్యవేక్షణ సిబ్బంది ఎక్కడ ఉన్నారు.? ఇప్పటివరకు ఎన్ని అక్రమ నిర్మాణా లను గుర్తించారు.? ఎన్ని చర్యలు తీసుకు న్నారు.? అనే విషయాలపై ఉన్నతాధికారులు సమాధానం చెప్పాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటారా.? లేక ఎన్ఐఆర్ ముసుగులో ఉల్లంఘనలకు అవకాశం ఇస్తారా.? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది..

గౌతమ్ నగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

మల్కాజిగిరి,జూలై 30(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జయగిరి న్యూ వెంకటేశ్వర నగర్,జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్ తదితర ప్రాంతాలలో మౌలికోవసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్ ఆధ్వర్యంలో గురువారం జోనల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్ మరియు వెంకటేశ్వర నగర్ తదితర ప్రాంతాలలో అంతర్గత రోడ్లు బాక్స్ డ్రైవ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.సందర్భంగా సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని రాము యాదవ్ చెప్పారు.ఈ కార్యక్రమంలో న్యూ వెంకటేశ్వర నగర్ కాలనీవాసులు బాలయ్య,రమేష్ కుమార్ పాల్,లడ్డు జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్ కాలనీవాసులు, బిఆర్ ఎస్ నాయకులు మల్లేష్ రాజా భాను , తదితరులు ఉన్నారు.

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from 6-5-41/A, Arundelpet 5/1, Pasumalai Complex, 1st Floor, Guntur, Andhra Pradesh -522002 Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI. No. APTEL/26/A6182,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com